శ్రీ

# ఆనందబోధిని.

సర్వవిషయముల చర్చజేయు మాసపత్రిక

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।
కని కల్ల నిజము దెలిసిన మనుజుడె పో నీతిపరుడు ॥

SEP 1932

| సంపుటము 3<br>Vol. 3. | ౧౯౩౨-వ సం॥ ఆగష్టు ౧-వ తేది, మదరాసు.<br>Madras—1st August 1932. | సంచిక 3.<br>No. 3. |
|---|---|---|

## రాట్న నినాదము

రాజమహేంద్ర వరపురంబున పవిత్ర గోదావరీ పుష్కర సందర్భమున జరిగిన "బై యిండియన్ లీగ్" వారి సమావేశమునం దాచార్య ప్రఫుల్లచంద్ర రేగారు రాట్నమును గూర్చి గావించిన యుపన్యాసము ఆంధ్ర దేశస్థులను సమ్మోహితులను జేయగల మురళీ నినాదము. అనాదినుండియు మన యాంధ్ర దేశము గృహపరిశ్రమలకును, విచిత్ర శిల్పకళలకు నాలవాలమై యొప్పుచుండెడిది. కాని యవి నానాటికి తగిన ప్రోత్సాహ ప్రోద్బలములు లేక క్షీణదశ నందు చున్నవి. అయిన నిప్పటికిని యట్టి పరిశ్రమలు మన దేశమునందం దున్నవా యనువారు లేకుండినను కొనసాగుచునే యున్నవి.

కాని యిటీవల కొలంది వత్సరముల నుండియు మహాత్మునియొక్క రాట్న నినాదము వలన భారతదేశ మంతయు నింతకు బూర్వము గోల్పోయిన జవసత్త్వములను మరల పొందు చున్నది. భారత దేశమునందలి పెక్కుమంది ప్రముఖులు రాట్న సందేశమునందలి మహత్త్వార్థమును గ్రహించిరి.

ఆచార్య ప్రఫుల్ల చంద్ర రేవంటి విజ్ఞాని, "నా కింతపని యున్నను, రోజున కొక యరగంటయో, యిఱువది నిమిషములో రాట్నమువద్ద కూర్చుండక పోయినచో నది వట్టి దుర్దినముగ భావింతును" అని నుడివియున్నాడు. అప్పర[illegible] వంటి

త్రైలోక్య సుందరీ మణులచేఁ బరివేష్టింపబడుట కంటె యంత్రములచే బరివేష్టింపబడుట కెంతయు నువ్విళ్లూరునట్టి ప్రఫుల్ల చంద్రునివంటి విజ్ఞాని, మహాత్ముని యొక్క రాట్న నినాదమునకు ముగ్ధుడై, యుపాసకు డాయెను. అట్టి యెడ నారాట్న నినాదమునం దెంతటి మహత్తర ప్రభావము నిండియున్నదో పాఠకులే గ్రహింపఁగలరు.

మొట్ట మొదట మహాత్ముడు "రాట్నమే భారత దారిద్ర్య విమోచన సాధనము" అని నుడివిననాడు పెక్కుమంది ప్రముఖు లపహసించిరి. ఇప్పుడు వారు రాట్నమునకు దాసోహమ్మనుచున్నారు. ఈ ప్రఫుల్ల చంద్రుఁడును 1921-వ సం॥ రమున నీరాట్నపు సందేశమును వినినపుడు "ఇయ్యది మన పూర్వయజ్ఞానమునకు చిహ్నము" అని చులకనగ నెంచెను. ఆతఁడే నేడు "కడుపు కూటికై యల్లాడు నీజనకోటు లందఱకు నన్నపూర్ణ యీరాట్నమే" యని నుడువు చున్నాడు. ప్రస్తుతము ప్రపంచ మందంతను అన్నవస్త్రములకు హాహాకారము ప్రబలుచున్నవి. అందునను పాశ్చాత్య దేశములయందీ హాహాకారములు మిన్నుముట్ట సాగెను. ఈ హాహాకారములలో బ్రిటిషు దేశస్థుల హాహాకారములే ఎక్కువగ వినబడు చున్నవి, ఆప్రాంతము లందింతటి క్లిష్ట సంఘటనము లుప్పతిల్లుటకు గల కారణమేమి?

పాశ్చాత్య దేశములన్నియు ధనికములై, ధనతృష్ణౌత్సుక్యముచే పెక్కుముఖములుగ నూత్న యంత్రాగారముల సంస్థాపించుచు, తద్ద్వారా తమతమ పరిశ్రమల నభివృద్ధి గావించుకొని, తమ వాణిజ్యములను నిరాటంకముగ సాగించు కొనుచున్నవి. అట్టి సర్వస్వతంత్ర దేశములు గూడ నింతటి దుర్గతికి లోనగుటలో గల మూలకారణ మెద్దియై యుండును? ఈ ప్రశ్నకు మా ప్రత్యుత్తరము యంత్రోపాసనమే యను నొక పదము. ఈ యొక్క పదమునందు పాశ్చాత్య దేశములలో ప్రబలిన హాహాకారముల కొక ప్రక్రియ యిమిడియున్నది.

పాశ్చాత్య దేశము లన్నియు యంత్రములపై నాధారపడి, యంత్రములే తమతమ దేశసౌభాగ్యదాయకములని విశ్వసించి, యెక్కడలేని ధనరాసుల నాయంత్ర నిర్మాణములకు వెచ్చించి, యొకరితో నొకరు పోటీపడు చున్నారు. తమ యంత్రములు తమకు కొండంత తెచ్చిపెట్టునని గంపెడాశతోఁగల యాదేశము లన్నియు తుదకు నిస్పృహఁ జెందినవి. ఆయంత్రములే యచ్చట గల ప్రజలకు కూడుగుడ్డలకు కఱవు వాటిల్ల జేసినవి.

ఈ సందర్భమున స్టాటిస్టు పత్రిక "ఒక సిగరెట్లను తయారు చేసెడి యంత్రము 700 మంది చేయుపనిని చేయగలదు" అని వ్రాసినది. ఈవిధముగ యంత్రములాయా దేశములందు గల ప్రజలకు అన్న వస్త్రములకు గూడ కఱవు కలుగజేయు చున్నవి.

కావున నిప్పట్లను భారత దేశమువారు యంత్రముల యొక్క వినాశకర పద్ధతిని సరిగా గ్రహించి, మహాత్ముని యొక్కయు, ప్రఫుల్ల చంద్రుని యొక్కయు రాట్న సందేశమును గ్రహించి, చేతినూలు పరిశ్రమ నభివృద్ధి పఱుపవలయును.

ఈ సందర్భమున ''బైయిండియా లీగు'' వారు రాట్న పరిశ్రమాభివృద్ధిని గూర్చియే తమ బుద్ధిని విశేషముగ కేంద్రీకరింప వలయును. అంతియేగాని, కేవలము మిల్లు పరిశ్రమలపై నాధారపడినచో నెంత మాత్రము లాభ ముండజాలదు. భారత దేశమందలి మిల్లు లన్నియు గలిసి, 17 లక్షల మంది కంటె నధికముగ పని జూప జాలకున్నవి. మిగిలిన 31 కోట్ల 80 లక్షల మందికి గత్యంతరమేమి ? ఇప్పట్ల వీరిందఱికి రాట్నమే శరణ్యమనుట ధ్రువము. ఈ విషయమును గ్రహించి, ''బైయిండియన్ లీగు'' వారు రాట్న పరిశ్రమ నభివృద్ధి పఱచి, తద్ద్వారా ఖద్దరు వస్త్రవ్యాప్తినే యొనర్చుట వారి విధి కృత్యమని మా విశ్వాసము.


# ఆనందబోధిని.

తృతీయ వత్సర విజయారంభము

మా ఆనందబోధినికి మూడవవత్సరము ప్రవేశమాయెను. ఈ పత్రిక యానాటికానాటికి దినదిన ప్రవర్ధమానమై, ఆంధ్రావనిలోని ప్రతియింటను ఎత్తువారిచేతి ముద్దుబిడ్డయై యలరారుచున్నది. ఈవత్సరము క్రొంగ్రొత్త చిన్నె వన్నెలతో నలరారుచు నాంధ్రావనిలో దేశభాషయందలి మాసపత్రికలకెల్ల దలమానికమై యాంధ్రులందఱి మన్ననలకు బాత్రురాలు కాగలదని మాయాశయము. ఈవిషయమున యీపత్రికయొక్క పెంపుసొంపు లన్నియు నాంధ్ర ప్రజానీకము యొక్క ప్రోత్సాహముపై నాధారపడియున్నవిగాన నెల్లరు చందాదారులుగాం బ్రార్థితులు.

నేడే మీ చందాలను మనియార్డరు చేయుదురని కోరుచున్నాము.

# మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ)

<u>కాలవైపరీత్యమా? బుద్ధివైపరీత్యమా?:</u>—ఉత్కళరాష్ట్ర సరిహద్దులను గూర్చి న్యాయ విచారణ చేయడానికి నియమింపఁబడిన ఓడొనల్ సంఘమువారు, ఆవిషయాన్ని గూర్చి తీవ్రముగ పరిశోధించి, చేసిన రిపోర్టును బట్టిచూస్తే యందలి న్యాయములు కాలవైపరీత్యమును బట్టి కావింబడినవా, లేక సదరు కమిటీవారి బుద్ధి వైపరీత్యమువలన కావింబడినవా యను ప్రబలసందేహము ప్రతివారికిని కలుగుననుట ధ్రువము. ఆయాభాషలనుబట్టి యాయారాష్ట్రము లేర్పడవలయునని మొదటి నుండియు నాంధ్రులు నెత్తిని నోరుపెట్టుకొని చెప్పుచుండగ, తద్విరుద్ధముగ నీసంఘమువారు, ఆంధ్రు లధికముగనున్న ప్రదేశములను నుత్కళములో జేర్చుట కంగీకరించుట జూడ వారి మనోభావ వైఖరు లత్యధిక సందేహముల కాస్పదము లగుచున్నవి. విశాఖపట్టణపు ఏజెన్సీలో వసించుచుండెడి కొండజాతివారందఱు విశాఖపట్టణాంధ్రులతో కలసి మెలసి, వారి వేషభాషలనే యనుకరించుచున్నారు. అట్టివారినిగూడ నుత్కళమున జేర్చుటకే యోడొనెల్ సంఘమువారను మతించుచున్నారు. అంతకంటె అత్యంత పరిహాసాస్పదమగు నంశమేమన, సదరు సంఘసభ్యులగు ఫూకన్, మెహతాగారలు తమవంగరాష్ట్రమునం దుత్కళు లధికముగ గల మిడ్నపూరు మొదలైన భాగములను ఉత్కళములో గలుపుట కిచ్చగింపక, వంగ రాష్ట్రమం దణుమాత్రమేని చేర్పబడకుండ వాదించుచు, తెలుగుల కుత్కళ జమీందారులయెడ నెక్కువ యభిమానమున్నది గావున వారిని యుత్కళములో జేర్చవలయునని విపరీతవాదమునకుకడంగిరి. వీరి బుద్ధివైపరీత్యమును జూచి, తత్సంఘాధ్యక్షులగు నోడొనెల్ గారే తీవ్రముగ మందలించిరి. ఇట్టివారుండిన న్యాయమునకు వైపరీత్య దోషము బట్టకుండునా, ఇట్టి విపరీతాంశములతో గూడిన యంశములను ఖండించుటకై బెజవాడలో సర్ కె. వి. రెడ్డి నాయుడుగారి యధ్యక్షతక్రింద నొక ప్రత్యేకాంధ్రసభ కూడుట మిగుల శుభావహము. ఈ సమయమున శాసన సభయందలి తెలుగు సభికు లెట్లు ప్రవర్తింతురో చూడవలసి యున్నది.

**సెహబాస్ ! భారత రమణులారా :—** ప్రవాసి యగు శ్రీశైలేంద్రనాధ ఘోష్ గారి సతీమణి అమెరికానుండి భారతదేశమందు గల యొకస్నేహితురాలికి జాబును వ్రాయుచు నందు భారతస్వాతంత్ర్యమునకై కృషిసలుపుచున్న భారత వీర నారీమణుల నందఱిని వేయివిధముల నభినందించుటజూడ యామెకు భారతదేశముపై గల విశ్వాస మింతింత కాదని విస్పష్టమగు చున్నది. ఆమె తనలేఖలో "స్వాతంత్ర్యమును తమ ప్రాణసమానముగ నెంచెడి యమెరికాప్రజల కెల్లరకు భారత నారీమణులగు మీరు స్వాతంత్ర్య పోరాటమున జేయుచుండిన కృషియెంతయు నుత్సాహజనకమై యున్నది." అని వ్రాసెను. ఎన్ని అంతరాయములు కలిగినను తానును కొంతమంది స్నేహితురాండ్రతో బయలుదేఱి, భారతదేశమునకు వచ్చి, భారత స్వాతంత్ర్య సమరనిమగ్నలై యున్న భారతాంగనల కండగ నుండ గోరుచున్నానని యామె తెలిపిన వాక్యములు స్త్రీజనమానసికోత్సాహోద్వేగములను, ధైర్యసాహసములను ప్రతిబింబింప జేయుచున్నవి. ఈమెవంటి నారీమణులను గనిన దేశ మెంతయు భాగ్యశాలిని కదా !

**గోరుచుట్టుపై రోకంటిపోటు:—** ఒకవంక లంకాషైరుపోటీధాటి కటమటించుచున్న భారతదేశపు మిల్లుల కిప్పుడు "గోరుచుట్టుపైన రోకంటిపోటు" వలె నీజపాను పోటీ దాపురమయ్యెను. ఈ పోటీ లంకాషైరుకంటె నెక్కువ తీవ్రరూపమును దాల్చియున్నది. జపాను మారకపురేటు తగ్గి, జపానీయులు తమ సరకుల నన్నిటిని యతి చౌకధరకు భారత దేశములకు బంపుచున్నారు. జపాను సరకులు భారతదేశపు సరకులకంటె నమితమగు చౌకధరల కమ్మబడు చుండుటచేత, భారత వర్తకులకు దీఱని దెబ్బ తగులు చున్నది. ఆదెబ్బకు దద్దరిల్లి బొంబాయి, అహమ్మదాబాదుప్రాంతీయ వణిక్సంఘమువారు లొక్కుమ్మడి తమ వర్తకభంగమునుగూర్చియు, జపాను పోటీధాటిని గూర్చియు నిండియా ప్రభుత్వము వారికి విన్నవించుకొనుచు, మారకపురేటు తగ్గిన దేశములనుండి దిగుమతియగు సరకులన్నింటి మీఁద యదనపు సుంకములను విధింపవలయునని కోరగా, నీవిషయమై యిండియా ప్రభుత్వమువారు తగిన చర్యలను వెంటనే గైకొనుటకు సుముఖులైనట్లు తెలియుచున్నందున నిప్పట్ల ప్రభుత్వమువారి నెంతయు నభినందింపవలసి యున్నది.

**ఆడువారిపై నలుకబూనుటయా?:**—ఇటీవలనే వేలూరు జైలునందుండి విడుదల కాబడిన శ్రీ టి. ప్రకాశం పంతులుగారు, జైళ్లలో 'సి' తరగతి రాజకీయ ఖైదీలు పడు నిబ్బందులగూర్చి పత్త్రికలలో ప్రకటించిన విషయముల జూడ నెంతయు విషాదమును గొల్పుచున్నవి. శిక్షితులందఱొకే నేరమును జేసినను శిక్షలుమాత్రము వేర్వేఱుగ విధించుటలో న్యాయ మెంతమాత్రము కన్పింపదు. పూర్వము మొగలాయి పరిపాలనా కాలమునందు సైతము నేరస్థులయొక్క శిక్షలాయా నేరముల ననుసరించి విధింపఁబడు చుండినవిగాని, వారివారి యైశ్వర్యములను, హోదాలనుబట్టి కాదు. దీనికి దృష్టాంతముగ, జహాంగీరు కాలమున నతని కొమారుడు ఖుస్రూ, కొలదిమంది సేనాధిపతులతో గలిసి, యతనిపై దిరుగబడగ, నతనిని తనకొమారు డనియైన తలంపక తక్కినవారితో బాటు సమానమగు దండనను జహాంగీర్ విధించియుండెను. ప్రాచీనభారత శిక్షాస్మృతులును నేరముల బట్టియే శిక్షలు విధింప బడవలయునని ఘోషించు చున్నవి.

ఈ సందర్భమున శ్రీ టి. ప్రకాశంగారు, స్త్రీఖైదీల విషయమై పత్త్రికలలో ప్రకటించిన విషయములు మఱింత విషాదపూరితములై యున్నవి. స్త్రీలు, జైళ్ళలో పడు నిబ్బందు లిన్నిన్ని కావని నుడువుచు, నిప్పట్ల ప్రభుత్వమువారు న్యాయమును పరిశీలింపకున్న యెడల స్త్రీఖైదీ లికముందు జైళ్ళలోనే క్షమింపవలసి యుండునని నుడివిరి. పురుషులకంటె స్త్రీలు ఎంతసున్నిత దేహినులో వేఱుగ చెప్పనక్కఱ లేదు. సహజముగ వారింతటి కష్టముల కోర్వజాలరు. అట్టి యెడ వారిపై ప్రభుత్వమువారి కింతటి యాగ్రహము చనదు. ఇకముందైనను ప్రకాశంగారు నుడివిన టుల ప్రభుత్వమువారిలోపముల నన్నిటిని జక్కబఱచి స్త్రీఖైదీల విషయమై యెక్కువ శ్రద్ధ వహింతురు గాక!

...దగ్గఱ కాపుర ముండవలసినదని, అత్తగారు నాదగ్గిరవుండ వలసిం...
చెయ్యగల శక్తి నాభార్యకు లేదు. మా అమ్మగారు నన్ను విడిచి అరనిమిషం కూడ వుం...
దయచేసి స్వల్పవిషయ మనుకోక మీసలహాను ప్రజాముఖమునకు దెలుప ప్రార్థన.

మీరు దెల్పిన విషయములు మిగుల క్లిష్టములై యున్నవి. ఈ విషయమై మీరును బాగుగ నాలోచింపవలసి యున్నది. ఇప్పట్ల మాకు దోచిన సలహాయేమన, మీ అమ్మగారికిని అత్తగారికిని మీరిఱువురే దిక్కు. కావున వారిఱువురి నడుమ నెంతటి బద్ధవైరమున్నను, వారిరువురిని యొకచోజేర్ప బ్రయత్నింపవలయును. వారిఱువురకు మీ రిట్లు తెలుపవలయును "మీర లిద్దఱు వృద్ధులుకదా. మీకు మేమే దిక్కుకదా. కావున మీరు నిజముగ త్రికరణ శుద్ధిగ మా యిఱువురి దాంపత్యాను కూలత్వమును, క్షేమమును కోరువారగుచో మా క్షేమము కొఱకై మీయిఱువురి వైషమ్యముల నడంచు కొనవలెను. మా యిఱువురి క్షేమము కంటె మీవైషమ్యమే ప్రధానముగ నెంచువారైనచో మీయిఱువురకు మామీద నిజమైన ప్రేమలేదనియే యూహింప వలసియున్నది. అట్లయిన మీరు మా యిఱువురి యొక్క దాంపత్యమును విచ్ఛిన్న మొనర్చుటకు కారణ భూతులగుదురు." మీరింత నచ్చచెప్పినను వారిఱువురును తమ పట్టుదలలు వీడనిచో, "మీ యిఱువురి బద్ధవైరమువలన యువదంపతులమగు మేమొండొరుల మొకరి నొకరు ఎడ బాసియుండ వలసినది." అని మీరు స్పష్టముగదెలిపి, మీ భార్యకుగూడ నీవిధముగనే బోధించి కొంతకాలము వఱకు వీడియుండినచో, వృద్ధులగు వారి హృదయములు మెత్తపడి మీరు చెప్పినట్లు ఒప్పుకొనెదరు. అప్పుడు మీ యిఱువురి దాంపత్యము సౌఖ్యప్రదమగును. అట్లు కాదేని, వేఱు కాపురము చేయుటకు మీభార్య యెంత నశక్తురాలైనను విషయము లన్నియు నుద్బోధించినచో, వారివైషమ్యమును బరిమార్చుటకైనను మీతోడ వేఱుకాపుర ముండుటకు సమ్మతించును. అట్లున్నచో వారిరువుఱు తమతమ వైరములను మానగలరు. ఈ రెండు విధానములలో నేదేని సందర్భమునుబట్టి యవలంబింపదగునేమో యని మాయుద్దేశము.

---

... ...ంతు, అన్నహితవు లేకుండుట, వాసన తెలియకుండుట, డోకులు మొదలగు చిహ్నములు కలుగును. ఈగురుతులకు వేవిళ్లని చెప్పుదురు. ఈ జబ్బులు 6 మాసములవరకు బాధించును. కొందరు స్త్రీలు యీజబ్బువలన బాధపడరు.

ఈవమనములకు మందు పనిలేదు. కూడినంత విశ్రాంతి తీసుకొన్నచాలును. అప్పటికి శాంతించనియెడల యీక్రిందియోగముల వాడనగు.

1. ధనియాలకల్కమును తండులోదకముతో (బియ్యపుకడుగు) పానముచేసిన వాంతి నివర్తించును.

2. మాదీఫలముయొక్క వేరు పట్ట కల్కము వాడిన వాంతి నిలుచును.

3. 1 ఔన్సు (మంచుగడ్డ) పలుకులు కొద్దికొద్దిగ యిచ్చుచుండిన వమనము హరించును.

4. మాదీఫలరసాయనము, జంబీరపానకము మొదలగు వాటిసేవనము వమనములకు హితము.

5. మారేడువేరు, పేలాలు,కురువేరు వట్టివేరు వీనికల్కమును త్రాగిన గర్భిణీస్త్రీకి వాంతులు హరించును.

6. అతిమధురము, వట్టివేరు అను వానికషాయములోగాని, ద్రాక్షపండు అతిమధురము అను వాని కషాయములోగాని పంచదార గలిపి సేవించిన గర్భిణీస్త్రీ వాంతులు హరించును.

(శతావరి) పిల్లిపిచరగడ్డలరసము $\frac{1}{4}$ పడి ... అందు చక్కెర 2 వీశెలువేసి పానకము తయారుచేసి $\frac{1}{4}$ తులము కుంకుమపువ్వు నూరి కలిపి ఈపానకము (1 పూటకు) 1 గరిటె చొప్పున వాడుచుండిన వాంతులు హరించును.

8. మూడుగ్రెయినులు గల చూర్ణమును వాడవచ్చును.

## వాపు:

మాసములు నిండినకొలది కొందరికి కాళ్ళయందు మర్మావయవములందు వాపు కన్పించును. పిండము దిగుటకు జారి రక్తప్రవాహమునకు యిబ్బంది కల్గుటయే దీనికి కారణము. ప్రసవానంతరము తనంతట ఈవాపు మానును. జాస్తిగనుండినచో యీక్రింద వివరించిన చికిత్సల చేయనగును.

1. గలిజేరువేరు, అల్లము వీనిని కషాయము కాచి అందు పాలుకలిపి రాత్రులయందు త్రాగిన గర్భిణిస్త్రీ శోఫ హరించును.

2. గలిజేరువేరును కషాయము కాచి నెయ్యి, బెల్లము కలిపి త్రాగిన గర్భిణి స్త్రీ శోథలు హరించును.

3. నల్లజీలకర్ర, తెల్లజీలకర్ర, కటుకరోహిణి వీట్లను కషాయముపెట్టి పుచ్చుకొనిన గర్భిణీస్త్రీకిగల వాపులు మానును.

# "అతివినయమ్ ధూర్తలక్షణమ్"

(బి. టి. నరసింహాచార్యులు గారు)

వీర్రాజు కప్పటికి పాతికేళ్ళు. అతనికి తల్లి దండ్రు లెవ్వరు లేరు. ఒక్క మేనమామమాత్రం వున్నాడు. అతడు వృద్ధుడు. అందులోను దిక్కులేనివాడు. అతని కితడు, ఇతని కతడుగా వుంటున్నారు. ఇంకా వివాహం కాలేదు. వీర్రాజు మంచి ధనికు డవడంవల్ల అనేకమంది ధనికులు తమతమకూతుళ్ల నిస్తామని, యెంతో కట్నాలిస్తామని వచ్చారుగాని దానికి వీర్రాజు మాత్రం సమ్మతించలేదు. తాత తండ్రులు సంపాదించిన డబ్బుతో వివాహం చేసుకోవడమేమిటి? అనుకున్నాడు. తాను స్వయంగా ఆర్జించిన ధనంతో పెళ్ళి చేసుకోవాలి అని పట్టు పట్టాడు.

బెజవాడ టౌనుకు వీర్రాజు సబ్‌యిన్స్పెక్టరు అయాడు. ఇతనియొక్క మంచితనానికి, చాకచక్యానికి అవూళ్లో వుండే జనం అంతా మెచ్చుకొన్నారు, బీదవాళ్లని బాధించేవాడు కాడు, ధనికులను వున్నతంగా చూసేవాడు కాడు, తక్కిన పోలీసు భటులుగూడా అతనిని చాలా మెచ్చుకునేవాళ్లు. ఎటువంటి గొప్పరహస్యమైనా భేదించగల సమర్థుడు. ఎంతమంది దొంగలతోనైన నొంటరిగా పోయి పోరాడి జయించి పట్టగల ధైర్యసాహసాలు గలవాడు. వొకసారి బెజవాడలో వొకచోట హత్య జరిగితే అనేకమంది అపరాధ పరిశోధకులు వచ్చి చాలారోజులు ప్రయత్నించారుగాని హంతకునిజాడ తీయలేకపోయారు. అప్పుడు వీర్రాజు ఆహంతకుని పట్టి తెచ్చి ప్రభుత్వమువారికి వొప్పచెప్పాడు. అప్పు డతనిబుద్ధి చాతుర్యానికి మెచ్చి ప్రభుత్వము వా రొక బంగారు కత్తిని బహుమతి చేసి, అతనిని సర్కిల్ యిన్స్పెక్టరు పదవికి ప్రమోషన్ చేశారు.

వీర్రాజుకు మూడువందల ఏబది రూపాయలు నెలజీతం, బెజవాడలో మకాం తాను, తన ముసలి మేనమామ. కొద్ది రోజులలోనే స్వయంగా డబ్బును సేకరించాడు. మామ అతనిని చూచి "నాయనా, యెన్నాళ్లురా నీకీవనవాసం? నేను ముసలివాణ్ణైపోతున్నాను. ఇకనైనా పెళ్ళి చేసుకొని, నువ్వూ నీభార్య కాపురం చేస్తూంటే నాకళ్లార చూసి ఆనందిస్తాను. ఈ కోరికను చెల్లించు నాయనా" అని వీర్రాజును ప్రతిమాలాడు, అప్పుడు వీర్రాజు సరే అని వొప్పుకున్నాడు.

తర్వాత కొద్దిరోజులకే వీర్రాజు గృహస్థు అయాడు. ఒకధనికుల యింటి బిడ్డను పెళ్ళి చేసుకున్నాడు. ఆయువతి పేరు వరహాలు, కాని వరమ్మ అని పిలుస్తూ వుంటారు.

వరమ్మ దేహచ్ఛాయ చామంచాయ; సంసారపక్షంగా వుంటుంది. కొంత చదువుకొన్నది. వీణా, ఫిడేలు, హార్మోనియం వాయిస్తుంది. కంఠం మంచిది. మొత్తంమీద మంచి బుద్ధిమంతురాలని పేరు సంపాదించింది.

వరమ్మ కొనరానిషోకులు చేసేది. పగలు వొకవిధమైన సాదాచీరను కట్టేది. రాత్రి సన్నని వుల్లిపొర, వొళ్ళంతా కనబడుతూవుండే చీరను కట్టేది. పగలు వొంటికి పసుపు రాసుకొని నీళ్లు పోసుకొనేది. రాత్రిపూటలందు వైటురోజు వినోలియా సోపులతో వొళ్లంతా అరిగి పోయేట్టుగా

చెడరుద్దేది. పగలు మధ్యపాపిడి తీసి, కొబ్బరినూనెతో తలదువ్వుకొనేది. రాత్రిపూట కామినియా హెయిర్ అయిలునే పూసుకొని, ప్రక్కపాపిడి తీసి, క్రాపులాగ దువ్వేది. పగలు కుంకుమబొట్టు, రాత్రి చాదుబొట్టు, ఇంతేగాకుండా పగలు లేని షోకులన్నీ రాత్రి వరమ్మ వొంటిమీద వాలిపోయేవి. అవి సెంట్లు గావు, అత్తర్లు గావు, పన్నీర్లుగావు, హేజలైన్ స్నోలు గావు; అబ్బో, సుగంధద్రవ్య పరిమళాలలో జలకమాడేది. భర్త వుండేమట్టుకు యిన్ని షోకులు చెయ్యదు. రాత్రి పూటైనా, ఏదో మామూలు కంటె రవ్వంత జాస్తీ షోకుల్ని చేస్తుంది. పాపం వీర్రాజెప్పుడు క్యాంపులలోనే వుంటాడు. వీర్రాజు మామయ్య వృద్ధుడు. పగలే అతనికి కళ్లు కనబడవు. ఇఖ రాత్రిళ్లు వేరే చెప్పవలసినది లేదు. పాపం ఆయనకి గూట్లో దీపం నోట్లో మెతుకు. వెంటనే కుక్కినులకమంచం తాను తయారై పెద్దపులిలాగ వోండ్రిస్తూ గుర్రు పెడ్తూంటాడు. ఇంకేం; వరమ్మయిష్టమే యిష్టం; రాజ్యమే రాజ్యం. పగలల్లా తలుపులు బిడాయించి వుంటాయి. ఒకవేళ ఎవరైనా పెద్దమనుష్యులు వచ్చి వీర్రాజుగారికోసరం కేకవేసి, కేకవేసి, ఆఖరికగొంతుక బద్దలై వాళ్లు తిరిగిపోవలసిందేగాని యింట్లో వున్న వరమ్మ కిక్కురు మనదు. ముసలి అతడుండేమట్టుకు కొంచెం తలుపు తీసి జవాబు చెప్పతాడు. పగలు ఎండకన్నెఱుగని యిల్లాలు. పరపురుషుడంటే యేమిటో ఆమెదగ్గిర స్వప్న వృత్తాంతం, ఎన్నడూ ఒకళ్లకి కనబడి యెరుగదు. ఒకళ్ళింటికి పేరంటానికిగూడా వెళ్ల లేదు. ఎప్పుడూ తనయిల్లేమో, తనయింట్లో పనులేమో, భర్తకు శుశ్రూషలేమో, ముసలి ఆయనకు వుపచారాలేమో, అతిశాంత చిత్తురాలు. అతివినయం. అతినెమ్మది, అతినెమ్మదిగా మాట్లాడే స్వభావం గలది. భర్తతో అతివిస్తారంగా సంభాషింపదు. ముసలి ఆయనతోగూడా అంతే. ఆ భర్తకు ముసలి ఆయనకు అడుగులకు మడుగు లొత్తుచు వుపచారాలు చేసేది. ముసలివాని మూత్ర మల విసర్జనాదుల దగ్గరనుంచి అసహ్యించుకోకుండా చేసేది. ప్రతివాళ్లు ఆమెను మహాయిల్లాలని పొగిడేవాళ్లు.

ఒకనాటి రాత్రి పండ్రెండు గంట లయింది. వాకటి తలుపు దగ్గరగా నొక్కి వుంది. వూరంతా మాటు మణిగింది. వెన్నెల పిండారబోసినట్లుగా వుంది. ఇంట్లో ముసలి ఆయన గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. డాబాపైన, వీధిలోకి చూస్తూ, ఒకపడక కుర్చీపైన ఒకజగన్మోహిని విలాసంగా కూర్చొనివుంది. ఆమె తెల్లని చీరె, తెల్లని అఫ్ బాడీ, ధగధగలాడే నగలుచూస్తే మారాన్నుంచి ఏదో అప్సరస కన్యక స్వర్గాన్నుంచి దిగినట్లుగా వుంది. ఆమె యెవరికోసమో, పడకకుర్చీపైనుంచి లేచి, అటుయిటూ పచారు చేస్తూవుంది. ఇంతలో ఒకవ్యక్తి, తెల్లని బుర్ఖా కప్పుకొని ఆయింటి వాకటిముందు నిలిచి, ఆజగన్మోహినివంక సైగచేశాడు. అప్పుడు రావచ్చునన్నట్లుగా సంజ చేసింది. అప్పుడు ఆవ్యక్తి లోపలికిపోయాడు. జగన్మోహిని డాబాపైనుండి మాయమై పోయింది. తర్వాత తెల్లవారు ఝామున మూడున్నరగంటల ప్రాంతమున వీర్రాజుగారి వాకిటి తలుపులు తెఱచిన ధ్వని గలిగింది. అప్పుడొకవ్యక్తి యథాప్రకారంగా బురఖా కప్పుకొని వెలుపలికి వచ్చి ఆప్రక్క యింట్లోకి వెళ్ళిపోయాడు. తర్వాత కవాటం బంధింపబడినది.

ఈ విధంగా వీర్రాజింట్లో గూఢప్రవర్తనాలు జరుగుతున్నాయి. వీర్రాజుగారు లేనప్పుడల్లా ప్రతిరోజు అలా జరుగుతోంది. ఆ తెల్లని బురఖా గల వ్యక్తిని వొకరిద్దఱు చూసి రహస్యంగా వీర్రాజు మేనమామతో వొకనాడు చెప్పారు. అది ఆ ముసలి ఆయన విని "హరిహరి" అని

చెవులు మూసుకున్నాడు. "ఎంత ద్రోహం! ఎంత దారుణం! ఎంత పాపం! ఈ వెధవచెవుల్తోటి ఆ పాడుమాట నే నెందుకు విన్నాను?' అని లోలోన యేడ్చాడు. కాని ముక్కుమీద వేలేసుకున్నాడు. చాలా ఆశ్చర్యం అయింది. కాని అఖరికి చెప్పినవాళ్ల వోర్వలేనితనం అని అనుకొని తనలో దాను సమాధానపఱచుకొని వూరుకొన్నాడు. కాని "అతివినయం ధూర్తలక్షణమ్" అయివుండ కూడదా అనుకొన్నాడు.

ఇలా వీర్రాజు యింట్లో లేనప్పుడల్లా ఆ తెల్ల బురఖా దయ్యం యొక్క రాకపోకలు అవిచ్ఛిన్నంగా జరుగుతునే వున్నాయి. ముసలివానికి గూడా వొకటి రెండుసార్లు కొన్నిజాడలు కనబడి అతని అనుమానం జాస్తి అయిపోయింది. అయినప్పటికీ యీ పాడువార్త తన మేనల్లుడు వీర్రాజు ఎట్లా వింటాడు? విని భరించగలడా? అది చెప్పడానికి చాలా కష్టంకాదు. కాని యేన్నాళ్లని దాస్తాడు. మనస్సులో వ్యాధికి కుళ్ళిపోతోంది.

ఒకరోజు వీర్రాజు మామ భోజనంచేసి, కుర్చీలో కూర్చొని మామయ్యతో సరసాలాడుతున్నారు. కాని మామకి మాత్రం మనస్సు మనస్సులో లేదు. వూరికే దుఃఖం పొంగివస్తోంది. కాని బలవంతాన ఆపుకొని "నాయనా, వీర్రాజూ నేనొక సమస్య యిస్తాను. నువ్వు ఇన్ని గర్భ నిర్భేదకమైన రహస్యాలు కనిపెట్టడంలోను, దొంగలను పట్టడంలోను, హంతకులను పట్టడములోను గొప్పవాడవు కదా. మఱి యీ సమస్యను ప్రత్యక్షంగా పూరిస్తే నీఅంత గట్టివాడు లే" డని సూచనగా అన్నాడు. ప్రథమమున వీర్రాజు కొంచెం ముఖం చిట్లించి తర్వాత నవ్వుతూ "మామా, నువ్వెక్కడ, నెనెక్కడ? నీయొక్క బుద్ధి కౌశలత్వం ముందు నా బుద్ధి రవిదీపన్యాయమే. కావున నేను దానిని ప్రత్యక్షంగా పూరిస్తానో, పూరించలేనో చెప్పలేను. అయినా అదేమిటో వినాలెనని కుతూహలంగా వుంది. ఏదీ ఆసమస్య? ఏమిటో చెప్పండి!" అని అడిగాడు. సహజంగా వీర్రాజుకు ఇట్టి గూఢ ప్రశ్నల కుత్తరము లియ్యడమంటే బహు కులాసా. వణకుతూన్న కంఠ స్వరంతో బలవంతాన దుఃఖాన్ని దిగమ్రింగుకొని, "బాబూ, అతవినయం ధూర్తలక్షణం" అని వొకదగ్గు దగ్గాడు. అప్పుడు వీర్రాజాశ్చర్యంచేత చమకితుడై "మామా, మీ రెందుకలా దుఃఖిస్తున్నారు?" అని అడిగాడు. అప్పుడావృద్ధుడు "ఏమిలే" దంటూ, అక్కడినుంచి లేచిపోయాడు.

వీర్రా జాశ్చర్యంచేత కొంతసేపటిదాకా అలా ప్రాణ్వడి కుర్చీమీద కూలపడ్డాడు. తర్వాత పరిపరి విధాల ఆలోచనలు అతని హృదయంలో పరుగెత్తడం ప్రారంభించాయి. ఏమిటో అతనిలోనుంచి వొకవిధమైన ఆవేశం బయలు దేరింది. అది కోపం అని చెప్పడానికి వీలులేదు. ఏమీ తోచక కుర్చీపైనుండి లేచి వొకచుట్టను తీసి వెలిగించి అటూయిటూ పచారు చేయడం ప్రారంభించాడు. చుట్టపొగ అతనిచుట్టు మేఘంలాగ ఆవరించుకుంది. వొక్కసారి ఏదో మనస్సుకు తట్టినట్టు చటుక్కున ఆగిపోయేవాడు. మళ్ళీ ముఖం చిట్లించుకొని మామూలుగా అటూయిటూ పచారు చేయడం ప్రారంభించాడు. అలా చాలాసేపు ఆలోచించాడు. అనేకసార్లు "అతివినయం ధూర్తలక్షణమ్" అనే సమస్యను వూరికే మననం చేసుకుంటూన్నాడు. అప్పటికి గడియారం నాలుగు గంటలు కొట్టింది. వెంటనే గదిలోకి పోయి ముస్తాబై, బయటనుండే పోలీసు జవానుతో ఒక బండిని తీసుకు రమ్మన్నాడు. అంతలో పెట్టెలో బట్టలను సర్దింది భార్య వరమ్మ. ఆసర్దు డంతా అయింది. బండి వచ్చి వాకిట్లో నిలువబడింది. పోలీసుజవా నొక్కొక్క సామానే బండిమీద కెక్కించాడు. అప్పుడు భార్యతో "నేనింకా

పదిరోజులదాకా రాను. జాగ్రత్త, వూళ్లోఅంతా దొంగల భయంగా వుంది. నేను ఈపదిరోజులూ ఒక పోలీసు జవానును ఇక్కడ పండుకొనేందుకు ఏర్పాటు చేసి వెళ్తాను.” అని అన్నాడు. వరమ్మకి భర్తయొక్క యెడబాటు వోర్వలేక కాబోస్తు, కండ్లవెంబడి నీళ్లు గిర్రుమని తిరిగాయి. వీర్రాజు ఆమె నెంతో వోదార్చి ధైర్యం చెప్పాడు. వెళ్తూ, వెళ్తూ తన మామతో “మామా జాగ్రత్త. నేను వెళ్ళివొస్తా. ఇంట్లో జాగ్రత్త;” అని చెవిలో ఎదో వూదాడు. ఆ ముసలి అతడు “మంచి” దన్నట్లుగా తలవూపేడు. కాని హృదయంలో అతనికి దుఃఖగానే వుంది.

వీర్రాజు వెళ్ళిపోయాడు. అవి చీకటిదినాలు. వీధుల్లో మ్యునిసపల్ కిరసనాయిల్ దీపాలు మాత్రం వుండనా ఊడనా అనేట్టుగా మినుకు మినుకు మంటున్నాయి. రాత్రి పది గంటలైంది. ఒక పోలీసు జవాను వొచ్చి గట్టిగా వీర్రాజుగారి తలుపు అనేకసార్లు గుద్దాడు. అప్పుడు లోపలి నుంచి ఒక స్త్రీ కంఠస్వరం “వస్తున్నా” అని బదులుచెప్పి కొంతసేపటికి వచ్చి తలుపు తీసింది. అప్పుడు పోలీసుజవాను లోపలికి వచ్చాడు. అతని కళ్లయెదుట జగన్మోహిని అవతారంలాగ ఒక స్త్రీ వ్యక్తి నిలుచుంది. ఆమె తలకు పూసుకొన్న కామినియా హెయిర్ ఆయిల్; చీరకు రాసుకున్న సెంట్లు మెుదలైన పరిమళపు ఘుమాయింపు అతని తలను త్రిప్పేసింది. అతడు రెండు నిమిషాల కాలం ఆవ్యక్తివొంక తదేకదీక్షతో చూశాడు.

ఆ పోలీసు జవాను మంచి బలిష్ఠుడు. స్ఫురద్రూపి. కాని మహామ్మదీయుడు. ఆ జగన్మోహిని తనక్రీగంటి చూపులతోటి ఆతన్ని వెఱ్ఱివాణ్ణి చేసింది. ఒక్కసారి ఆమెను గట్టిగా కౌగలించుకుందా మన్నంతటి వున్మాదం పుట్టిం దతనికి. కాని యెందువల్లనో పాపం “మీరొంటరిగా పండుకొంటారు కాబోసు” అని జాలిగా అన్నాడు. అప్పుడా జగన్మోహిని ఆతని కెదురుగుండా తిరిగి మెల్లగా ఆతన్ని సమీపించింది. పోలీసు జవాను హృదయం వుప్పొంగి పోయింది. కాని బలవంతాన ఆపుకుంటున్నాడు. ఆతని దగ్గిరకు వచ్చి మోహిని ఆతని ముఖంలో నవ్వింది అంతలో అతనితల గిర్రుమని తిరిగింది. మోహిని ఆతని అవస్థ గ్రహించి చెయ్యి పట్టుకొని లోపలికి తీసుకు పోతోంది. వాళ్ళిద్దఱలా పోతుండగా ఆ పోలీసు జవాను చేయి ముసలి ఆయన చేతికి తగిలింది. ముసలి ఆయన వులిక్కిపడి లేచి చూశాడు. ఇద్దఱూ పడకగదిలోకి వెళ్ళి తలుపు మూసుకొన్నారు. అప్పుడు చలిచప్పుడు గాకుండా ముసలి యాయన బయట నిలుచుని వాళ్ల సంభాషణను వింటున్నాడు.

“నీపేరేవిటి?” అని పోలీసు జవాను అడిగాడు. అప్పుడు మోహిని “నాపేరు వరహాలు” అని చెప్పింది. ఆ మాటకి వుబ్బి తబ్బిబ్బై అనేకసార్లు “వరాలు వరాలు” అంటూ పరవశ్ళ్ళిపోయాడు. “ఊరుకో గట్టిగా అరుస్తే ఆముసలిదయ్యం వింటాడు.” అని అతని నోరును నొక్కింది. తర్వాత కొంతసేపటికి “అబ్బో వరహాలూ, నువ్వెంత గడుసుదానవు. పగలు సూర్యుడికైనా కనబడక మహాయిల్లాలని పేరు గడించి, వూళ్లోవుండే జనం కళ్ళల్లోను, మొగుడి కళ్ళల్లోను దుమ్ముకొట్టావ్. భలే తెలివిగల దానవు నువ్వు” అని పకపక నవ్వాడు. అప్పుడు మోహిని ఆతనిని వూరుకోమని చెప్తూ “సాహెబూ, నేనొక్కమాట చెప్తాను విను. మంచిపేరు గడించాలంటే లోకాన్ని వెఱ్ఱివాళ్లను చేసేప్రజ్ఞ మన దగ్గిర వుండాలి. లేకపోతే నాభర్త సర్కిల్ యిన్‌స్పెక్టరైతే నాకేం గొప్ప? అది అతనికే గొప్ప. ఎప్పుడూ పాడు ముండాకొడుకు సర్క్యూటు, సర్క్యూట్ అని యేడుస్తాడు. నేను మంచి

యౌవనంలో వున్నాను. నేనావుకోగలనా ? అందువల్లనే పక్కింటి అతనిని నాభర్త వూళ్ళో లేని రోజుల్లో పిలిపించుకొంటూంటేదాన్ని'' అని చెప్పింది. అప్పుడు వొణుకుతూన్న స్వరంతో ''ఐతే అత డిప్పుడు వొస్తాడేవిటి కొంపతీసి'' అని భయంతో అడిగాడు. ''అబ్బే రాడు, నువ్వు కాపలా వున్నావు అని తెలిసి, నువ్వుపోలీసు జవానువు గనుక భయపడి రాలేదు.'' అని బదులు చెప్పింది. ''అమ్మయ్యో'' అంటూ సాహెబ్ కొంచెం నెమ్మదిని సూచిస్తూ ''అయితే ఆ ముసలి వాడొక్కసారైనా చూడలేదా ?'' అని అడిగాడు. ''ఏడిశాడు, ఆ ముసలిముండా కొడుకు తెలియనిస్తానా ? నేనంత వెఱ్ఱిదాన్నని అనుకున్నావా ఏమిటి ?'' అని చెప్పింది.

ఈమాట వినగానే ఆగ్రహంతో మండిపడి ముసలివాడు ''తలుపుతియ్యి'' అని అరుస్తూ తన కర్రతో తలుపును బాదాడు. అప్పుడు వరమ్మ ఒక్కసారి భయంచేత చలించి ''అమ్మో, కొంప మూలింది.'' అని అంది. ''నీకేం భయం లేదు. నువ్వు తలుపు తియ్యి. అత డేవన్నా జాస్తిగా అరిచాడంటే అతని పని పట్టిస్తా'' అని సాహెబు ధైర్యం చెప్పాడు. అప్పుడు మెల్లగా ఝుకుస్తూ తలుపు తీసి, తలుపు చాటున దాగుకొని, కళ్ళను గట్టిగా మూసుకొని వొణుకుతోంది వరమ్మ. ముసలి ఆయన ఆగ్రహమే తానై ''దుర్మార్గురాలేది ?'' అని సాహెబు నడిగాడు. అప్పుడు సాహెబు కన్నుగొట్టాడు. ముసలిఆయన గ్రహించి మూల నుంచే వరహాలమ్మని బయటికి యీడ్చాడు. ''ఓసీ, నువ్వేమో నంగనాచి వనుకున్నాను. నువ్వుకుల ధ్వంసకురాలవు ; ప్రత్యక్ష రాక్షసి వని నేను ఎఱుగను.'' అని జుట్టు పట్టుకొని ముందు కీడ్చాడు. అప్పు డిదే సందని వరమ్మ సాహెబుకు కన్ను గీటి, తాను ముసలి ఆయన కంఠాన్ని గట్టిగా పట్టుకొంది. పాపం, ముసలి ఆయనకు ప్రాణం వుక్కిరి బిక్కిరి అయిపోయింది. గ్రుడ్లు తేలేశాడు. చేతి నుంచే కర్ర జారిపోయింది. ఆ ముసలివాడి అవస్థ సాహెబు చూశాడు. ఒక్కసారిగా, వరమ్మ రెక్క ఊడిపడేటట్టుగా వెనక్కి గుంజాడు. ఆ గుంజుకు వరమ్మ తలకాయ గోడ కేసి కొట్టుకుంది. అప్పుడు వరమ్మ సాహెబువంక చూసింది. సాహెబు కన్నులు చింత నిప్పులు అయాయి. మొగం కందగడ్డ అయింది. ఒళ్ళంతా ఒణుకుతోంది. పండ్లు పెటపెట కొరుకుతున్నాడు, అప్పుడు వరమ్మ కాశ్చర్యం వేసింది. కొంతసేపటి దాకా సాహెబువంక చూసింది. తర్వాత మెల్లిగా దొంగనవ్వు నవ్వుతూ, ''సాహెబూ, ఏవిటీసరసం ?'' అని అంది. సాహెబుగూడా అదేవిధంగా నవ్వుతూ ''ఇదో సరసం'' అని బదులు చెప్పాడు.

''నాకర్థం కావడం లేదు.''

''ఐతే ఆముసలి ఆయన్ని అడుగు. నీకర్థం చెప్తాడు.''

''పాపం ; వరమ్మస్థితి చాలా జాలిగా వుంది. కండ్ల వెంబడి నీళ్లు గిఱ్ఱున తిరిగాయి. బలవంతానవ్వుతూ, వరమ్మ.

''నాకంతా అయోమయంగా వుంది.'' అని అంది.

''ఐతే యిట్రా, నేను చెప్తా'' అని ఒక రెక్క పట్టుకొని లేవదీసి ముసలి ఆయన ప్రక్కన నిలబెట్టి, తర్వాత ముసలి ఆయనవంక చూసి, నవ్వుతూ ''మామా, అతివినయం, ధూర్త లక్షణ'' మ్మను సమస్య నిప్పుడు పూర్తి చేశాను'' అని అంటూ తన సాహెబు వేషాన్ని వూడబెరికాడు.

''అమ్మో నాభర్త !'' అని ఒక్క అఱుపు అరిచి, నిలువున దభేలుమని పడిపోయింది.

పాపం ! వరహాలమ్మ ! !

---o---

# గాంధీగీత

## గుసగుసలు

—మోహనదాస్ కరమ్‌చంద్ గాంధి

మన హిందూదేశమునందలి దురాచారములలోని కెల్ల నీ గుసగుసల దురాచారము విశేషవ్యాప్తమై యున్నది. అందువలన నీ గుసగుసలు బంగాళా రాష్ట్రమున నపరిమితముగ వ్యాపించినవి. ఆరాష్ట్రమునందు ప్రతివారు నేదో రహస్యము మాట్లాడవలయునని యభిలషించువారే. వారిలో నమాయిక హృదయులగు యువకులు, నాతో సంభాషించుటకై యరుదెంచినపుడు, తాము పెదవులను గదల్చుటకు బూర్వము, ఎవరైన చాటుమాటున నక్కి తమ మాటలను వినియెదరేమో యని భీతిచేతస్కులై నాలుగు ప్రక్కల గలయజూచి నాతో సంభాషింప దొడంగుదురు. అట్టి భీతిచేతస్కులగు యువకులను జూచి నాకు మిగుల సంతాపము కలిగెను. ఎట్టి నూతనాగంతకుని జూచినను వారి కతనిపై మిక్కుటమగు ననుమాన ముదయించును. నూతనాగంతకుల నెవరిని విశ్వాసపాత్రులుగ సంభావింపరాదని నాకెందఱో హెచ్చరికను దెలిపియుండిరి. ఒకానొకప్పుడు అపరిచితుడగు విద్యార్థి యొకడు విద్యార్థి సమావేశమున కధ్యక్షతను వహించెను. ఆ యపరిచిత విద్యార్థి రహస్య పరిశోధక శాఖకు జెందినవాడని చెప్పగా విని నేను అత్యంతముగ పరితప్తుడనై పోయితిని. మఱియు ప్రముఖులైన నొకరిద్దఱు దేశనాయకులు ప్రభుత్వమువారి గూఢచారులని యనుమానింపబడిరి. అట్టి వ్యక్తుల నామములు నాకిప్పటికిని జ్ఞప్తియందున్నవి.

రహస్య ప్రవర్తనము ముఖ్యముగ రాజకీయ సందర్భములందు గల్గియుండుట నెంతయు దోషసహితమని నేను కొన్ని సంవత్సరముల నుండియు సంభావించుచుంటిని. అట్టి సద్భావము నాలో ప్రభవింపజేసినందులకు నేను భగవంతుని కెంతయు గృతజ్ఞుడ నగుదును. మన మాడెడి మాటలను చేసెడి కృత్యములకు నెల్లప్పుడు భగవంతుడు ప్రత్యక్షసాక్షిభూతుడై యున్నాడని మనము గుర్తెఱింగినచో నప్పుడు మన కీప్రపంచమునం

దెట్టి తెఱలో కలకల ప్రదర్శనములుగాని, చెవులను కొఱుకు కొనుటలుగాని యుండ జాలవు. భగవంతుడే ప్రత్యక్ష సాక్షీభూతుడై యుండునపుడు మన మతని యెదుట దుర్విషయాలోచనలను గాని, దుర్విషయిక సంభాషణలను గాని యెన్నటికిని యొనర్ప జాలము. సాధారణముగ లోకులి కల్మషమును మఱుగుపెట్టి బూనుట, మానవప్రకృతికి నైజము. కాని యటువంటి కల్మష పూరిత విషయముల యొక్క తలంపుగాని, వానిని గుఱించిన సంభాషణలుగాని మన కక్కఱలేదు. అటువంటి వానిని మనము కలలోనైన సంభావింప రాదని నావినిశ్చితాభిప్రాయము.

ఈ గుసగుసలే మన కింతటి పిఱికిదనమును దెచ్చిపెట్టినవి. మన మేవిషయమును గూర్చిగాని బాహాటముగ ముచ్చటించుటకివి యవరోధమును గల్పించునవి. కావు నట్టి పిఱికిదనమును గలుగజేయు నట్టి గుసగుసలను మాని, యెటువంటి గూఢచారుడైనను మన మిత్రులుగనే సంభావించి, ఎవరిని గాని యనుమానింపక, మన యభిప్రాయములను మన చేతలను నిర్భయముగ, ప్రకటించినచో నప్పుడు మన కేలాటి భయముగాని యుండజాలదు.


కలియుగ దర్పణము.

వ్యభిచారిణుల యొక్క కపటనాటకమును అద్దమునందువలె చూపగల చక్కని నాటకము. వ్యభిచారిణుల నమ్మి అవస్థల పాలైనవారల కష్టములు రసవంతముగ చిత్రింపఁబడినవి. పద్యములు వజ్రపుతునకలు. అనేక సమాజములచే ఆడబడినది.

వెల ప్రతి 1-కి 1 0 0

మేవాడు పతనము.

రాజపుత్ర చరిత్రకు సంబంధించిన వీరరసప్రధానమగు నాటకము. క్షత్రియ గౌరవము పౌరుషము, బాహాశక్తి యివియన్నియు నిందు బాగుగ విరచింపబడినవి. ఇయ్యది శ్రేష్ఠమగు నాటకము.

వెల 1 0 0

ప్రియ దర్శిని.

ప్రేమదంపతుల యొక్క వర్తనము ఇందు చక్కగ కథకుని యొక్క చతురతతో గ్రంథస్థము గావింపబడినది. రసవంతమగుపట్ల చమత్కారము కిది పుట్టిల్లు.

వెల 1-కి 1 0 0

సువర్ణ కేసరీ కృష్ణసేన

సువర్ణ కేసరీ కృష్ణసేనల ప్రేమ ఆదర్శమైనది. ప్రేమదంపతులు యెట్టి కష్టములైనను లెక్కసేయరని యీకథవలన తెలియగలదు. యువదంపతుల కాదర్శమగు గ్రంథము.

వెల 1 0 0

ఆనందబోధినీ కార్యాలయము,

పోష్టుబాక్సు నెం 167, మద్రాసు.

# తృణీకారము

***

క్రాన్తరాకుండు మొయిలు చీకట్ల నడుమ
నాణి ముత్తెపు సరముల నల్లినటుల,
వరుసఁ దీరిన దీపంపు వరుసమధ్య
దివ్యమాణిక్య తేజంపు తేటలందు
మందమారుత వీవన కందువంటి
మింట నెగఁ బ్రాకు సన్నని మెఱుఁగుఁబూస
లను గనిన నాహృదయమేమొ యనుక్షణంబు
పొంగి పొరలెడి దుఃఖాబ్ధి సంగమమున
నొడ్డుఁ జేరక తరఁగల నొరసి యొరసి
మునిఁగి తేలుచుఁ దబ్బిబ్బు లనుభవించు
నింక కాలాగ్ని కీలల నెనసి యెనసి
క్రాఁగి—వ్రక్కలై—మున్నీటఁ గలసి పోవు
పోయి పాతాళమునుఁ జేరి బుద్బుదంబు
లొలయు దుర్గంధ పంకంబు నొరసి—యొరసి
కూరుకొని పోయి శిథిలమై—కూర్కుఁ జెందు
నింక నెవ్వరేమన్న—నా కేమిలోటు?
కటకటా!—యో ప్రఫుల్ల ప్రకాశపుష్ప
మత్తకాంతా రమా!—ఏల? మామక హృద
యాంతరాళ శోక మహాదవాగ్ని రవులఁ
గొలిపి, నన్ను వ్రేల్చెదవు?—యీ ఘోరనిశిని.

***

స్వర్గీయ
బి. టి. కృష్ణమాచార్యులుగారు

# "సరే; అలాగే?"

(యఱ్ఱగుంట్ల వైద్యనాథంగారు)

౧

రామమాలిక్ అనునతడు గంజాంజిల్లా గురుసుర తాలూకా రోచిరికోట అను గ్రామ కాపురస్థుడు ఇతనిది కోదుజాతి. ఈజాతివారు కొండప్రదేశములందు నివసించువారు. ఈజాతివారికి సాధారణముగా భూములుండవు. కూలినాలి చేసికొని బ్రతుకుదురు. పనిలేనప్పుడు అడవులలోని దుంపలను తినియుందురు. ఎండకాలమంతయు మామిడిపళ్లు, పనసపళ్లు వీరికి ముఖ్యాహారములు; వర్షాకాలములో మొక్కజొన్నలు శీతకాలములో యిప్పపువ్వు యిప్పసారా. వీరికి ధనధాన్యముల తోడ లెక్కలేదు. వీరిలోకూడా బాల్యవివాహాదులుకలవు గాని అట్టివి చాలాఅరుదు. రజస్వలానంతరము కన్య తనకు నచ్చిన వరుని పెండ్లాడును. అట్లే పురుషుడు తనకు నచ్చినకన్యను చూచుకొనును. సాధారణముగా వధూవరులు వేర్వేరు గ్రామములవారై యుందురు. పెండ్లికొమార్తెలను వెదుకుటకై వరులే యిద్దరు, ముగ్గురు, నలుగురుగ కలిసి పోవుదురు. పెండ్లికాని ఆడవారు, మగవారు, సాధారణముగా సంతలకు వెళ్లెదరు. అచ్చట ఒకరి నొకరు చూచుకొందురు. పురుషుడు తన కిచ్చవచ్చిన ఆడుదానియొక్క పుట్టుపూర్వోత్తరములను నివాసగ్రామమునుకనుగొనును. స్త్రీ, తనకిచ్చవచ్చిన పురుషుని లజ్జచే ఆమె స్వయముగా నడుగకున్నను అతనివృత్తాంతము నితరులద్వారా తెలిసికొనును. స్త్రీ, పురుషుడున్న గ్రామమున తనబంధువు లెవరైన యున్నయెడల వారింటికి చుట్టముగపోవును. ఆమె ఎన్నడు నొంటరిగ పోదు. ఆమెవెంట నొకరిద్దఱిని వివాహము కానివారిని గొంపోవును. మరల స్త్రీలు తమగ్రామములకు వచ్చునప్పుడు కొలదిదూరమువఱకు పెళ్లికాని పురుషులు వారివెంట కొంతమంది వచ్చి సాగనంపుట ఆచారము. అట్లుచేయుటలో నొక స్త్రీ తానువరించిన పురుషునే తన్ను దిగబెట్టుటకై వచ్చుట తటస్థించినప్పుడామె తనకోరికను వానికి సూచించును.

పురుషుడు తానుపెండ్లాడనున్న స్త్రీ యింటికి వెళ్లును. పురుషు డంతకుముందుకన్యకుగాని ఆమె తల్లిదండ్రులకుగాని తన మనోభిప్రాయమును తెలిపియుండినను తెలుపకున్నను అతని మనోప్రవృత్తిని గ్రహించి స్త్రీయింటివారు అతనికి అతిథిమర్యాదలను చేయుదురు. కన్య వానికి నశ్యమొసంగును. కోదులలో ఆడవారును మగవారునుగూడ నశ్యమును నోటిలో పొగాకువలె నేవేసికొందురు. పురుషునికి కాళ్లు కడుగుకొనుటకై జలమును కన్యయే యొసంగును. మధ్యాహ్నసమయమున వెళ్ళిన అటుకులు బెల్లము కలిపి (ఉన్నవారైన) ఫలాహారము పెట్టెదరు. మరునాడుదయము కన్య మామూలుప్రకారము ఆమె స్నేహితురాండ్రతో కూడి అడవికి దుంపలుత్రవ్వుటకో, పుల్లలు తెచ్చుటకో, ఆకులు కోయుటకో, పండ్లనేరుటకో వెడలును. ఆమెతండ్రి, వరు డిష్టపడిన యెడల వతనిని తనకుమార్తెకు సహాయముగ నడవికి బంపును. కన్యతోడ వరుడు 2,3 రోజులు ఆమెతండ్రి అనుజ్ఞప్రకారము ప్రవర్తించుచుండును. కాని కన్యలు తమ యిష్టప్రకారము ప్రవర్తించినను తల్లిదండ్రులు సమ్మతింపరు. వరుడు దుంపలుత్రవ్వుటలోను, చెట్లెక్కుటలోను, వేటాడుటలోను, కట్టెపుల్లలబరువు మోయుటలోను, కఱ్ఱలు నరుకుటలోను సమర్థుడై తన్ను

పోషింపగలశక్తి యతనికున్నదో లేదో పరీక్షించి ఆవిషయమును కన్య తనతండ్రికి దెలిపి యాతనిపై తనకు గల ప్రేమను దెలుపును. అప్పుడు వివాహము నిశ్చయమై కొలదిరోజులలో జరిపెదరు. వివాహమైనతరువాత సాధారణముగా వరుడు తండ్రినుండి వేరైపోవును. ఎవరికి వారు ప్రత్యేకముగ దమతమ కాయకష్టము వల్ల బ్రతకవలసినదే.

౨

రాముమాలిక్ బీదవాడు. తల్లిదండ్రుల కతడొక్కడేబిడ్డ. చిన్నప్పటినుండియు వాడు తన తల్లిదండ్రులవెంట తిరుగుచు పనిచేయుచుంటచే కసరతుచేసినవానివలె కనబడును. మంచిపొడవరి, నల్లనిదేహమువాడు, విశాలనేత్రుఁడు. మొత్తముమీద అందగాడనే చెప్పవచ్చును. రాముడు తన 18 వ యేట తనయూరికద్ద గల అడవిలో ఆకులుకోయుటకు వెళ్ళి, అడ్డాకులకై కొండలపైకిపోయెను. అచ్చట ఆకులుకోయుచుండ నొక పెద్దపులి గర్జనచేసెను. పులిని తాను చూడకున్నను దాని గర్జనధ్వని తనయూరివైపునుండి వచ్చెనని తలంచి ఆవైపుగాక మరియొకవైపున నొక కొండపైకి పరుగిడెను. అతడట్లు భయముచే పరుగిడుచు సుమారు 2 మైళ్లు పోయినతరువాత నతనికి గొంతదూరమున మనుష్యులధ్వని వినఁబడెను. రాముడావైపుననే పోయి చూడగ నచ్చట నొకచో నొకబాలుడు నొకబాలికయు గనబడిరి. వారిలో బాలికకు 16 ఏండ్లు. ఆమె యొక మర్రిచెట్టు నెక్కి యాకులు కోయుచున్నది. ఆమె తమ్ముడు 14 యేండ్లవాడు. ఆమె చెట్టుపైనుండి క్రిందికి త్రెంచి పడవేయుచున్న ఆకులను ప్రోగు చేయుచుండెను.

"అక్కా, ఎవడో నావైపు పరుగెత్తుకొని వచ్చుచున్నాడు." అని యాబాలుడనెను. అక్క "నీకేమి భయములేదు, నేను క్రిందకు దిగి వచ్చుచున్నాను." అని ఆమె క్రిందికి దిగుచుండగా రాముడు ఆమెనుచూచి పులిభయమును మరచి దైవలోకమునుండి తనకై దేవతాకన్యక క్రిందికి దిగుచున్నదేమో యని భ్రమించి, "నన్ను రక్షింపుము. పులి యీప్రాంతములందు తిరుగుచున్నది." అనెను. అందులకాకన్య "నీవు పులినిచూచితివా?" అని యడిగెను. అప్పుడు "లేదు! గర్జన వింటిని." అనెను. "గర్జనకే యింతభయమా" అని కన్య వానినోదార్చి, క్రింద నున్న ఆకులనన్నిటిని కట్టకట్టి ఆమె ముందు నడచుచు, వానిని ఆమె వెంటరమ్మనెను. ఆమెపేరు చోంపా.

౩

చోంపా చిన్నతనమునుండియు చోప్పంగి అనుగ్రామములో పెరిగినది. చోప్పంగి అరణ్యము మధ్య 30 ఎకరములపల్లము; 20 ఎకరముల మెట్టభూమి. ఆగ్రామము ఒక ధనికునిది. చోంపాకు 4 వ ఏట ఆమెతండ్రి పాలిగా వచ్చి చోప్పంగిలో తనకుటుంబముతో నివసించుచుండెను. చోంపాకు 3గ్గురు అన్నలు, తమ్ముడును గలరు. 3 గ్గురు అన్నలుకూడా వివాహము చేసుకొని వేఱు ఇండ్లయందచ్చటనే యున్నారు. ఆగ్రామములోని 4 యిండ్లును ఆముసలివాని కుటుంబమే. వారందరు వేరువేరుగానున్నను తెచ్చినదంతయు తండ్రియు 3 గ్గురు కుమాళ్లును పంచుకొనుచుందురు. చోంపాకు చిన్నతనమునుండియు తన అన్నలతోడనే కాలక్షేపము చేయుచుండుట వాడుక. అందువలన ఆమె మగవారిపనులనుగూడ బాగుగ చేయనలవాటుపడెను. తన అన్నలతోకూడా తానును కట్టెలుసఱుకును, చెట్లెక్కును, కొండలపై పరుగిడి కుక్కలతో వేటాడును, పొలములకు ధాన్యపుమోపులు మోయును, ధాన్యము, చోళ్లు, నువ్వులు మొదలైనవానిని తినుటకువచ్చిన అడవిపందులు దుప్పులు మొదలైనవానిని అంబులు ప్రయోగించి చంపును. కాని ఎన్నడు నాబాలిక

తన గ్రామమును వదలి పైగ్రామములకు వెళ్లి యుండలేదు. ఆమె తల్లికి అవసరమైనప్పుడు విస్తళ్లను కుట్టుట ధాన్యము దంచుట మొదలైన ఇంటి పనులను చేసి పెట్టుచుండును. ఆమెయొక్క దేహచ్ఛాయగూడ నలుపేగాని నిండుయౌవనమునందుండుటచేత నామెనుండి యొకవిధమైన చక్కదనపుకాంతి తొలుకుచున్నది.

౪

చొంపా తనతోకూడ రాముని తన గ్రామమునకు తోడ్కొనివచ్చెను. త్రోవలో వారిరువురొకరిస్థితిగతుల నొకరు తెలిసికొనిరి. కోదులలో మాయమర్మములు లేవు. రాముడు చొంపాతో మాట్లాడుచుండెనుగాని ఆమెనడక, మాటలు చేష్టలు, గాంభీర్యము సామాన్యస్త్రీల కుండునట్టివి కావని అనుకొని తన కామెను వివాహమాడ నుద్దేశమున్నను తానామెకు తగిన వరుడు కానేమోయనియు, నామె నిరాకరించునన్న భయముచేతను తనకు వివాహ ఉద్దేశమున్నట్లే తాను తెలుపడయ్యెను. చొంపాకు వివాహమన నేమో తెలియదుగాని రాముని సహవాసము ఆమెకు సంతోషదాయకముగ నుండెను.

రాముడు చొంపాతోగూడ చొప్పంగిగ్రామము చేరుటతోడనే ఆమె తల్లిదండ్రులు రాముని మిగుల ఆదరించిరి. రాముడు ఆపూట అచ్చట నుండి, భోజనము చేసి మధ్యాహ్నము తనగ్రామముపోవ నుద్దేశించెనుగాని చొంపాను విడిచిపెట్టి వెళ్ళలేకుండెను. చొంపా, తనయుద్దేశమేమియు సూచించలేదు. ఆమెకు తన పెండ్లివిషయమై తలంపే లేదుగాని, యదేటికో రాముని జూచిన నామె మనస్సు రంజిల్లుచుండెను. భార్యభర్తలన్న ఏమోయెఱుగని కన్య తనయుద్దేశ మెట్లు సూచించును? రాముడు, చొంపా తల్లిదండ్రుల వద్ద సెలవు పుచ్చుకొని, తనగ్రామమునకు ప్రయాణమయ్యెను. కాని యతని కొకసారి యామెతో మాట్లాడవలెనని యుండెనుగాని సిగ్గుచే మాట్లాడలేకపోయెను. చొంపా సిగ్గు అననేమో యెఱుగనిది కావున "నేడుండరాదా?" అనెను. ఆమె తల్లిదండ్రులూరకుండిరి. వారికి ఆరాత్రి తినుటకు యింట నేమియు లేకుండెను. అట్టి సమయమున చుట్టము నుండమనుటెట్లు?

"అమ్మా, మీరు ఆచుట్టమును నేటి కుండమనక పోయితిరేల?" అని చొంపా యడిగెను. "బిడ్డా, మనయింట మనకే యీపూటకు తిండిలేదుగదా" అని తల్లి చెప్పెను. "అట్లయిన నేనడవికి వెళ్ళి యేవేని దుంపలను తెచ్చెదను."

అని ఆమె విల్లంబులను పట్టుకొని అడవికి ప్రయాణమయ్యెను. అడవిని చేరకమునుపే త్రోవలో ఒకదుప్పి ఆమెకు కనిపించెను. వెంటనే ఆమె యొకబాణము నాదుప్పిపై విడచెను. ఆదుప్పి తప్పించుకొని బాటపై ఆలోచనలోమునిగి మెల్లగ సాగుచున్న రాముని ప్రక్కనుండి పరుగిడెను. రాముడు బెదరి కెవ్వుమని యఱచెను. తాను జూచిన పులియే యాదుప్పిని వెంబడించుచున్నదనుకొనెను. కాళ్ళాడక ప్రక్కనున్న చెట్టుకు రాముడు చేరబడెను. ఆకేక విని చొంపా తనబాణము త్రోవను పోవుచున్న బాటసారి కెవనికో తగిలినదని, కలవరపడి విల్లంబులను జారవిడచి ఆకేక వచ్చినవైపునకు పరుగిడెను. రాముడు ఆమెను జూచి భయముతో క ంచుకొని "రక్షింపుము రక్షింపుము" అని నేలగు ను.

చొంప తనబాణ మతనికి తగిలినదేమో యని భయపడి యతనిని తనయొడిలో పరుండబెట్టికొని యతనికి దెబ్బ యెక్కడ తగిలెనో అని యతని యొడలంతయు తడుముచుండెను. రాముడు పులిమాటయేమరచి కైలాసములో నున్నరీతిగ చొంపా యొడిలో పరుండి యానందమయభావనా ప్రపంచమును గాంచుచుండెను. రాముని యొక్క ముఖవికాసమును గాంచి వానికి తనబాణమువల్ల మృ

త్యుభయముండదని గ్రహించి, చొంపా యతనికి సంతోషముతో సేవ చేయుచుండెను. రాముఁడు కండ్లు విప్పి చొంపాయొక్క ప్రసన్నముఖారవిందమునుగాంచి తనయాశ పండెనని భావించి, పిదప మెల్లగ లేచెను. చొంపా యతనిని మాట్లాడించిన నాయాసపడునేమో యని దెబ్బసంగతి నడుగకయే యాతనికి సహాయార్థముగ తానతని చెంతకు జేరి యతనిచేతిని తనభుజముపైన వేసికొనెను. కాని, అంబు తగిలి గాయపడెనని చొంపా తనకట్లు సహాయము చేయుచున్నదని తెలిసికొనక మోహములో మునిగియుండుటచేత రాముడామెను కౌగలించుకొనెను. తానతని బాణముతోడ గాయపఱచినను ఆతడు తనపై నాగ్రహముచెందక తనయెడ స్నేహభావము నతడు చూపుటకెంతయు సంతోషమునొంది చొంపా "దెబ్బ యెచ్చట తగిలినది?" అని అడిగెను.

'ఏమిదెబ్బ?' అని రాము డడిగెను.

'అంబుదెబ్బ'

'నాకు అంబుదెబ్బలు తగులలేదుగాని నీప్రేమచే గలుగుబాధ అంబులబాధను మించియున్నది.'

'అట్లయిన మనమిద్దరము ఎల్లప్పుడును కలిసియుందము.'

'వివాహమాడినగాని కలసియుండుటకు వీలుపడదు.'

'అట్లయిన వివాహమాడెదనుగాని వివాహమన్న నేమో నాకు చెప్పుము.'

'ఇప్పుడు మనమున్నట్లే.'

'అనగా నీవు పులియని భయపడుచుండుటయు నేను భయము దీర్చుటయునా ?'

'కాదు! కాదు! కష్టములోను సుఖములోను నీవు నేను ఒకరి నొకరు విడువక వానిని యిద్దరము అనుభవించు చుండుట'

'పులిఅన్న నీకు భయము నాకు లేదు, అప్పుడు ఎట్లు?'

చొంపా నన్నింక హేళనము చేయకుము. ఇక మీదట నేను పులియన్న భయపడను. పులిభయముండుటచే నీలాటిరత్నము నాకు లభించినది. నన్ను నీవు వివాహమాడెదనని వాగ్దానము చేసిన నాతల్లిదండ్రులతో చెప్పి ఏర్పాటు గావించుకొనెదను.'

'వివాహము చేసికొందును గాని చొంపాని విడచి నేను రాజాలను.'

'సరే అలాగే.'



భర్త:—అబ్బే, నీవుపట్టి పిఱికి పందవు. నీచేతిలో దీపంవుంది; పైగా నేను వెనకాతలే వొస్తూంటేని. ఇంక ఆచప్పుడేవిటో చూడడానికి నీకింత భయమెందుకు ?

వేదాంత రహస్యములు

# రామకృష్ణ పరమహంస సుబోధలు

*

## గృహస్థులకు హితోపదేశము

(అనువాదకుడు: సింహా)

ఒకబాలుడొక స్తంభమును గట్టిగ పట్టుకొని, క్రిందపడుదునను భయమావంతయు లేక స్వేచ్ఛగ నా స్తంభము చుట్టును గిరగిర తిరుగుచుండును. అట్లే మీరు భగవంతునియందు చిత్తమును లగ్నము జేసి, ఇహలోకవిధులను నిర్వర్తించుచుండినచో మిమ్మెట్టి విపత్తులు దరియజాలవు.

* * *

భుక్తికొఱకై నిత్యదీనాలాపములందవలసిన నేను ముక్తిమార్గాన్వేషణ కెట్లు కడంగ గలుగుదును?

నీ వెవరిసేవల నొనర్తువో, యాతడే నీయావశ్యకములను నీకేర్పఱచును. నిన్నీభూలోకమున కంపునపుడే భగవంతుడు నీ కావశ్యకములైనవానిని నీకొఱకై భద్రపఱచియున్నాడు.

ఎట్టివాడీయిహలోక తుచ్ఛప్రేమల నడుమనుండియు, పరిశుద్ధాత్ముడై యుండనోపునో యట్టివాడే నిజమగు జితేంద్రియుడు.

* * *

ఇటు ప్రపంచము నటు భగవంతుడు—ఈరెండిటిని సమన్వయించుటెట్లు? ఆకాపుపడుచును గాంచుము. ఒక్కర్తె యెన్నికార్యములయందు నిమగ్నయై యున్నదో! లోటిలో ధాన్యమునుపోసి యొకచేత రోకలిని పట్టుకొని దంపుచు, వేఱొకచేత బయటికి చిందెడి ధాన్యపుగింజలను రోటిలోనికి ద్రోయుచున్నది. చంకను పిల్లవానిని తనపైట చెఱుగుతో గట్టుకొని స్తన్యము గుడుపుచు నేడ్చినపుడెల్ల నోదార్చుచు, బియ్యమును కొనవచ్చిన వారికెల్ల తగు సమాధానములను చెప్పుచున్నది. ఒకర్తెయగు నాపె యన్నిపనులయందు నిమగ్నయై, చెదరిన బియ్యమును రోటిలోని కెగ

ద్రోయునపు డా రోకలి తనచేతిపై బడకుండ దనదృష్టి నంతయు నా రోకటిపైననే లగ్నమొనర్చియున్నది. అలాగుననే నీ వీ ప్రపంచమునందుండి దైవవిదూరుడవు గాకుండ సర్వదా దైవచింతనానిమగ్నుడవై యుండుము.

* * *

మొసలి సర్వదా నీటిపైన దేలియాడుచు నీదులాడ నభిలషించుచుండును. కాని యది పైకి లేచినతోడనే వేటరులతుపాకీగుండ్ల కెఱయగును. కావున నదియెల్లప్పుడును నీటి యడుగుభాగమున నుండవలసినదేగాని, పైకి రాజాలదు. కాని, నిరపాయకరమని తోచినపుడుమాత్ర మది 'హిస్' అను పెద్దధ్వనితోడ పైకి లేచి, నీటిపైభాగమునం దుల్లాసముగ నీదులాడుచుండును... ఓమానవుడా, నీవును ఈప్రపంచపు టురులలో దగుల్కొనియు, నానందాబ్ధిపైన నీదులాడవలెనని యాతురుడవై యున్నావు. కాని సంసారపు మాయబంధనములచే గట్టుబడియున్నావు. అయినను ధైర్యకంచుకమును ధరింపుము. నీకవకాశము జిక్కినపుడెల్ల నాతురతతో యెలుగెత్తి నీభగవంతుని పిలిచి, త్రికరణశుద్ధిగ ప్రార్థించి, నీదుఃఖముల నన్నింటిని యతనికి నివేదించుకొనుము. తత్క్షణమే, తప్పకుండ నిన్నాత డుద్ధరించి, యానందాబ్ధిపైన నిర్భరానందముతో నీదగల్గునట్లొనర్పగలడు.

* * *

ఇండియాలోని పల్లెటూళ్లపడుచులు తమ శిరస్సులపైన బిందెపైనబిందెలను నాలుగైదింటిని నిండునీళ్లతో నిడికొని మార్గమునం దొండొరులతో తమతమసుఖదుఃఖాదులగూర్చి సంభాషించుకొనుచు, నాబిందెలనుండి యొక్క నీటిబిందువున్నైనను క్రింద బడనీయకుండ సాగిపోవుచుందురు. ఆవిధముగనే పుణ్యలోక యాత్రికు డనుష్ఠింపవలయును. ఆతడెట్టి క్లిష్టసంఘటనముల నెదుర్కొనవలసివచ్చినను ఋజుమార్గమునందు లగ్నమైన యాతనిహృదయ మావంతయు చెదరకుండవలయును.

* * *

ఆకర్షణయంత్రపు సూదిమొన సర్వదా యుత్తరదిశనే సూచించుచుండును గావున ప్రయాణమొనర్చెడి నౌక సరియైన మార్గమునుండి తప్పిపోజాలదు. అట్లే భగవంతునియందు చిత్తమాయత్తమొనర్చిన మానవసత్తము డెన్నటికిని భౌతికాబ్ధిని మునింగిపోజాలడు.

*

దైవారాధన నపహసించెవాడిరినుండి దవ్వులకు దొలంగుము. మఱియు దైవభక్తుల యెడలను, దైవభక్తియెడలను తృణీకారభావమును గలిగిన వారినుండియు దొలగి నిలువుము.

* * *

కులట యగు స్త్రీ, నిత్యగృహకృత్యములందు నిమగ్నయైయున్నను, సర్వదా తన చాటువిటునిగూర్చియే సంభావించుచుండును. అట్లే నిన్ను పరివేష్టించియుండు ప్రాపంచికవిధుల నన్నిటిని నెఱవేర్చుచు, నీచిత్తమునుమాత్ర మీశ్వరునియందు లగ్నమొనర్పుము.

* * *

శ్రీమంతుల గృహములందుండు దాది, వారిబిడ్డ తనబిడ్డ కాదని తెలిసియు, తనబిడ్డవలెనే యల్లారుముద్దుగ బోషించెడి రీతిగ మీరును మీబిడ్డలను బోషించుటకై నియమింపబడిన పోషణకర్తలుగ భావించుచు, మీబిడ్డలకసలు తండ్రి యీశ్వరుడని విశ్వసింపవలయును.

* * *

ఒకానొకప్పుడు కొందఱు బ్రహ్మసమాజపు విద్యార్థులు తాము జనకుని పద్ధతి ననుసరించి తామీప్రపంచమునందుండియు తామరాకుమీది జలబిందువుల భాతి నుంటిమని నాతో ననిరి. అప్పుడు నేను వారితోడ మీరలట్లుంటిమని చెప్పుట సుకరమేగాని, యట్లు జనకునివలె నుండుట దుస్తరము. ప్రపంచమునందు మెలగుచు నీప్రాపంచికవిషయములవలన స్పృశింపబడకుండుట దుర్ఘటము. ప్రప్రథమమున జనకుడెంతటి దుస్సహ దురవస్థలపాలై యుండలేదు! అట్లని మీరు నట్టిదురవస్థలపాలు గావలయునని నేను మీకు సలహానొసంగుట లేదు. నేను మీకుజెప్పెడి హితవేమనగా, మీరు ఈశ్వరారాధనమున కలవడి, యొక యేకాంతస్థలమున నేకాంతముగ గొంత కాలము వసింపవలయును. మీకు భక్తిజ్ఞానములు కలిగినమీదట ప్రపంచరంగమునందు ప్రవేశింపుడు. క్షీరము నేమియు గదల్పకుండ నొక-చోనుంచినచో మంచిపెరుగు లభింపగలదు. దానిని కదలించుటవలన లేక దానిని యొకకుండనుండి మఱియొకకుండ లోనికి బోయుటవలన నాపెరుగు చెడిపోవును. జనకుడు ప్రాపంచికవిషయ విదూరుడైనందువలన నతనికి విదేహుడనెడి గుణవాచకము సార్థకమాయెను. అతడు జీవన్ముక్తునివలె తనజీవితమును గడపెను. ఈశరీరముపైనంగల మమకారము నడంచుట

దుస్తరము. నిజముగ జనకుడు గొప్పమహాత్ముఁడు. ఆతడు సునాయాసముగ నొకచేత జ్ఞానఖడ్గమును వేఱొకచేత కర్మఖడ్గమును ధరించెను.

* * *

మీరీప్రపంచమునందు విషయాసక్తులు గాకుండ నుండుటకై మొట్టమొదట మీరు ఒకసంవత్సరమో, అర్ధసంవత్సరమో లేక యొకమాసమో, అథమ పక్షము పండ్రెండుదినములో నేకాంతసేవాచిత్తులరై యుండ నేర్వవలెను. అప్పుడు మీరీశ్వరుని యందు మనస్సును లగ్నమొనర్చి, మీహృదయములను పవిత్రప్రేమ పూరితములుగ నొనర్పుమని యీశ్వరుని బ్రార్థింపవలయును. ఈప్రపంచములో 'నాది' యన బడు వస్తు వెద్దియు లేదనుభావ మెల్లప్పుడు మీహృదయాంతరాళమునందు తిరుగు చునేయుండవలెను. మీరెవరిని 'వీరు నావారు' అనెదరో నట్టివారందఱు నేడో రేపో యిందుండి దొరలిపోవుదురనుట తథ్యము. ఈశ్వరుఁడొక్కఁడే మీవాడు. ఆతడే మీ సర్వస్వము. అతని నెట్లు కైవశమొనర్చుకొనవలెననుటయే మీకు ముఖ్యవిచింత్య నీయాంశమై యుండవలెను.

* * *

నీవొకవేళ యింద్రియప్రేరేపణమొనర్చెడి దృశ్యములుగల స్థలమునకుబోవుట తప్పని సరియైనచో నప్పుడు నీహృదయమునందు సర్వదా నీపవిత్ర మాతృదేవ తనుగూర్చియే ధ్యానించుచుండవలయును. అట్టియెడ యామెయే, నీహృదయమునం దెచ్చటనైన చెడుతలంపులు నక్కియున్నను వానినెల్ల పటాపంచ లొనర్పఁజాలును. నీమాతృదేవతా సాక్షాత్కారమువలన చెడుచేతలను జేయుటకును, చెడుతలంపులను గలిగియుండుటకును నీవు మిగుల లజ్జింతువు.

* * *

నీవొక పనసకాయను బ్రద్దలుగొట్టుటకు బూర్వము నీచేతులకు మంచినూనెను రాచికొనినచో, ఆపనసకాయనుండి స్రవించు పాలవంటిద్రవము నీచేతులకంటి, నీకు కష్టమొదగూర్పజాలదు. నీవు తొలుదొల్త విశ్వాత్మక పరిజ్ఞానమును పరిపూర్ణముగ బడసి స్థిరమనస్కుఁడవైన పిదప, నిన్నీప్రపంచమందలి భోగభాగ్యాదులు గాని, తదితర విషయములుగాని యెంతమాత్రము చెనకజాలవు.

# ఆరగడా యితిహాసము

—(o)—

శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ హరిచందనజగద్దేవు రాజాబహదూర్ గారు
(విద్యావాచస్పతి, పురాతత్త్వవిశారద్, రాజాసాహెబు ఆఫ్ టెక్కలి.)

సుమారు వెయ్యిసంవత్సరముల క్రింద భారతదేశమున నానాస్థలములయందు గల రాజులు వారి వారి భుజబలపరాక్రమములవలన తమతమ సరిహద్దుల నేర్పఱచుకొని రాజ్యములు సంపాదించి పాలన చేయుచుండెవారు. కొంతకాలమయినపిదప ఆయా రాజశక్తులయొక్క అవసానకాలములందు ఉత్కలదేశముపాలించెడి కేసరీవంశపు రాజులయొక్క అవసానకాల మాసన్నమయ్యెను. అప్పటి కేసరీవంశమందు పద్మకేసరీదేవు అను నొక యధిపుడు ఉత్కలమును పాలించుచున్న కాలమందు భారతదేశపు పశ్చిమభాగమునుండి రీవాదేశపు బఘేల్ రాజవంశీయుడగు పాండుదేవు అను నాతడు రాజ్యకాంక్ష గలవాడై దక్షిణమున అప్పటి ఉత్కలదేశమునగల గంజాంజిల్లాలోని అష్టగడరాజ్యమునగల “పెజ్జొగొళా” అను పర్వతగుహాయందు నివాసితుడై ఆసమీపమునగల ‘జిల్లుండ’ పర్వత పాదాగ్రమునగల మహాలింగేశ్వరస్వామివారిని ఆరాధించుచు ఆమహాలింగేశ్వర స్వామివారియొక్క అర్చకులగు 1 గండు 2 బాహు అను నిరువురిసహాయమువలన 12 సంవత్సరములు ఆనికటారణ్యమున రాజత్వము చేయుచుండెను. ఆసమయమున వీరు పరిపాలించుచుండెడి రాజ్యమునకు పశ్చిమదిశను “గుంసూరు” కింజలీ రాజ్యములకు భంజవంశస్థులును, సోడామండలము అనగా సురడారాజ్యమును కళింగ గంగులయొక్క అశ్వపతి శాఖీయరాజులు పాలించుచుండిరి. సాధారణముగా పాండుదేవు తపముచేయుటవల్ల వీరిని ‘పాండుతపస్వీ’ యని పిలుచుచుండెడివారు. వీరియాశ్రమము పెజ్జొగొళా పర్వతపు గుహాయందు గలదు. అది యిప్పటికిని గానవచ్చుచున్నది. వారికి 1 వ్యాఘ్రతపస్వీ దేవు 2 భీమతపస్వీ దేవు అను నిరువురు కుమాళ్లుగలరు. వీరిలో జ్యేష్ఠుడగు వ్యాఘ్రతపస్వీదేవు తన పిత్రు సింహాసనాలంకారుడయ్యెను. ఈవంశీయుల యిష్టదేవి ‘భేరుండా ఠాకురాణి’ (అమ్మవారు)

ఉత్కలమున పద్మకేసరి తరువాత అంబోకేసరి వారితరువాత పురుషోత్తమకేసరి రాజ్యము చేయుచుండిరి. వారు తమరాజ్యమున దక్షిణభాగమును చూచుకొరకు విజయముచేసియుండిరి. అప్పటిలో ‘జౌవుగొడా’ (లక్కకోట) కోట శిథిలమైయున్నందున ‘సింగళా’ కోటలో నుండిరి. ఈసమయమున వ్యాఘ్రతపస్వీదేవు పురుషోత్తమకేసరిని కలిసికొని తాను ఈప్రాంతమునగల అరణ్యప్రదేశమునందు రాజ్యముచేయుచున్న సంగతిని విన్నవించెను. అందులకు పురుషోత్తమకేసరి చాలా సంతసించినవాడై ఈవ్యాఘ్రతపస్వీదేవు అను నాతని నాప్రదేశమునకు రాజుగా నియమించెను. వీరు పర్వతములయందు నివసించియుండుటచే వీరు ‘పర్వతవ్యాఘ్ర తపస్వీ’ అని పిలువబడుచుండెడివారు. వీరి తమ్ముడగు భీమతపస్వీ దేవు తనయన్న సహాయమున ఆరగడాకు ఉత్తరప్రదేశమున అరణ్యప్రాంతమున గల ‘బడుకేశ్వర’ స్వామి నారాధించుచు ‘బడుకేశ్వర’ నామముతో అచ్చట నొక

క్రొత్తకోటనుకట్టించి ('క్రొత్తకోట'యనగా ఉత్కలములో 'నువాగొడా'అని అర్థము) నువాగొడా యని తద్రాజ్యమునకు పేరిడి అచ్చట రాజ్యము చేయుచుండెను.

ఈ 'పర్వత వ్యాఘ్రతపస్వి' క్రీ॥ శ॥ 989-1047 వరకు అనగా 58 సంవత్సరములు రాజత్వము చేసెను. వీరికి యెనమండుగురు కుమారులు గలరు. ఈయెనమండుగురుకుమారులకు నెనిమిది కోటలను కట్టించి వాటియందు కాపుర ముండజేసెను. ఇది యెనిమిదికోటలు గల రాజ్యమగుటచేత ఉత్కలములో యీరాజ్యమునకు 'ఆఠగడా' అని పేరు వచ్చినది. వీరిలో జ్యేష్ఠుడగు 'వృషభతపస్వి' ఖోల్లాడియను కోటలో నుండెను. ఈ వ్యాఘ్రతపస్వి 'జిల్లం'లో గల మహాలింగేశ్వరస్వామివారి ఆలయమును నిర్మించిరి. ఈశివాలయాగ్రభాగమున గల ముక్తి మంటపపీఠమందు వీరియొక్కయు వీరి తండ్రియగు పాండుతపస్వియొక్కయు రాతివిగ్రహములు స్థాపించి వాటిక్రిందను శిలాలిపియు ఖోడించిరి. లిపియొక్క పాఠము 'యేపితులి పర్వత తోపిమహాపాత్రో' అనగా యీవిగ్రహము పర్వత తోపి మహాపాత్రోగారిది. (Vide my article Athagada Mahalingeswar Rock inscription J. A. N. R. S. Vol. III parts II, III and IV) వీరు వ్యాఘ్రముగల దస్కతు చేసిరి. అప్పటినుండి యీవంశీయుల సంతకములలో వ్యాఘ్రముఖము గలదు.

వీరికుమారుడు 'వృషభతపస్వి'. వీరు 1047-1097 అనగా 50 సంవత్సరములు రాజ్యము చేసెను. ఈవృషభతపస్వి తనతండ్రి కాలము చేసినపుడు తనయేడుగురు సోదరులను తండ్రి దినవారములకు రమ్మని పిలిపించి, అప్పుడు నాయేడుగురు సోదరులు తనరాజ్యమునకు కృత్రిమముచేసిరను కారణమున వారిని శిరచ్ఛేదనము చేయించి తనతండ్రిశుద్ధి దినములతో వీరిదినములును జరిపించి యారాజ్యమును తాను నిరాటంకముగా పాలించెను. ఈవృషభతపస్వికి యిద్దరు కుమారులుగలరు. 1 కీర్తనతపస్విదేవు, 2 జగన్నాథదేవు. తమతండ్రి మరణించినతరువాత జ్యేష్ఠపుత్రుడు కీర్తనతపస్వి, 1097-1121 అనగా 24 సంవత్సరములు రాజ్యమును పాలించెను. అతడు అపుత్రునిగ కాలధర్మము నొందినందున నతని తమ్ముడు జగన్నాథదేవు సింహాసనమెక్కెను. అప్పటి ఉత్కలాధీశ్వరుడు యీజగన్నాథదేవును నిశ్శంకముగా రాజ్యము చేల వచ్చునని ఆరాజ్యమునకు కుదళా ఆఠగడా యను నామంబిడి యతనితోకూడా జగన్నాథ నిశ్శంకదేవు 1121-1181 అనగా 60 సంవత్సరములు రాజ్యమేలెను. వీరి యనంతరము యితనికుమారుడు దాశరథి నిశ్శంకదేవు 1181-1264 అనగా 83 సంవత్సరములు రాజ్యముచేసెను. వీరి తదనంతరము వీరికుమారుడు కృష్ణ నిశ్శంకదేవు 1264-1317 అనగా 53 సంవత్సరములు రాజ్యముచేసెను. వీరు సిబ్బందిపేష్కషు చెల్లించనందున నవాబు భూపతి మంగరాజుగారు వీనికిభాటుకు మరడాకోటకు పిలిపించి వీరిని వీరిపాత్రుడగు గోపాలకుల శేఖరుని నరికించివేసెను. వీరితదనంతము వీరికుమారుడు త్రిపురారి 1317-1374 అనగా 57 సంవత్సరములు రాజ్యము పాలించెను. వీరినికూడా నవాబు భూపతి మంగరాజుగారు పిలిపించి పేష్కషు చెల్లించకోరిరి. వెంటనే సదరుసిబ్బంది పేష్కషు చెల్లించివేసిరి. వీరికి ఉత్కలాధీశ్వరులు నువాగొడాపితూరిలో సహాయముచేసినందున 'మంగరాజ'ను పదవినొసంగిరి. అందుచే వీరు త్రిపురారి మంగరాజదేవు అని పిలువబడు చుండేవారు. వీరిరాజత్వసమయమున అనగా క్రీ॥ శ॥ 1322 న కళింగగంగుల అశ్వపతి శాఖీయరాజులున్ను, ఖింజలి రాజ్యాధీశులగు భంజరాజులు వీరిరాజ్యమునగల పులసరాప్రాంతము ఆక్రమణచేసియుండిరి. ఈ యుభయవంశపు రాజులయొక్క రెండు తామ్రదాన శాసనములు పులసరా

సమీపమున దొరికియున్నవి. (Vide the article the Phulasara copper plate grant of Kirtiraja Deva J. A. H. R. S. Vol. III part and the Dulpudi copper plate grant of Netra Bhanja J. A. H. R. S. Vol. part) వీరికుమారుడు కులమణి నిశ్శంకమంగరాజ దేవు. ఇతడు 1374 సంవత్సరము సింహాసనమెక్కి 1389 సంవత్సమువరకు రాజ్యమేలిన తరువాత గుంసూరాధీశుడగు ధనుర్జయ భంజాపురపు కృపాసింధుభంజా వీరితో యుద్ధము చేయునపుడు గుంసూరు సేనానాయకుడగు జోగుముఖుసామంతో కండ్ల నీకులమణి నిశ్శంక మంగరాజు పొడిపించివేసినందున యీసంగతి ధనుర్జయభంజా విని కోపోద్దీపితుడై యెక్కువసైన్యముతో వచ్చి కులమణి నిశ్శంక మంగరాజును ఓడించి గ్రుడ్డియగు జోగుముఖు సామంతోను యీ ఆతగడా సింహాసన మెక్కించెను. ఈ గ్రుడ్డి జోగుముఖుసామంతో 1389-1401 అనగా 12 సంవత్సములు రాజ్యత్వము చేసెను. ఈ 12 సంవత్సరములు ఈకులమణిదేవు గారు ఉత్కలాధీశుడగు నర్సింగదేవువద్ద నుండిరి.

ఉత్కలాధీశ్వరుని సహాయమువలన ఆతగడాకువచ్చి గ్రుడ్డి జోగుముఖు సామంతోను సంహరించి 1401 సం॥ రమున మరల తనరాజ్యము యావత్తును సంపాదించి 1459 వఱకు పాలించెను. ఇతనికి ముగ్గురు కుమారులున్ను, రొత్నొమొణిదేవి యను కుమార్తెయు గలరు. ఆరొత్నొమొణిదేవిని విఖ్యాతి జెందిన అప్పటి యుత్కలాధీశులగు కపిలేశ్వర దేవున కిచ్చి వివాహముచేసిరి. ఆరొత్నొమొణిజమ్మాగారితాలూకు ఒక శిలాలిపి ముఖలింగంవద్ద నున్నది. (Vide my article 'Stone pillar inscription of Ratnamani Devi' at Mukhalingam Vol. III parts 2, 3, 4 J. A. H. R. S.). వీరిలో జ్యేష్ఠుడు కాలముచేసినందున రెండవకుమారుడు గోపాలకృష్ణ దేవు 1459-1462 వరకు అనగా 3 సంవత్సరములు రాజ్యముచేసెను. ఈ గోపాలకృష్ణదేవు పుత్ర సంతానము లేక చనిపోయినందున వీనితమ్ముడు విక్రమసింహసామంతో సింఘూణ 1462-1517 అనగా 55 సంవత్సరములు రాజ్యముచేసెను. వీరికుమారుడు గోపీనాధదేవు 1517-1575 అనగా 58 సంవత్సరములు రాజ్యముచేసెను. వీరు ఉత్కలాధీశునివలన "హరిచందన" అను బిరుదును సంపాదించిరి. ఈఆతగడా బాగల్ వంశస్థులు 120 మంది యుత్కలాధీశునివద్ద అంగరక్షకులుగా నుంటేవారు. వారిలో నొకనిని తనవంశస్థుడగుటంజేసి యుత్కలాధీశుని అనుమతినిపొంది తీసుకొనివచ్చి తనవద్ద సర్దారుగా వుంచుకొనెను. అయన ఖొల్లాడికోట విడిచిపెట్టి ఖొరండి సులియాకొండద్వారా వచ్చి జామొనాళొ, ఒళుసువా పర్వతముక్రింద పితూరిదారులుగానుండి రాజ్యము చేయుచుండెడి 1 లాంగొళియా, 2 బెణియా అనెడి యిద్దరుకోదు అన్నదమ్ములను బాణతోపొడిచి చంపి అచ్చట కోటకట్టించి ఆకోటకు 'లాంగొళొబెణి' యనునామంబిడి అచటనుండి రాజ్యముచేసేవారు. వీనికుమారుడురఘుహరిచందన్ 1575-1627 వరకు అనగా 52 సంవత్సరములు రాజ్యముచేసెను. ఇతనికి 1 రామచంద్రదేవు 2 ధనుర్జయదేవు అను నిరువురు పుత్రులుగలరు. ఇతనిరాజత్వసమయము నవాబు ముల్కిఖానుతో వీరు సంధి చేసికొనిరి. వీరికాలమున మూడు శిలాలిపులు ఖోదితము చేయబడినవి.

లిపియొక్క పాఠము:—

1. శ్రీ గణపతయేనమః.

శ్రీ శ్రీ మన్మహా మంద్దుకల్లీ పనిమః శ్రీపాదశాసనే ఓ,
ధ్రం త్రైలింగ్గ మధ్యమే క్షితితలె చా'రానిదుర్గాధిపః,
తద్దోర్గర్వా ధురంధరః ప్రభుదొపాస్తై దన్వయేజాతః,
సుకరెల్ల మోహానపాశేశ్రకవ్య ధాత్రీతలం. ౧

అత్రసింధ్దు తటానూప మార్గజాంగల పర్వతాం,
సర్వాక్రాంతాం మహీంచక్రే శ్రీమన్నొసింహ భూపతిః. ౨

గజపతి హరిపీఠేక్రమ్యతే సార్వభౌమః,
సమరవిజయదక్షః శార్ధచంద్రా న్వయేశః,
సకలగుణవిశిష్టః సర్వలోకాశ్రయేష్టః,
గజపతి నరసింహో దేవదేవావతారః. ౩

శ్రీమద్బాహుబలేంద్ర చంద్రకులజో శ్రీశింగ్గొభూపాలకో,
పూజ్యరాజమహేంద్ర ముఖ్య ధరశ్రీకాళింగ సౌగాష్ట్రికైః,
సామ్రాజ్యోత్కల భూభుజో గజపతేః సింహాసనం పాలిత,
శ్రీ శ్రీ లంగ్గలవేణి పశ్చమతటే స్థిత్వాతటాకోకృత. ౪

సింగ్గసాగర నామాయాం తటాకో చంద్రతారకం,
తటాకోలాంగ్ల వేణ్యాంచ పశ్చిమాశా తటేస్థితః. ౫

శాలివాహనభూ పశ్యతిలిఖ్యంతే శకొస్సమాః,
సహస్రార్ధం పంచశతం శరాద్యంద్వేష్ట మీశరతీ,
విరోధిచైత్రపూః పక్షే దశమ్యాం గురువాసరే,
చక్రేలంగ్గలవేణ్యాంచ తటాకం సింహభూపతిః. ౬

2. శాకేచంద్రం ద్రియైసోశశిన ముపగతే జాయమానే విరోధీ,
మందవారే శితహ్నా సకలశుభపదే కార్తీకే మాసిమాహో,
మహామదకూలీ పాతి సాతె నరన్రొసింహ నామక్షితిపతి తిలకః,
కుర్వన్నిర్మలాంభః సరసిజముదమోదివానాథ. ౧

రుయిసాలంగ్గలవేణి దుర్గసహార సంగోమయున్ కర్ధమం,
భాస్వదత్ శింకొడి దుర్గ నాభజంకౌాసాసభూమీపతిం,
యొగృహ్ణాతివికకించ దుర్గే ష్వఖిల న్నృసింహ గర్గంతలొ,
నిర్వ్యభంజ శదాతనో విజయతే కుర్వాన్ సాసాహోసర. ౨

3. పాందారొసాబారొ పుత్రొరొశొకొర మహమదొఖుల్లిపాతి సధీనొర శాహుబారె యిం
ద్రొశా అజ్ఞారెసా మొ స్తరయిజొమసాంకొని మిత్యొకొరి సహాయముకులీవిరెయిసాకొ బారొఖులిలె.

లిపియొక్క భావార్థము:—

శ్రీ గణపతియేనమః శ్రీశ్రీ మహామదు కూలీబాదుషా గారి అధీనములో ఓఢ్రత్రిలింగ దేశమధ్యమున కుకరెల్లి మోహనపాలేతు పొవురాణిదుర్గములో అధిపత్యము చేయుచుండేవాడు. అతడు బాదుషా భుజపరాక్రమునుజూచి గర్వితుడైయుండెను. ఈయన సయ్యదు వంశస్థుడు.

సముద్రతీరమునవున్న జలపర్వతారణ్య ప్రదేశమంతయు ఆక్రమించినవాడై నరసింహ నామక రాజు ఒకడుండెను. ఈయన గజపతి సింహాసనాలంకృతుడు, సమరవిజయుడును సకలసద్గుణ విశిష్టుడును ప్రకృతిరంజకుడునై యుండెను. ఇతడు చంద్రవంశమున జన్మించినవాడు. ఇట్టి గజపతి నరసింహదేవుని రుద్రావతారునిగ భావించి శత్రువర్గము భయపడుచుండేవారు. ఇతడు "బాహుబలేంద్ర" ఉపాధిభూషితుడై, రాజమహేంద్రవరము, కళింగ సౌరాష్ట్రోత్కళ సామ్రాజ్యములను పాలించుచుండేవాడు. ఈసింహరాజు అంగ్గలవేణి దుర్గమునకు పశ్చమదిశలో నొకతటాకమును స ౧౫౧౧ శకాబ్ది విరోధిసంవత్సర చైత్ర శుక్ల దశమీ గురువారమున ఆచంద్రార్కముండుటకుగాను త్రవ్వించెను.

౧౫౧౧ శకాబ్ది విరోధసంవత్సర కార్తీకశుక్ల శనివారమున మహామదుకూల్జీ బాదుషా నరసింహదేవ మహారాజుగారి ఆదేశక్రమమున మీదచెప్పబడిన తటాకముయొక్క నీళ్ళను శుభ్రపరచుటకున్ను పద్మకుముద కల్హారములచే నాతటాకము నలంకరించుటకున్ను, అతటాకముయొక్క వొండుబురద తీయించెను. అందువలన ఈతటాకమునకు "పాసగోవరమని" నామాంతరముగలదు.

ఈరాజ్యమునకు ఒకవైపున శింకోడి (శింకులా) దుర్గములోవున్న రాజుయొక్క రాజ్యమున్ను మరియొకప్రక్క భంజురాజుల రాజ్యములున్ను గలవు. ఈ రెండురాజ్యములు నరసింహదేవు మహారాజులంగారి అధీనముక్రింద వుండెను.

౧౪౧౩ శకాబ్దమున మహమ్మదు కుల్జీబాదుషా అధీనమున బాహుబలేంద్ర (గజపతి నరసింహదేవు) ఆజ్ఞానుసారము మహమ్మదు కూలీ అనే పేరుగలవాడు ఈప్రదేశమున ఒక సరోవరమును నిర్మించెను. (Vide my article Rock inscription near Athagada Fort J. B. O. R. S. Vol. Xv parts I and II and Bharati Vol. VI part XII) వీరితదనంతరము వీనికుమారుడు రామచంద్ర హరిచందన దేవు 1627-1672 అనగా 45 సంవత్సరములు పాలించెను. వీనికి పుత్రసంతానము లేనందున వీనితమ్ముడు ధనుర్జయ హరిశ్చందనదేవు రాజయ్యెను. ఇతడు 1672-78 అనగా 6 సంవత్సరములు రాజ్యముచేసెను. వీరికి నుత్కలాధీశ్వరుడు "జగద్దేవు" బిరుదునొసంగెను. వీని తదనంతరము వీనికుమారుడు ముకుంద హరిచందన జగద్దేవు 1678-1684 అనగా 6 సంవత్సరములు రాజ్యముచేసెను. వీరికి పుత్రసంతతిలేనందున వీరి సర్దారు బోగేలు వంశీయుడగు రామచంద్ర మఖు రాజ్యము నాక్రమించు ననుభయముచే రాజ్యమునుండి వెడలగొట్టినందున ఖల్లికోటరాజ్యమునగల విక్రమపురమున నుండెను. వీరి రాజత్వశేషసమయమున పూరీక్షేత్రమునకు వెళ్ళి అచ్చట కాలధర్మమొందెను. వీరితండ్రియొక్క తల్లిగారు వీరు కాలముచేసిన తరువాత 3 సంవత్సరములు పాలించిరి. రామచంద్రమఖు సామంతోగారు రాజ్యమునుండి వెడలగొట్టబడినప్పుడు వారి బాంధవులు 13 యిండ్లవారితో ఖల్లికోటతాలూకాలోని చాక్కాపాదార్ అను గ్రామములో నివసించియుండిరి. అప్పటి ఖల్లికోట భుంయా రాజవంశస్థులతో కలసి

సైన్యముకూడ తీసుకొని బుధాంబాదారిగుండా కుదళా అతగడా రాజ్యముయొక్క లాంగొళొబెణి దుర్గముపైకి దాడివెడలి అప్పటిలో ముకుంద హరిచందన జగద్దేవుగారి తండ్రిగారి తల్లిగారి తరఫున రాజ్యమేలుచుండిన హరిహర మహాపాత్రుని 1687 సంవత్సరమున చంపి సింహాసనారూఢుడై 1706 వరకు రాజ్యమును పాలించెను. వీరికాలమున గుంసూరురాజగు నీలకంఠభంజుగారు వీరి ఆధీనమున నుండిరి. ఈప్రకారము వీరు 19 సంవత్సరములు రాజ్యమేలిరి. వీరికి అయిదుగురు కుమారులుగలరు. 1 గోపీనాధదేవు. 2 రఘునాధదేవు, 3 వాసుదేవభ్రమరవర, 4 శ్రీచందన, 5 మంగరాజు. ఈరామచంద్రదేవుగారు నీలకంఠేశ్వరస్వామివారి దేవాలయమును స్థాపించిరి. వీరియనంతరము వీరి జ్యేష్ఠపుత్రుడు గోపినాధదేవు 1706-1712 వరకు రాజ్యమేలిరి. వీరి రాజత్వసమయమున నవాబు అప్తబేగు వీరితో యుద్ధముచేసి ఓడిపోయెను. ఆయుద్ధమున వీరు ఇనుపకవచమును ధరించి గుప్తనఖములతో యుద్ధముచేసిరి. వీరికి యుత్కలాధీశ్వరుడు ''బాఘేలు బాదుషా హరిచందన్ జగద్దేవు'' అను బిరుదు నొసంగిరి. వీరు అప్పటి ఖల్లికోట రాజుగారితో యుద్ధముచేసి, మర్దమేఖు, ఘుడాపాడా యను నీరెండు కోటలను జయించిరి. ఆయాకోటలయందు 500 శిపాయిలనుంచి వారికి భూవసతుల నొసంగిరి. వీరు నిస్సంతతిగా కాలముచేసినందున వీరితర్వాత తమ్ముడు రఘునాధ హరిచందన జగద్దేవుగారు 1712-1732 వరకు అనగా 20 సంవత్సరములు రాజ్యముచేసిరి. వీరికి జగన్నాధదేవు అనుకుమారుడు జన్మించెను. ఈరఘునాధహరిచందన జగద్దేవుగారు పూరీ విజయముచేసి అప్పటి ఉత్కలాధీశుడు రామచంద్రదేవు వలన అనేక సమాదరముల నొంది చాలా విఖ్యాతి గాంచి వారితో సమముగా యొకశ్రేయాసనమును అధిష్టించిరి. వీరికి 1715 వ సంవత్సరమున పూరీ బల్లిసాయిలోని 27 గదులు కొలగలస్థలమున్ను, సయిదేబేగు అను పేరుగల మామిడితోట యుత్కలాధీశులును ఇచ్చియుండిరి. వీరు కనకముతో చేయబడిన దేవీవిగ్రహమును ''కనకదుర్గాదేవి''యను నామంబున ప్రతిష్ఠించిరి. వీరికాలమునందే శ్రీ జగన్నాధమందిరము రాతితో నిర్మాణించబడెను. అప్పటిలో సంస్కృత 'గంగవంశానుచరితము' రచించి వాసుదేవరధో యనుకవి వీరి యాస్థానమున నుండెను. వీరు అనేకశాసనములు బ్రాహ్మణులకు దానములొసంగిరి. వీరి రాజత్వసమయమున కొన్ని శిలాశాసనములు ఖోదితముకాబడెను. వాటిలో 1 శ్రీ జగన్నాధస్వామివారి సింహాసనమునందు 2 నిలచక్రమందు గలవు. వీటిలో మొదటిది ఉత్కలభాషయందు నుండుటచే చదువరులకు తెలియుటకు దానియొక్క భావము వ్రాయబడినది.

(సశేషము)

# ఖద్దరు-మిల్లు గుడ్డలు

(కొండి వర్తి పున్నయ్యగారు)

మానవునకు అన్నవస్త్రములు రెండును ప్రాణావసరములు. క్షుద్బాధను వారము దినములైనను సహించగలముగాని, మానభంగమును ఒక్కక్షణమైనను సహింపజాలము. అన్నవస్త్రములు ప్రతిజీవికి తృప్తికరముగ అందవలెనన్న ధరలు చాలా తగ్గవలయును. ఆహారపదార్థములు పుష్కలముగ పండించుటకు రయితు కృషి సల్పుచున్నాడుగాని, ఖద్దరు భారతీయు లందరకు వలయునంత తయారగుటకు వడకవలసినంతమంది నూలు వడకక పోయినందున చప్పక గాకున్నది. రెండవకారణ మేమన ప్రతివ్యక్తియు తన వస్త్రమునకు వలయునంతనూలును తాను గాని తనయింటివారుగాని వడకనిచో గుడ్డ యొక్కధర తగ్గదు. మన్నికయు హెచ్చదు. ఖద్దరుధర తగ్గి, నూటికి డెబ్బది అయిదు మందియైనను కట్టినగాని ఆహారపదార్థముల ధరలు చౌక గాజాలవు. ఆహారపదార్థములకును వస్త్రములకును సన్నిహితసంబంధమున్నది. వస్త్రమునకు పని చేయవలసిన దూదేకులవారు, వడకువారు నేతగాండ్రు గ్రామపంటను దిని ఖద్దరు నుత్పత్తి చేయవలసియున్నది.

అమెరికానుండి హిందూదేశపు మిల్లు యజమానులు ప్రతిమాసము కోటాను కోట్లరూప్యముల విలువ గల దూదిని కొని హిందూదేశపుదూదికి ధర లేకుండ చేయుచున్నారు. దూది పండించు రయితులు ఈదినములందువిధిగా తమపొలములలోని దూదిని తమ యింటికి గుడ్డగనో, పరుపులు గనో మార్చుకొనవలెగాని 1922 సంవత్సరములోవలెనే ఇంటికి కొంచెముకూడ యుంచుకొనకుండ మ 1 కి 20 రూపాయలుకు అమ్ముకొనజాలడు. కాలము, నిర్బంధముగా హిందూదేశరయితులను దూదిని వ్యాపారమునకు గాక యింటియుపయోగమునకు మాత్రము పండించునట్లు చేసినది. చరఖాసంఘమువారు 1923 వ సంవత్సరమునుండియు దీనినే ప్రచారము చేసిరి.

ఖద్దరు ధరలో రూపాయికి ఒక నాలుగుఅణాలు వడుకు కూలిగ యున్నది. ఈ వడుకుట యను కాలక్షేపమునకు ప్రతిఫలము పొందదగినవారు నికృష్టదరిద్రులే గాని సర్వాభరణాలంకృతులై, లక్షలు గల్గిన వారి భార్యలకు హక్కు లేదు. నేడు సన్ననూలు అనగా 20,25 నెంబరునూలు

వడికి కండెలు కాసులు చేయించుకొనుటకు వీలగు కూలీలను ధనవంతులు పుచ్చుకొనుచున్నారు. నిజమైన నిరుపేదలు ధనికుల హస్తములలో చిక్కి తీరికలేక ధనవంతులనే కుబేరులనుగ చేయుచున్నారు. వడికి సంపాదించిన కూలి అన్యాయార్జితము కాదు. వడుకులో చెప్పరాని మోసములు దగాలు చేయుటకున్న వీల్లు అందఱికి తెలిసినవే. కలిగిన వారందరు నూలును తమస్వంతయుపయోగము నకు మాత్రము వడుకుకొని పేదవారికిగాను సం॥ కి 12000 గజముల బారము చరఖాసంఘమునకు త్యాగము చేయవలెనని మహాత్ముడు, తీర్మానించెను. కావున కలిగినవారందరట్లు త్యాగము చేసిన ఖద్దరు ధర సగమునకు సగము వెంటనే తగ్గగలదని ఋజువగుచున్నది.

ఇక నేతగాని విషయము చూతము. నేతగాని కష్టమునకు ప్రతిఫలము ఇవ్వక తప్పదు. కావున ఆహారధర బట్టియు, వీరి కష్టమును అమ్మి ఎక్కువ ఫలితములను పొందు విక్రయదారుల ఆదాయములతో పోల్చిన చాలాతక్కువ యనియె చెప్పవచ్చును. మధ్యవర్తులుగాని మధ్యవర్తులుగా నిలచిన చరఖాసంఘము వారు గాని రూపాయలో వారిఖర్చులపై వేయుచున్న 0-2-8 పైసలుకూడ తగ్గిపోవుటకు వీలుగలదు. ఈ 0-2-8 పైసలు నిరుపేదలై రాట్నపరిశ్రమ చేయు పంచములకు నేతగాండ్రకు దూదేకువారికి పంచిపెట్టవచ్చును. అప్పుడు ఖద్దరుధర తగ్గి పేదలకు అందుబాటై భారతీయులు యంత్రములపైగాని, పరదేశయుత్పత్తిపైగాని ఆధారపడ నవసర ముండదు. భరతవర్షము తనకాయ కష్టముచేతనే తనసంతానమునకు తాను గుడ్డను తయారు చేసికొనగలదు.

మదన్ మోహన మాలవ్యావంటి మితవాదికూడ గుడ్డకొనువారందరు ఖద్దరును, యితరవస్తు సముదాయమును భారతయుత్పత్తినిమాత్రమే కొనవలెనని, ప్రదర్శనములందు యుత్సవములందు నుపయోగించుట భారతీయుని ప్రస్తుతకర్తవ్యమని చాటుచుండ Buy Indian League వారు మిల్లుగుడ్డలకు ప్రదర్శనములందు ప్రథమస్థానము నిచ్చుటయేగాక, కొన్ని భారత యంత్రముల యుత్పత్తిని కాంగ్రెసువారు Certify చేసినారను మిషపెట్టి, అట్టియంత్రములలో నుత్పత్తియైన వస్త్రములను నిరాఘాటముగ అమ్ముచున్నారు.

ఈసంఘము భారతవర్షమున పాశ్చాత్య "Buy British" "ఆంగ్లదేశ యుత్పత్తివస్తువులను కొనుడు" అను సంఘమును అనుకరించుచు 1932 వ సంవత్సరమున స్థాపించబడినది. ఈసంఘమువారు

మిల్లుగుడ్డలయొక్క గొప్పగొప్ప ప్రదర్శనములను ఏర్పాటు చేయుచున్నారు. ఈ ప్రదర్శనములచే పామరులు మోసపోయి, ఖద్దరునుకొనుటకంటె మిల్లుగుడ్డనుకొనుట సరసమనియు, దేశభక్తియనియు, గ్రామముల ఆర్థికసంపత్తిని కాపాడుననియు భ్రాంతిలో పడిపోవుచున్నారు. అందుచే యంత్రములు పెట్టుబడుదారులకై, లాభములను స్వార్థమునకు వినియోగించు ధనికులకు లాభకరమేగాని, నిరుపేదయొక్క తీరిక కాలమున (Leisure Hours) స్వల్ప ఆదాయమును ఇచ్చు రాట్నపరిశ్రమకును ఇద్ద్వారా ఖద్దరునకు అపారమైన నష్టము కలిగించుట మాత్రమేగాక, ధర్మ వినాశనమునకును దారి చూపుచున్నది. ఈసత్యము నెమ్మదిపైన నిర్ధారణ కాగలదు.


# కృషీవలుడు

ఆంధ్రదేశ వ్యవసాయకుల పాలిటి సురభి.

ఇది ప్రతిమాసము 1-వ తేదిని 15-వ తేదిని వెలువడుచుండు పక్ష పత్రిక. వ్యవసాయము, సహకారము, గ్రామోద్ధరణము మొదలగు విషయములను గూర్చి చక్కని వ్యాసములను గలిగియుండును. ప్రపంచవార్తలు, దేశవార్తలు, రాష్ట్రవార్తలు, చిత్తూరుజిల్లా వార్తలు, కర్షక పంచాంగము, చిన్నకథలు, పాటలు, పద్యములు, వ్యవసాయపు సామెతలు, పత్రికాభిప్రాయములు, సమర్థములగు సంపాదకీయములు మొదలగువానితో ముచ్చటలూరు చుండును.

ఆంధ్రదేశమునందన్ని గ్రామముల యందును వ్యాపించియున్నది. తమ తమ పదార్థములను ప్రకటింపఁగోరు వర్తకులకును కంపెనీలవారికిని మంచి అనుకూలమగు సాధనము. ప్రకటన రేటులతి సరసములు.

మేనేజరు
'కృషీవలుడు ఆఫీసు'
6. లాయరు చిన్నతంబి మొదలివీధి,
సావుకారుపేట, మదరాసు.

చందా సంవత్సరమునకు
రు. 2—0—0 లు మాత్రమే

# భారత దారిద్ర్య తరణోపాయము

(ఆచార్య పి. సి. రే గారు)

గోదావరీ పుష్కర సందర్భమున జరిగిన ఆల్ ఇండియనులీగ్ సమావేశమునందు సర్. పి. సి. రే గారొసంగిన యుపన్యాసము నిక్కడ నుదాహరించుచున్నాము.

“ఆంధ్రదేశములో ననేక దేశీయ పరిశ్రమ లంతగా నభ్యుదయము నొందకపోయినను నశ్లే నాశము నొందకుండ నిల్చుకొని వచ్చుట నాకు జాల యానందకరముగా నున్నది. ఆల్ ఇండియను లీగ్ వారీపరిశ్రమలకు జేయూత నిచ్చెదరుగాక! ఈ దంతపు గంధపుచెక్క పనుల సౌందర్యమును గాంచి నేను మోహము నొందితిని. ఆంధ్రదేశము, వెనుకటి డక్కా మజ్లినులను దలపింపజేయు, ఆంధ్రపురంధ్రుల యంగుళీ మృదుస్పర్శచే నిగ్గుదేరు చక్కని ఖద్దరు వస్త్రములకు బేరువడి యున్నది.

మన రాజులు, మహారాజులు, తదితర భాగ్యవంతులును యూరపు ఖండమునకు బోయి యక్కడ విదేశవస్తువులకు బోలెడు ధనమును పాడు చేయుచుండుట చాల విషాదకరము. మన భాగ్యవంతులు ముజఫరుపూరు తివాచీలను బరిత్యజించి, టాటెనుహాముకోర్టు తివాచీలను బరిగ్రహించుచున్నందులకు కర్జను ప్రభువు మందలించిన మాట మీరెల్ల రెఱుంగుదురు. మన విద్యావంతుల యభిరుచులు పతితములై పోయినవి. శ్రీ మహాత్ముడు ప్రారంభించిన మహా జాతీయోద్యమము పుణ్యమా యని మనకు స్వదేశీ యందలి సౌందర్య గాంభీర్యములు కొంచెము స్ఫురణకు వచ్చుచున్నవి. మీరు మీ నివేదికలో జెప్పినట్లుగా, మీ ప్రదర్శనములో ఖద్దరునకు, తదితరములైన రాట్న లక్ష్మి సౌభాగ్యములకును ప్రధానస్థాన మీయబడినది.

నేను ఖద్దరును గూర్చి యొక గ్రంథమును వ్రాయుచున్నాను. అందలి కొన్ని భాగములను జదివి వినిపించెదను. కోల్ బ్రూక్ అను నొక ఆంగ్ల రాజకీయవేత్త పర్మనెంటు సెటిల్మెంటు చేయబడిన క్రొత్తరోజులలో 1878 సంవత్సరమునం దిట్లు చెప్పెను. “నిరుద్యోగమును బాపుటకు గవర్నమెంటువారు గట్టి పదుపాయమును జేసి యుండలేదు. కష్ట సమయములలో బీదరైతులకు సహాయమొనర్చుటకై స్త్రీలకు రాట్నమొక్కటియే యాధారము. దారిద్ర్యమును బాపుటకు పేద లందరకును రాట్నమొక్కటియే తరణోపాయము.” తరువాత నూఱు, నూటపాతిక యేండ్ల క్రిందట బుకనను, హామిల్టనుగార్లు, వ్యవసాయము తరువాత చేనూలు, చేనేత పరిశ్రమలే జాతీయ పరిశ్రమలని వక్కాణించి యుండిరి.” అప్పటిలో నొక్క పాట్నానగరము, జిల్లాయందు మాత్రమే, 3,30,426 గురు నూలు వడుకువా రుండిరి. వారు రోజునకు 3 గంటలు పనిచేయుచు, తలకు ఏడాదికి రు. 7-2-8 లు ఆర్జించుచుండిరి. వీరికి గావలసిన ప్రత్తి వగైరాల ఖరీదు 12,86,372 రూపాయలని లెక్కవేసినచో, వీరికి నికరపు రాబడి 10,81, 005 రూపాయ లగును. అనగా తలకు 3-4-0 లుపడినది. అయితే 1807 సంవత్సరములో సంపాదించిన యొక్కరూపాయి యీ సంవత్సరములో నైదు రూపాయలకు సమానమని జ్ఞాపక ముంచుకొన్నచో వీరి యార్జన నెలకు రు 3-0-0 అగును. (తరువాత రేగారు, చేనూలు నేత పరిశ్రమలు

భారతదేశమున కింత ముఖ్యమైనవియు, వానిని ఈస్టిండియా కంపెనీవారు రాజ్యాధికార ప్రాబల్య వశమున నెట్లు నశింప జేసినదియు, రమేశ దత్తుగారి ఆర్థిక చరిత్ర నుండియు, విల్సనుగారి చరిత్రనుండియు నుదాహరణముల జూపిరి. సన్నరకపు బట్టలకు ఖర్చు లేక పోవుటవలన చేనూలు నేతగాండ్రెల్లరును నిరుద్యోగము పాలైరి.

నే నింగ్లాండులో నెనిమిది సంవత్సరము లుంటిని. యూరపు ఖండమున కైదుమాఱులు వెళ్ళి వచ్చితిని. పాశ్చాత్యభౌతిక విజ్ఞానములో నేను నేర్వగలిగిన దంతయు నేర్చితిని. ఇప్పటికిని నా రసాయనశాలయందు పనిచేయకుండ నాకు మనశ్శాంతి యుండదు. నన్ను చక్కని చుక్క లెందరు చుట్టియున్నను వారిపై గంటె రసాయన శాస్త్రమునందే యెక్కువ ప్రీతి, మోహములుండును. నాకు యంత్రము లన్నచో విశ్వాసము కలదు. నాకు చాల పరిశ్రమలతో సంబంధము కలదు. వాని యన్నిటి పెట్టుబడియు గలసి మొత్తముమీద నొక కోటి రూపాయ లుండును. నిజముగా నప్పుడు. 1912 లో నేను రాటమును గూర్చి విని నప్పుడది మన పూర్వపు అజ్ఞానమునకు చిహ్నమని తలంచితిని. కాని తరువాత వెంటనే నా నివాసస్థానమైన ఖుల్నాజిల్లాయందే పెద్ద కాటకము వచ్చినది. 1922, 1923 సంవత్సరములలో బెంగాలు రాష్ట్రము తటుకు వఱదలు చుట్టుకొన్నవి. ఆ కాటకను, ఆ వఱదలలో నేను జనుల సహాయార్థము పనిచేయుచుంటిని. అప్పుడా కష్టదశలో నున్న జనసమూహములకు రాటమున్నచో రోజున కొక యర్ధణా డబ్బులైనను లభించి, దానివలన అర్ధశేరు బియ్యమైనను వచ్చి కడుపుమంట తగ్గియుండెడిదని నా స్వానుభవము వలన దెలిసికొంటిని.

ఈ సభలో నాసీనలై యున్న తల్లుల వంటి వారే దినాజిపుర పురంధ్రులు రాటము దగ్గర గూర్చుండి పాటలు పాడుచు నూలుదీసి సొంత ఖర్చుల కొఱకు ధన మార్జింతురని డాక్టరు టామిల్టనుగారు వ్రాసియున్నాడు.

నాకీ కాగితముల మిల్లువంటి పెద్ద పరిశ్రమ లన్నచో నిష్టము. కాగితము, గంధక ద్రావకము లవంటి వస్తువులను చేతితో నిర్మింప జాలము. వానిని మిల్లులు యంత్రాలయముల వలననే నిర్మింప వలయును. బెంగాలు కెమికలు అండు ఫార్మసిటికలు వర్క్సులో మే మిటీవల రోజునకు 15, లేక 17 టన్నుల గంధకద్రావకమును తయారు చేయు యంత్రాగారమును నిర్మించితిమి. దానికి 4½ లక్షల రూపాయలు ఖర్చుపెట్టితిమి.

కాని వస్త్రముల విషయము వేఱు. భారతదేశములో ప్రతి రయితు నకు నందుబాటులో నుండగల్గినది రాట మొక్కటియే. బొంబాయి, కలకత్తా, మద్రాసు మున్నగు మహా నగరములలో సామానులను మోసికొని పోవుచుండు మోటారు లారీలను, ఎద్దు బండ్లను, మనుష్యులు త్రోసికొని పోవు బండ్లను గూడ జూచు చుందుము. అనగా నక్కడ, మోటారు, ఎద్దులు, మనుష్యుల కొక్కచోటనే పోటీ జరుగుచుండ జూచుచున్నాము. దీనికి సరియైన వ్యాఖ్యాన మేమన భారత దేశములో దారిద్ర్యము పేరుకొని యుండుటచే పేదలు రోజునకు పావలా డబ్బులు దొరికినను జాల యదృష్ట వంతులమని యనుకొందురు. ఈ ముప్పది రెండుకోట్ల మహాజనములో నెనిమిదవ వంతువారు రోజున కొక్కయర్ధణా సంపాదించినచో నీ నూలు వడుకుటవలన భారతీయులు సంవత్సరమునకు 15 కోట్ల రూపాయలను సంపాదింప గలరు. భారతదేశమునకు 45 కోట్ల రూపాయలను సంపాదించుటకై మనజనాభాలో నెనిమిదవ వంతువారు రాటమునను రోజున కొక్క యర్ధణా పనిచేయ వలసినదని కోరుట పెద్ద దోషమా? ఈ పద్ధతి వలన భారతదేశ దారిద్ర్యము మంచు విడిపోయి

నట్లు పోవును. కాని మనము సోమరుల మైతిమి. రాటముదగ్గర గూర్చుండ గల యోపిక లేదు. నా కెంత పనియున్నను, రోజునకు అరగంటయో, యిరువది నిమిషములో రాటము దగ్గర గూర్చుండ కపోయినచో నది వట్టి దుర్దినముగా భావింతును.

ఇంగ్లాండు, అమెరికాలలో గొప్ప గొప్ప యార్థికవేత్తలెల్లరును గాంధి తత్వమునకు తిరుగు చున్నారు. మహాత్ముని యార్థిక సూత్రములు వారికి వచ్చుచున్నవి. నేను వ్రాయుచున్న గ్రంథములో అధునాతన సభ్యత, కేపిటలిజము, యంత్రోపాసన, నిరుద్యోగములను గూర్చి వ్రాసిన యధ్యాయమునందీ విషయమును గూర్చి సాంగోపాంగముగ జర్చించి యున్నాను. ఇప్పటిలో నేదేశము వారును గూడ ఆర్థిక దోషములకు, ఉత్పత్తి సంహారణము, తజ్జన్యమైన నిరుద్యోగమును దక్క మఱియొక పరిహారమును గనుగొన జాలకున్నారు.

స్టువార్టు చేజు గారు చెప్పినట్లు ఒక ఎలిక్ట్రిక్కు అంపము నలుగురు మనుష్యుల పనిచేయును. ఎలిక్ట్రిక్కు చిత్రగుల్ల పది మంది పనిచేయును. సిగరెట్టు యంత్రము నిమిషమునకు 12 వేల సిగరెట్టులను తయారు చేయును. దానిని నడుపుటకు ముగ్గురు మనుష్యులు మాత్రమే కావలయును. అది 700 మంది చేసిన పని చేయగలదు. స్టాటిస్టు పత్రిక వ్రాసినట్లు ప్రతియంత్రమును నిరుద్యోగమును హెచ్చించినది.

లాంకెషైరు మిల్లులు శాశ్వతముగా ప్రపంచము నేలగల వను వాదమును, అహమ్మదాబాదు, బొంబాయి, జపాను, తుదకు చీనా మిల్లులు గూడ గలసి గాలి కెగుర గొట్టినవి. బొంబాయి నుండి వస్త్రములను గొనుచుండిన జపానువారు నేడు పోటీపడి బొంబాయి మిల్లులకు నిలువ నీడలేకుండ జేయుచున్నారు. అమెరికాలో దుక్కి, కోత, కొట్టుడు మున్నగ వ్యవసాయ మంతయు యంత్రముల ద్వారా చేయుచు, కూలీలకు పనిలేకుండ జేయుచున్నారు. వీనియన్నిటి వలనను లక్షలకొలది జనులు నిరుద్యోగులైరి.

నార్మను ఏంజెలు గారు "ఈ గవర్నమెంటులు నిరుద్యోగమును బాపగలవా" యని వ్రాసిన క్రొత్త గ్రంథములో నాలుగెకరములు దున్నుకొనుచున్న రయితు పన్నెండుగురు పిల్లలును, భార్య, ఇద్దరు రతిసాలును సుఖముగా బ్రతుకుచుండిరని యొక నిదర్శనమును జూపెను. కాని అమెరికాలో వేయి ఎకరముల ఫారములను బెట్టి సాగు చేయుచు రయితులు సుఖము లేకున్నారు. వ్యావసాయిక, పారిశ్రామిక పదార్థముల యుత్పత్తి యధికముగా చేయుచుండుటవలన నేమియు సుఖము చిక్కలేదు. వేల టన్నుల గోధుమలు, వేలటన్నుల ప్రత్తియు నింతకంటెను ధరలు పడిపోకుండుటకై తగల బెట్టబడుచున్నవి. అట్లే భారతదేశమునను గూడ బియ్యపు మిల్లులు పెట్టి, పూర్వము వడ్లు దంచుకొని జీవించు వేలకొలది యనాథలకు కూడు లేకుండ జేసి వైచినారు.

"బై ఇండియా" అనగా నిర్విఘ్నముగ, అవిచ్ఛిన్నముగ, అనంతముగ మన దేశీయ వస్తువులను తయారుచేయుట తప్ప మఱియొక యర్థము లేదు. నా చిన్నతనము నుండియు నాకు స్వదేశీయందు విశ్వాసము కలదు. అప్పటినుండియు దీనికొఱకు పాటుపడుచున్నాను. నా కాలమంతయు స్వదేశీవస్తు నిర్మాణ ప్రచారములయందే గడపితిని. కాని దానితోబాటు నిర్మాణ కార్యక్రమము గూడ జరుగవలయును. భారతదేశములోని మిల్లులన్నియుగూడ 15 లక్షల కర్మకారులకంటె నెక్కువ మందికి పని చూపలేకున్నవి. తక్కిన 31 కోట్ల 80 లక్షల మందిని మన మిల్లు లెట్లు భరింపగలవు? కడుపు కూటికై యల్లాడు నీ జనకోటులందరకును బని గల్పించుటకు రాటమే యాధారము. మన వ్యవసాయదారుల కిది యొక్కటియే యనుబంధ పరిశ్రమ. ఈ సభలోని మహాజను లెల్లరు ఖద్దరును దప్ప మరియే వస్త్రమును కట్టమని ప్రతిజ్ఞ చేయుదురు గాక!

(కృ. ప.)

# అట్టావా సభ - భారత దేశము

(డాక్టరు లంకా సుందరంగారు)

ఈ అటావా సభయొక్క పూర్తిపేరు బ్రిటిషు స్వరాజ్య ఆర్థికసభ. 1923, 1926, 1930 లలో యీసభలు లండనునందు జరిగియుండెను. అప్పటిలో ప్రతిసంవత్సరము యీసభలకుగాను ఒక యింపీరియలు సెక్రేటేరియటు లండనునందు స్థాపింపవలయుననియు, యీ సెక్రేటేరిటునందు ఉద్యోగస్థులను సామ్రాజ్యరాష్ట్రములనుండి ఎన్నికొనవలసిన దనియు ప్రపోజలులు చేయబడినవి. కాని ఇంతవఱకు అమలులోనికి రాలేదు. ఈలోపల ప్రపంచమునందు తీవ్రమగు ఆర్థిక మాంద్యము, వృత్తిక్షామము మున్నగు విప్లవములు తటస్థించినవి. వీటిమూలమున బ్రిటిషువారి వాణిజ్య వ్యాప్తికి వీలు లేక పోవుటయే గాక, ప్రథమమునుండి అనుభవించుచున్న వాణిజ్య పరిణామము సన్నగిలెను. గత సెప్టెంబరు నెలలో యింగ్లండునందు తీవ్రమగు రాజకీయముల సంస్కారము జరిగియుండెనని నేను ఇదివరలో వ్రాసియుంటిని. ఈ రాజకీయ సంస్కారము ఆర్థికసమస్యల ననుసరించుకొనియుండినది. అప్పటిలో బ్రిటిషుదేశముయొక్క ఆర్థిక పరపతి క్షీణించిపోయెను. బ్రిటిషు నాణెప్రమాణమగు పౌండు యితర రాష్ట్రములలో సగమునకు తక్కువగా వ్యవహరింపబడుచుండెను. అనగా రూపాయికి ఏడు అణాలకంటె విలువలేకపోయెను. ఇందుమూలముగా యితరదేశములయొక్క వర్తకులు తమ సరకులను చులుకనగా యింగ్లాండు దేశమునకు ఎగుమతి చేయగల్గిరి. ఇట్లు విరివిగా దిగుమతులు వచ్చుచుండుటచేత బ్రిటిషువారు బొక్కసములో డబ్బువేసిన సమయమున యితరదేశములకు వాణిజ్య ఋణములను ఎక్కువగా ఇవ్వవలసివచ్చిరి. బ్రిటిషువారు "రెక్టిఫైయింగు ది యాడ్వర్సు బాలన్సు" అను సమస్యను బయటకు తీయవలసివచ్చిరి. అనగా, ఎగుమతులకన్న దిగుమతులు ఎక్కువగుచున్నవి. ఇందుమూలమున యితరదేశములకు బ్రిటిషువారి ధనమును విరివిగా ఎగుమతి జేయవలసి వచ్చుననియు, యిందుకు పైగా యేటేట వాణిజ్యమువిూద మిగులుచున్న దేశీయలాభము నిప్పుడు వచ్చుటలేదని తెలిసికొని, యేవిధముననైనను యితరదేశములకు ఎగుమతి చేయవలసివచ్చిన ధనమును తమదేశములోనే యుంచవలసిన ఆవశ్యకతను గ్రహించిరి. అంతర రాష్ట్రీయ వాణిజ్యమునందు బంగారము తప్ప యితరవిధములైన లోహ నాణెములుకాని, నోట్లుకాని చలామణికావు. కాబట్టి, యింగ్లండునుండి బంగారము విరివిగా : మెరికాకును ఫ్రాంసుకును ఎగుమతి అగుచుండెను. భారతదేశమునుండి ఏబదికోట్లవరకు అక్రమముగా బంగారమును తమ దేశములోనికి దిగుమతిజేసుకొని క్లిష్టసమయమునందు తమయొక్క అంతరరాష్ట్రీయ పరువును కాపాడుకొన ప్రయత్నించిరి. ఇప్పటికి నేషనలు ప్రభుత్వము పదవిలోనికివచ్చి ఏడునెలలాయెను. వాణిజ్యపుటప్పులను పరిష్కారము చేయుటకుగాను ప్రయత్నములు అనేకములు జరుగుచున్నవి. తుదకు, ప్రప్రథమమునుండి బ్రిటిషు ఆర్థిక పటుత్వమును చేకూర్చిన స్వేచ్ఛావర్తక విధానమునుకూడ వీరు వదలివైచిరి. ఇందుకు పైగా, యితరదేశములనుండి, తుదకు బ్రిటిషు

సామ్రాజ్యాంతర రాష్ట్రములనుండి కూడ వచ్చుచుండిన దిగుమతులమీద నూటికి పదిపాళ్ళ రేవుసుంకమును విధించియుండిరి. కాని బ్రిటిషు డొమినియనులు, హిందూదేశము బ్రిటిషు వస్తువులకు సుంకములు లేకుండ తీసివైచినయెడల యీ క్రొత్తచట్టము అట్టిదేశములనుండి వచ్చు దిగుమతులమీద ప్రయోగింపబడదు అని హెచ్చరిక జేసిరి.

అప్పటిలో అటావాసభ యీ సంవత్సరము సమావేశమగునట్లుగ బ్రిటిషువారు ఒప్పుకొని కెనడా ప్రభుత్వమువారి ఆహ్వానమును అంగీకరించిరి. నేను ఇదివరలో ముచ్చటించినట్లుగా భారతభూమితప్ప మిగత బ్రిటిషు సామ్రాజ్యమునందలి రాష్ట్రములన్నియు సంపూర్ణమైన ఆర్థిక స్వాతంత్ర్యమును అనుభవించుచుండుటచేత ఈ అటావాసభకు వారి ప్రత్యర్థులు తగురీతిని వారి రాష్ట్రీయ ప్రభుత్వములచే నెన్నుకొనబడిరి. తుదకు దక్షిణాఫ్రికాలో ఒకరాజధాని అయిన రొడెషియాకుగూడ ప్రత్యేక జాతీయ సభ్యత్వము ఈ సభయందు చేకూరినది. కాని మన దేశమునుగురించి యిక్కడ రెండుమూడు అంశములను గ్రహింపవలయును.

ప్రస్తుతములో అఖిలభారత శాసనసభయొక్క అర్థికపుహక్కులు చాలభాగము చితికిపోయినవని నేను క్రిందటి వ్యాసములో సూచించియున్నాను. మన ప్రభుత్వమువారు లండనునందు గల భారతదేశ కార్యదర్శితో సంప్రదించి కొందరు ప్రముఖులను దేశీయ ప్రతినిధులుగా కెనడాకు పంపియుండిరి. వీరిలో కొంతమందిని నేను స్వయముగా ఎరుగుదును. సర్ అతులు ఛాటర్జీ, సర్ డెనిసు బ్రే, సర్ పదంజీ గిన్వాలా మున్నగువారియొక్క సాంగత్యము నాకు లభించియుండెను. వీరు మనదేశముకొరకు అనేకవిధముల పాటుపడియుండినవారు; మేథావంతులు గౌరవమగు జీవనమును గడపుచుండినవారు. అన్నివిధముల వీరు ప్రశంసనీయు లనుటలో ఆశ్చర్యములేదు. కాని వీరు అటావాసభయందు మనదేశమును గురించిన వకాలతునకు అర్హులుకారని నాయొక్క నమ్మకము. ఎందువలననో యీక్రింద సూచించెదను.

మన రాజ్యాంగవిధానము ననుసరించి, ఎవడైనను భారతదేశము నితర దేశములతో వ్యవహరించినపుడు, దేశీయ ప్రతినిధుల అఖిలభారత శాసనసభయొక్క సంప్రదింపుతో నియమింపబడుచుండుట రివాజై యున్నది. నానాజాతి సమితికేమి, అంతర రాష్ట్రీయ కార్మికసభకేమి, తదితర సభలకేమి యీవిధముగా మనదేశముయొక్క వకాలతును ఎవరి కివ్వవలయునో నిశ్చయించుచుండిరి. కాని, అటావా సభయొక్క ప్రత్యర్థుల విషయములో, ప్రభుత్వమువారు శాసనసభ వేసంగిసెలవులలో కూర్చొని యుండినప్పుడు, మన ప్రతినిధులను నియమించి యుండిరి. ఇందుమూలమున, ఎంత అవకతవకమైన సభయైనను, శాసనసభ్యులయొక్క యుద్దేశములకు తావులేకుండపోయెను.

ఇంతేకాదు. బ్రిటిషు ప్రతినిధులను నియమించినపుడు బ్రిటిషు ప్రభుత్వమువారు దేశమునందలి పారిశ్రామిక వాణిజ్య కార్మికసంఘములకు తగినంత వ్యవధి నిచ్చి వారితో సంప్రదించి వారి అనుమతి మీద అటావాసభయందు చర్చనీయాంశముల జాబితాను బ్రిటిషు దేశప్రతినిధులను నియమించియుండిరి. ఇంతేకాక అటావా నగరమందు యీ ప్రతినిధులకు తగు సహాయము చేయుటకుగాను పైనుదహరించిన మూడు కేంద్రసంఘముల ప్రత్యేకప్రతినిధులు "అబ్జరువరులు" గ సభకు వచ్చుచు ప్రతినిధులతో సంప్రదించుటకై వీళ్ళను కల్పించుకొని యుండిరి. కాని భారతదేశమునందన్ననో రెండు మూడు వారముల వ్యవధిలో బయలుదేరవలసి వచ్చునట్లుగా మన ప్రతినిధులను ప్రభుత్వమువారు నియమించిరి. ఈ యంశముల

పట్టికను మన ప్రతినిధులు ఇంగ్లండు జేరిన తరువాత ప్రచురణజేసిరి. అఖిలభారత వాణిజ్యసంఘముల కేంద్రసంఘమువారికి వ్యవధ లేకుండ వారి అభిప్రాయముల నివేదికను సరిగా తయారు జేయకుండ ప్రభుత్వమువారు కార్యక్రమమును నిర్ణయించిరి. ఇంతేగాక యీ కేంద్రసంఘమువారు బ్రిటిషు పారిశ్రామిక వాణిజ్య కార్మిక సంఘములయొక్క "అబ్జరువరుల" వలె తమ ప్రతినిధులను తమ ఖర్చుమీద అటావా నగరమునకు పంపెదమని కోరగా, ప్రభుత్వమువారు నిరాకరించిరి. అన్నివిధముల, అటావాసభ యొక్క భారతదేశీయ సభ్యత్వము అసంతృప్తికరముగా నున్నది. ప్రతి రాజధానియొక్క ముఖ్యపట్టణమునందును వాణిజ్య సభలు తదితర పౌరులసభలు యీ అటావాసభయొక్క భారతదేశీయ సభ్యత్వము అసంతృప్తికరమని, అన్యాయమని ఖండించి, వైస్రాయిగారికిని, యిండియా కార్యదర్శికిని మహజరులను పంపియుండిరి.


కాని, ప్రభుత్వము వారియొక్క కార్యక్రమము అవిచ్ఛిన్నముగా కొనసాగుచుండినది. నాలుగు రోజులక్రిందట, మన ప్రత్యరులు అటావా జేరియుండిరి. ఆర్థిక ప్రసంగములు అప్పుడే జరుగుచున్నవి. బ్రిటిషు ప్రభుత్వమువారి యిష్టానుసారము, మన ప్రత్యర్థులు భారతదేశము తరఫున కొన్ని యొడంబడికలకు వొప్పుకొని తీరెదరు. కెనడా జేరక పూర్వమే మన ప్రతినిధివర్గములో కొందరు యింపీరియలు ప్రిఫరెన్సునకు నొప్పుకొనుచు లండనులో ప్రసంగించినటుల వార్తాపత్రికల వలన తెలియవచ్చినది. మన వర్తక విధానమును విపులముగా చర్చించుచు, యీ అటావా సభయొక్క యంశముల పట్టికను నేను మరొక వ్యాసమునందు ముచ్చటింతును. ఇక్కడమాత్రము స్వాభావికముగా అటావా సభయొక్క కార్యక్రమము ఏవిధముగా అనర్థదాయకమో, భారత భూమికి సంబంధించి నంతవరకు ఎట్లు అక్రమమో విచారింతము.

రెండువారముల క్రిందట, లాసానీ నగరమునందు సమావేశమైన యైరోపా రాష్ట్రియార్థిక సభ కొన్ని షరతుల ప్రకారము, ప్రస్తుతము ప్రపంచమును పీడించుచున్న ఆర్థికవిప్లవమునుగురించి ప్లానులను తయారుజేసియున్నది. త్వరత కాలములో లండను నగరమునందు నానాజాతీయ నాణ్యవిధానపు సభ యొకటి జరుగుచున్నది. ఈ రెండు సభలయొక్క పర్యవసాన మేమన, అంత రాష్ట్రీయ ఆర్థిక వైషమ్యము పనికిరాదు. సుంకముల పరిణామమును తగ్గించివేయవలయును; నష్టపరిహారార్థపు టప్పులను రద్దుజేయవలయును; క్రొత్తరీతిని పారిశ్రామిక వాణిజ్యవిషయములను ఎదుర్కొనుచు, ప్రస్తుతము మానవకోటిని పీడించుచున్న వృత్తిక్షామమును మాన్పవలయును. ఇదే విధముగా అయిరోపాఖండముయొక్క నూతన జీవనముకొరకు యీ లాసానీసభ పాటుపడి, యింగ్లండుయొక్క యొప్పుదలమీద కొన్ని ఒడంబడికలను తయారుజేసెను. ఈ ఒడంబడిక పత్రముమీదనుండిన బ్రిటీషు ప్రభుత్వ ప్రతినిధియొక్క సంతకము తడి ఆరకమునుపే యీ అటావాసభకు ప్రతినిధులను బ్రిటీషువారు పంపియుండిరి. కుప్తముగా యిచ్చటనుంచినయెడల అటావా ప్రయత్నములయొక్క సారాంశ మేమన: ఏవిధముననైతే అయిరోపాఖండ రాష్ట్రములయొక్క ఆర్థిక విప్లవమును తప్పించుటకుగాను లాసానీసభ ఒడంబడికలను తయారుజేసినదో, అదేవిధముగా ప్రతి అంశమునందును బ్రిటీషు సామ్రాజ్య ఆర్థికపటుత్వము కొరకు అటావాసభ ప్రయత్నించును. ఇందు స్వతహాదోష మేమియు లేదు. కాని, ప్రపంచార్థిక పరిణామము ననుసరించి ప్రతి రాష్ట్రము ఇతరదేశములతో వాణిజ్యము చేయుచున్నది. చేసి తీరవలయును. కాబట్టి నానాజాతి సమితి

యొక్క యాజమాన్యముక్రింద నేమి, రెండేసి రాష్ట్రములయొక్క ప్రత్యేక ప్రయత్నముల వలన నేమి ఆర్థిక ఒడంబడికలు జరిగియున్నవి. వీటినే "మోస్టు ఫేవర్డు నేషను క్లాజు"ని యు, "బైలేటరల్ యెకనామికు ట్రీటీసు" నియు ఆంగ్లమున వ్యవహరింతురు. వీటివలన, ముఖ్యముగా మొదట పేర్కొనబడిన షరతు ప్రకారము, ప్రపంచ రాష్ట్రములకు ఒకరి రేవు సుంకపరిణామమునందు మరియొకరి ఆర్థిక సమరసత్వము చేకూరియున్నది. ఇట్టి షరతులకు బ్రిటిషు సామ్రాజ్యము లోనై యున్నది. తుదకు, స్వపరిపాలనము ననుభవించని భారతదేశముకూడ ఇట్టి షరతులను ఒప్పుకొని యున్నది. ఆటావాసభయందు నియమింపబడిన ఒడంబడికలు ఈషరతులకు వ్యతిరిక్తముగా నడువగలవు. ఇందుమూలమున ఇతరరాష్ట్రములతో ఘర్షణ సంభవింపగలదు.

మరియొక విషయము. 1929, 1930 సంవత్సరములలో మనదేశమునకును, తుర్కీ, పోలండు దేశములకు ప్రత్యేక ఆర్థిక ఒడంబడికలు జరిగియున్నవి. వీటి పర్యవసాన మేమన, యీరెండు దేశములనుండి మనదేశములోనికి దిగుమతి కాబడుచున్న వస్తువులమీద, ఇతరదేశములమీద విధింపబడిన రేవు సుంకములకంటె ఎక్కువ రుసుములు విధింప వీలులేదు. ఆటావా సభయొక్క ముఖ్య ఉద్దేశము, నేను మనవి జేసినట్లుగా బ్రిటిషు సామ్రాజ్యమును ఆర్థికముగా కేంద్రీకరించుటయే. ఇందుకొరకు, యింపీరియలు ప్రిఫరెన్సు విధానమును అమలులోనికి తీసుకొని వచ్చుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈవిధానమునకును పైనుదాహరించిన అంతరరాష్ట్రీయ ఒడంబడికలకును పోటీ రాగలదు. ఒకవేళ మనదేశముతరఫున నియమింపబడిన ప్రతినిధులు, యింపీరియలు ప్రిఫరెంసు విధానమును భారతభూమిమీద ప్రయోగించుటకొఱకు ఒప్పుకొనినయెడల పైజెప్పిన ఒడంబడికలు అమలులోనుండుటచేత న్యాయమార్గము, మనదేశమును బంధింపజాలదు. అట్టి సమయమున పోలండు, తుర్కీరాష్ట్రములకును మనదేశమునకును వైషమ్యము లుదయింపగలవు. ఇందుమూలమున ఆటావాసమస్యలు అక్రమము లని చెప్పవచ్చును.

---



మాజిస్ట్రేటు:—మరల నీవు కోర్టుకు వచ్చావే! నీకు సిగ్గు లేదా?

ముద్దాయి:—అయ్యా, గౌరవ మర్యాదలు గల తామందఱు ప్రతిదిన మిచ్చటికి వచ్చుచున్నప్పుడు నాకు మాత్ర మిచ్చటికి వచ్చుటకు సిగ్గెందులకు?

| టెలిగ్రాఫ్ అడ్రస్. | టెలిఫోను నెంబరు. | పోస్టుబాక్సు నెంబరు. |
|---|---|---|
| "ఆనందబోధిని" మదరాసు. | 3065 | 167 |

కార్యాలయము:—లాయడ్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.

# ఆనందబోధిని.

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక.

సంవత్సర చందా 1-రూపాయి మాత్రమే.

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయాప్రాంతములందుండు వారు సం॥ చందా రు 1-4-0 చెల్లించవలయును.

సంవత్సరాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటి సంచికలన్నియుకూడ పంపబడును. అట్లు సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందా ధనమును చందా దారులు మనియార్డరు మూలమున పంపునెడల అనవసరనష్టము లేకుండును. వీ. పీ. మూలమున పత్రిక పంపునెడల నాలుగు అణాలు అదనపు నష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము. విలాసము మార్చు చందాదారులు ముందునెల 25 వ తేదీలోపుగ మాకార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీ లోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననే గాని విడిసంచికలు బడయలేరు.

### వ్యాసకర్తలు

వ్యాసములను పంపువారు పేజీకి ఒక ప్రక్కనే విడి యక్షరముల వ్రాయవలయును. వ్యాసములు క్లుప్తముగ నుండి పది పావుటావులకు మించకూడదు. దూషణ, నిందాపూర్వకమగు వ్యాసములు ప్రకటింపబడవు. కార్యాలయమునకు పంపబడిన వ్యాసములు తిరిగి పంపబడవు గాన వ్యాసకర్తలు వ్యాసముల నంపుముందు నకళ్లనుంచుకొనవలెను. ఇందువచ్చు కథలు వ్యాసములు మున్నగువాటిలోన వచ్చు నామములు అంశములు కేవలము కల్పితమైయుండి యెవ్వరినిగాని యుద్దేశించి వ్రాయబడి యుండవు.

### ప్రకటన చార్జీలు

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ మాస, వార పత్రికలు పదునైదు వత్సరములనుండి సకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందాదారులను గలిగియున్నవి. అట్టులే ప్రతి ఆంధ్రగృహము నలంకరింప జేయవలయునను తలంపుతో యీ పత్రిక చందా బహుస్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్ర మహాజనులూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభమునందగలరు. ఒక నెలకు ప్రకటనలకు ఈ దిగువ రీతి చార్జీ చేయబడును.

1 పేజీకి—రు. 20-0-0 ½ పేజీకి—రు. 12-0-0 ¼ పేజీకి—రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

"ఆనందబోధిని" కార్యాలయము,

పోస్టుబాక్సు నెం 167, మద్రాసు.

## నారాయణ సంజీవి

### తైలము.



ఈ అపూర్వమైన తైలముయొక్క ప్రభావమును విశేషించి వ్రాయనలవిగాదు. వేయేల! యీ తైలమును వారమునకు రెండు స్నానములు వంతున 10 స్నానములుచేయువారికి తిరని పైత్యము, పాండు దినములు జెందిన వాతజ్వరములు, 18 విధములజన్ని, గొంతువరములలో గలుగు వ్యాధులను అస్తివెట్ట, అస్తిజ్వరం, కపాలశూల, కండ్లమంట, తీట, గజ్జి, నవ్వ, పీనసం, ఒంటితలనొప్పి మొదలగు అనేక వ్యాధులను స్వస్థపఱచి దేహమునకు కాంతియున్ను సౌఖ్యమున్ను జ్ఞాపకశక్తియున్ను యిచ్చి కండ్లకు మంచి ప్రకాశము కలుగజేయును.

ఎల్లప్పుడు చదువుటయందే మనసు యుంచు పెద్దలు, చదువరులు, విద్యార్థులు విలేజీ మునసీపులు, కరణములు, జడ్జీలు వుపాధ్యాయులు మొదలగు యావన్మందిన్ని ఈ తైలమును రాచుకొని స్నానముచేసినయెడల వాండ్లకు గలుగు వుష్ణము పైకము, తలచుట్టుట, సోమరితనము, కండ్లమంట ఈ వ్యాధులన్నిటిని ఖండించును.

సీసిధర 15 తులములుగల డబ్బి 1-కి 1-0-0.


## వెంట్రుక లూడిపోయు

### చూర్ణము

ఈ చూర్ణము కొంచెం తీసి నీటిలో కలిపి రంగించి రోమములుండుచోటికి పూసి 5 నిమిషములుంచి దళసరి కాగితముకు లోగాని, కొటియాకుతో గాని ఊడ్చితీసినచో మనుష్య శరీర స్థలమున రోమం సులభముగా నూడిపోవును. పుండులు, మాడిపోవుట మున్నగునవి యుండవు. సీసి 1-కి 0-8-0.

నరసిన వెంట్రుకలను

## నలుపుజేయు తైలము




దీనికంటె యెక్కువ యోగ్య తైలము యీ భూమండలమున లేదు. ప్రస్తుతము అనేకవిధములుగ తయారుచేయబడి విక్రయింపబడుచున్న కప్పుతైలములు వెంట్రుకలను నలుపుజేయక తెల్లవెంట్రుకలవలె యెరుపుగాను, నలుపుగాను, బూడిదరంగుగాను చేసి వికారము కలిగించుచున్నది. మా యొక్క తైలము నరసిన వెంట్రుకలకు పూసిన **5-నిమిష** ములలోగా నల్లని వెంట్రుకలవలెజేయును మిగుల కాంతియునిచ్చును. పైజెప్పిన వికారస్వరూపములు వీటియందుండవు. దీని చరిమినతర్వాత ముఖలక్షణమున్ను కలుగుటవలన వయోధిక్యముగల వారున్ను బాలురవలె కనబడుదురు. ఇదినిజము.

సీసా 1-కి ధర 1-0-0

ఫ్రెంచిదేశపు అందమైన శయ్యాగృహ పటములుగల

## ఫోటో ఆల్బము

స్పెషలుగా ఫ్రాన్సుదేశమందలి చక్కని సుందరి మణులయొక్క ఫొటోలనుండి తయారు చేయబడినది. పడకటింట్లలోను, బంగిళాలలోను, అలంకారముగా నుంచుకోతగిన పటములివియే. వలపు పుట్టించునట్టి నానావిధములగు పటము లిందులో నున్నవి గనుక శృంగారచేష్టల తెగగుల నీపటముల మూలముగా జూచి యానందించవచ్చును. 12 పటములుగల ఒక ఆల్బం వెల 1-12-0.



# అయఃకాంత ద్రావకము

భుజ అయః కాంతసంజీవి-యగు ద్రావకంబుగ
భయంబెంతయును లేక-పానంబు సేయగ
వయోవంతుండై కామ- వాంఛా ప్రసక్తిగ
జయంబొందగ నిక్కంబు సందేహమేలా

ధాతువృద్ధికి సేవింప దగిన **లోహము** ఇనుము. ఇనుముతిన్నవారికి నఱపు, ముసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. దీనిని సేవించుటచే మనుష్యుండిన బలముకన్న విశేష బలము నిచ్చును. ఈ ద్రావకమును కొని సేవించి గుణములను గ్రహింపుడు.

## ద్రావక సేవనముచే గలుగు గుణములు

1. ఉష్ణముచే రాలెడి వెంట్రుకలు పెరుగును, 2. కాలుచేతులు, కండ్లమంటలు పోవును, 8, ముఖమునకు తేజస్సు నిచ్చును, 4. వాతమును ఉష్ణమును పోగొట్టును, 5. కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పులను పోగొట్టును, 6. ఆకలిని జీర్ణశక్తిని కలిగించును, 7. సడలిన నరములు బలిష్ఠముగ జేయును, 8. పచ్చ కామెర్లు, పాండువు, గుల్మము, కాళ్ళుచేతులువాపు, గుండెనొప్పి కలవారు 8-రోజులు సేవించిన చాలును. నెత్తురుపుష్టిలేనివారు 40 రోజులు దీని కొని సేవించిన చాలును. రోగములు పోయి సుఖమును పొందుదురు.

(అర్థమండలం) 20 రోజులకువచ్చు మందు 1-0-0 (ఒకమండలం) 40 రోజులకువచ్చు మందు **1-12-0**

## కృష్ణ సంజీవి




ఈ అమృతధారా వల్ల కుదురునట్టి వ్యాధులు. తలనొప్పులు, పార్శ్వనొప్పులు, బెణుకు, చిరుపులు, గాయములు, వాపులు, దగ్గు, తేలు కాటు వీటి నన్నిటిని కుదుర్చుటకు ఇది దివ్యౌషధము. ఈ మందును నొప్పికలిగియుండుచోట 2 లేక 3 నిముషములు బాగా మర్దనా చేసిన నొప్పులన్నియు పోవును. పసి పిల్లలకు కలుగు శైత్య నొప్పులకు సహా దీని వాడవచ్చును. ఇది ఒక్కొక్క కుటుంబములోను, ప్రతి ప్రయాణస్థులచేతను నుండతీర వలయును

దీని ధర బుడ్డి 1-కి 0-8-0, 12 బుడ్లు 5-0-0.

## “[illegible]” అను మేహ లేహ్యము

మూడు దినములలో నయము చేయును.

వేశ్యలతోడను, రోగులతోడను, అనేక స్త్రీలతోడను, సంసర్గము చేయుటవల్లను, యెల్లప్పుడును కామోపభోగమునందే యిచ్ఛగల వారగుట చేతను, అట్టివారికి అత్యంతముచేత మేహరోగము, సవాయిపుండ్లు, గరిశె గడ్డలు. తెలుపు, పసుపు, పచ్చ మున్నగు నానా విధ రోగములు గలుగుచున్నవి. వాటిలో ముఖ్యముగా ప్రమేహము మూత్రకృచ్ఛ్రము, మూత్రనాళమందు మంటలు, తెలుపు వ్యాధి, బట్టలంటు మున్నగు క్రూరమగు వ్యాధులకు యిది మిక్కిలి అనుకూలమైన మందనుట నిశ్చయము. ఇందు విరేచనము కలుగజేయునట్టి గుణము లేదు. పథ్యములేదు. దీనిని ఉపయోగించు పద్ధతి [illegible] వ్రాయబడును

బుడ్డి 1-8 1-0-0

అనేకులచేత యోగ్యతాపత్రములు పొందిన రిజిష్టర్డు ట్రేడుమార్కుగల


వెంట్రుకలు పెరుగు

# శకుంతలా పరిమళ తైలము



ఈ తైలములోగల రమణీయమగు వాసన చెప్ప నలవి గాదు. తలకు చరిమినవ్యర్తింపన ఇరుగు పొరుగు ఇండ్లకుకూడా వాసన ఘుమాయించును వెంట్రుకలనుచక్కగ పెరుగనిచ్చును మెదడునకు చలవకలుగనిచ్చును. కండ్లకు చల్లదనమునిచ్చును, మెదడు యందుండు రోగములను శుభ్రముగా నివారించి కంటి యందు నీరుకారడం, తలలోనుండు కురుపులు, వెంట్రుకలు పగులుట, మయకం, తలత్రిప్పుట, దేహమునందు తీట, గజ్జి, నవ్వ, చమటకబ్బు, కలబందకంపు, మనోవ్యాకూలం, జ్ఞాపకమరుపు మొదలగునవి పోగొట్టి జ్ఞాపకశక్తి కలుగజేయును. ముఖమునకు తేజస్సునిచ్చును. ప్రస్తుతము కొందరు వుపయోగములేని చమురును, లేనిపోని వర్ణనల వర్ణించి పెట్టలేని పేరుబెట్టి అనేక విధములుగా పత్రికల ముద్రించి ప్రచురించు చున్నారు. అటువంటి డాంభికపుమాటలనునమ్మి మోసపోవలదు. కొందరు మమ్ముల ప్రోత్సాహపరచినందున ఈ చమురు అనేకవనమూలికల రసములతోను మనోహరమగు వాసనద్రవ్యములను చెర్చితయారు చేయించి వేలకొలది సీసాలు విక్రయించి అనేక యోగ్యతాపత్రములను పొందియున్నాము. ఒకసీసాకొని, పరీక్షించిచూచిన నిజము తెలియును. 5 తులములు సీసా 1-కి 0-12-0.

## ఉదరక్రిమి సంహారబిళ్ళలు



ఈ బిళ్ళలో ఒక సంవత్సరపు శిశువులకు అర్ధబిళ్ళయును, ఇతరులకు ఒకటి లేక రెండుబిళ్ళలు చొప్పునను యిచ్చినయెడల కడుపులోనుండుచిరుపురుగులును ఏలికపాములును సునాయాసముగా బయలుపడును.

8-బిళ్ళలు 0-6-0

## కుండలాది తైలము



చెవిలో చీముకారుట చెవిలోఘోష చెవిపోటు పైత్యంయివితీరును డైరక్షన్ నోటీసులో చెప్పినట్లు రెండుపూటలును రెండు మూడుబొట్లు వంతున చెవిలోవిడిచి 2 నిమిషముల పిదప వంచి వేయవలయును.

ఒక డౌన్సు సీసా 1-కి 0-4-0

## నేత్రరోగనివారిణి తైలము



ఈ తైలము ప్రతిదినము వుదయం కన్నులకు వుపయోగించిన యెడల కన్నునొప్పి, పోట్లు, మూతపడుట, ఎరుకమ్ముట, మబ్బుగా నుండుట, కన్నుమంటలు నేత్రవాపులు మొదలయిన వ్యాధులను హరించును. ఈతైలము వుపయోగించుచుండినను నేత్రములకు చెడుపు లేక సులోచనము వేయకనే ఉండవచ్చును. సీసా 1-కి 0-8-0.



## వెండ్రుకలు పెరుగు

## సువాసన చుక్కలు

ఇవి మంచినూనెయందుగాని లేక కొబ్బరికాయనూనె యందుగాని కలిపి ప్రతిదినము కురులకు రాసుకువచ్చినను కురులు మఱ్ఱి వూడలవలె పెరుగును ఇవి చరుముతూవచ్చిన పేనులు, చుండ్రు ఇవి అన్నియు చేరక కురుపులుగాక మెదడునకు బలముకలిగించును.

బుడ్డి 1-కి 12 అణాలు.

## నీలగిరి యూకలిప్ట్సు ఆయిల్



ప్రసిద్ధి జెందిన ఒక అనుభవ వయిద్యునివలన ఈ తైలము కనిపెట్టబడినది. ఇది వాంతిభేది, ప్లేగువ్యాధి, తేలు మొదలైన విషజంతువులకాటు, కత్తి వగైరాలతో నరుకుగాయములు, నరములు, సులుకు, వేడినీళ్లుతగిలి కొదరిన బొబ్బలు, చితికిన బొబ్బలు, ఇంఫ్లూయంజా, మలేరియా, సకలవిధ జ్వరములు, దగ్గు, కక్కు-వాయిదగ్గు, వాయువు, పల్లుపోట్లు, సంధ్లునొప్పి, తలనొప్పి, ఒంటి తలనొప్పి, కన్నుమంటలు మొదలయిన వ్యాధులను ఖండించదగిన ఈ దివ్యౌషధమును ఒకరుకొని ఉపయోగించిన మరొకరున్ను మిమ్ముల పలుమారు నడుగుదురు.

ఒకఅవున్సు బుడ్డి 1-కి 0-4-0, డజను 1-కి [illegible]

## 130 సామానులు అణగిన పెట్టె

దీని వెల రు. 2-12-0



దీని వెల రు. 2-12-0

సామానుల జాపితా:— 18 క్యారట్టు గోల్డుపాలీగల అందమయిన పౌంటన్ పేనా 1, ఇమిటేషన్ రతవుంగరాలు 2, వరటు గుండీలు 12, రవ్వలు పెట్టిన బ్రూచ్ 1, జపాన్ నూతనబొమ్మలు 6, అందమైన ముఖముచూచు అద్దము 1, దంతపు దువ్వెన 1, మడతకత్తి 1, అందమయిన సాదా కత్తి 1, కాంబినేషను నూతన బీగపు వుంగరమున్ను గొలుసున్ను 1, మేలయిన పెన్సిలు 12, పెన్సిలు మూతక్లిప్‌తోటి 1, పెన్ హోల్డరులు 6, మేలయిన నిబ్బులు 12, మనిపర్సు 1, ఇంకిబుడ్డి 1, ఇంకిమాత్రలు 12, సెంటుబుడ్డి 1, ట్రాన్స్‌ఫరు పటములు 82, అందమయినసేఫ్టి పిన్నులు 25,

మొత్తం 180 సామానులుగల పెట్టె 1-కి 2-12-0.

## మిన్సారం అను స్వాంతవుంగరము



ఈ వుంగరమునయందు స్వాంతశక్తి యెప్పటికైనను చెడవు. ఈ వుంగరము వున్నంతవరకు వాటియందుగల శక్తి మారదు. ఇవి బాలబాలికలు, స్త్రీ పురుషులు ఉపయోగించవచ్చును. వుంగరం 1-కి 1-8-0, వుంగరములు 3-కి 3-12-0.

# కాఫ్ కియూర్ అను క్షయహారి



ఈ మందు పుచ్చుకొనిన కఫదగ్గు, ఈదుపు దగ్గు, శ్వాసదగ్గు, క్షయదగ్గు, దగ్గుటవలన కలుగు గొంతు మంట, గొంతు కరకరపు, నిద్రలేకపోవుట, శీతలమైన వస్తువులను భుజించుట వలన కలుగు దగ్గు మొదలగు దగ్గులను ఖండించి కఫమును బయటికి వచ్చునట్లు జేయును. 4 దినములలోనే దీని గుణము తెలియగలదు.

ధర బుడ్డి 1-కి 1-0-0.

# దేవదారి సత్తునూనె



ఈ మహా దేవదారి నూనె అనేక వనమూలికల సరములు, మేలైన దేవదారిసత్తు, ఆవుపాలు మొదలగు యనేక సామానులుచేర్చి తయారుచేయబడినది.

ఈ నూనె వారమునకు రెండు మారులు శిరమున రాసుకొని తలఅంటు స్నానము చేస్తే కన్ను మంటలు, కంటిలో నీరు కారుట, చెవిలో పోటు, తలబారం, మెదడు ఉష్ణము, ఒంటితలనొప్పి, సాతేస్వరం, పైత్యపాండు, పచ్చకామాల, హస్తిజ్వరము, నాలుక ఎండిపోవుట, కాళ్లు చేతులు మంటలు, శరీరము రము తెలుపగుట మొదలగు మేహ రోగములను నివారించును. ఈ నూనె తలకు రాస్తూ వచ్చుటవలన వెంట్రుకలు నల్లగాను నిడుపుగా పెరుగును వెంట్రుకలు కొనబగులుట, రాలుట మొదలగునవ్వి మానును. శరీరము పరిమళముగా నుండును. తలఅంటుస్నానము చేసిన దినమున శీతలమైన వస్తువులు భుజించకూడదు, పగటి నిద్ర, స్త్రీ సంభోగము మొదలగునవి పనికిరావు. ధర ఒక సేరు నూనె డబ్బి 1-కి రూ 1-12-0.

అర, సేరు ,, ,, 1-0-0.

# సర్వమేహ నివారని ద్రావకము

ఈ ప్రసిద్ధి చెందిన ద్రావకము, పూటయము పంచదాల రెండుపూటలు చొప్పున 10 దినములు పుచ్చుకొనిన బహుదినములుగా దేహములో యిమిడియుండు మేహరోగములు, మేహవాయువు, ధనుర్ వాతము, కాళ్లుపట్లు మేహము వల్ల కలుగు రణములు, పగల్లు, గ్రంధి మొదలగు వ్యాధులను కుదుర్చును. కఠినపత్యములేదు, పాలు పెరుగు మొదలగునవన్నియు భుజించవచ్చును, విరేచనము, బలహీనము, ఆయాసము మొదలైనవి కలిగించక సుఖముగా వ్యాధినిఖండించును. ధర సీసా 1-కి 1-8-0.

గమనింపుడు! స్త్రీల పాలిటి వరప్రసాదము!! కొని పరీక్షించుడు!!!

# పుత్రసంతాన సంజీవినూనె



స్త్రీల యొక్క గర్భమున పురుగులుచేరి ఇంద్రియమును నాశపరచుటచేతను పదేపదే భోగేచ్ఛ చేయుటవలనను గర్భకోశమునందు కండ పెరిగి రక్తగడ్డయున్నను, వాయువు, పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టివారు యీ నూనెను ఉదయం సాయంకాలములందు 1 లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు గడిచినచో గర్భకోశమున నుండు అనువిధములగు రోగములను నివర్తించి వెంటనే గర్భము నిలుచునటులు జేయును.

ధర 1-కి 2-0-0

# మన్మథ స్తంభన మాత్రలు



స్నేహితులారా! అనేకులనేక రకములుగా తయారుచేసి అనేక పేర్లు కల్పించి పంపుచుండు మాత్రలను మీరు చవిచూచియే యుందురు. అయితే గుణమును మాత్రము మీరెరిగియుండరనుట నిశ్చయము. మాయొక్క స్తంభనమాత్రలట్టివి కావు. ఈమాత్రలలో నొకటి సాయంకాలము ఆరుగంటలకు నోటవేసుకొని మ్రింగి తర్వాత పాలు తాంబూలము వీటిని పుచ్చుకొన్న పిదప ప్రవర్తించి చూచినచో మహత్తయిన సుఖానందమును పొందగలరు. అనుభవించి చూచినవారికే దీని తత్త్వము తెలియును. ఈ మాత్రలను డైరెక్షనులో చెప్పినమేరకు 10 రోజులు సేవించరేని పురుష సింహమువలె బలము, తామరపుష్పమువంటి ముఖకాంతియు, సౌర్యము, ధైర్యమున్ను కలుగును. పలునబడిన యింద్రియమును గట్టిపరచుటకు దీనివంటిది వేరెందును లేదు. ఉపయోగించు విధము మందుతో కూడా పంపబడును. వెంటనే వ్రాయుడు. డబ్బి 1-కి 2-0-0.



# పురుషులు ఉపయోగించు రబ్బరుసాధనము

ఇదియొక అద్భుతమైన గొట్టము. పురుషులు సంభోగకాలమందు ఉపయోగించుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. స్త్రీలకుండు అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటె వేరేదియు ఉపాయము లేదు. దీనిని అందరునుపయోగించవచ్చును. దీనివలన కీడేమియు గలుగదు.


ధర 1-కి 1-0-0.

# స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము

శాస్త్ర పరిశీలన మొనర్చి గర్భనిరోధమునకిదియే యని తెలుసుకొనబడిన సాధనమిదియొకటియే. మేలైన రబ్బరుతో తయారు చేయబడినది. పట్టుదారముతో కూడ పంపబడును. పై చెప్పిన సాధనము నెట్లు వాడవలయునో ఆవిధానమును తెలుపునట్టి కాగితమును కూడ పంపెదము. పాశ్చాత్యులీగొట్టమునే ఉపయోగించుచున్నారు.

ధర 1-కి 2-8-0.

# కస్తూరి మాత్రలు



శరీరములో ఏయొక్క వ్యాధి కలుగకుండ యుండ కోరువారు, ప్రతిదినము భోజనానంతరము తాంబూలముతో గాని లేక ఉత్తినేగాని, ఈ మాత్రను సేవించుచూ వచ్చినట్లయితే, పడ్లనొప్పులు, అజీర్ణము, పైత్యవాయువు, జలదోషము, మొదలగు వ్యాధులను ఖండించును. జీర్ణశక్తి గలిగించి నోటియందున్న దుర్వాసన, నోటిపుండ్లను పోగొట్టును, గర్భిణీస్త్రీలు ఈమాత్రను సేవించిన ప్రసవకాలమందు కలుగు సీతలం, జన్ని, సైత్యం మొదలగువ్యాధులనుండి తప్పించుకొనవచ్చును.

పిల్లలనుండి పండు ముసలివాండ్రకును కలుగు కఫం, దగ్గు, కొంతులో గురగురపులు, జ్వరం, తలలో బారం, మొదలగు వ్యాధులకు వయస్సుకు తగినట్లు 2 మొదలు 4 మాత్రలు వరకు ఇచ్చిన గుణము కలుగును.


ధర బుడ్డి 1-కి 0-12-0.

# సర్వ తేలు విషసంజీవిని

(రిజష్టర్ ట్రేడ్డుమార్కు)

మందు పడినతోడనే విషము పారిపోవును! ఏడ్పుతో వచ్చువారు నవ్వుతూ పోవలయును!!

ఈమందువల్ల గుణము లేదని ఋజువుచేయువారికి 100 రూపాయలు బహుమతి.




మనదేశములో ఈమందు ప్రతియింటిలోను ముఖ్యముగా యుండితీరవలయును. ఇది ఆంగ్ల, యునాని, ద్రవిడ, ఆంధ్ర వయిద్య నిపుణులవలన మెప్పుదలపొంది యున్నది. యెన్ని దినములు నిలువయుంచినను ఈమందుయొక్క గుణము మారదు. తేలు, నండ్రగబ్బ, జఱ్ఱి, పాము, ఎలుక, ఇంకను యితర విషజంతువుల విషములను రెండు నిముషములలో పరిశుద్ధముగా నివారణ కలుగజేయును,

ప్యాకెట్టు 1-కి 0-8-0.
తపాలా ఖర్చు 0-4-0.

ఒకేసారి 3 ప్యాకెట్లు కొనువారికి
తపాలాఖర్చుతో సహా 1-8-0.

,, 12 ప్యాకెట్లు కొనువారికి
తపాలఖర్చుతో సహా 5-0-0.

వర్తకులకు 100-కి 25 చొప్పున కమిషను యివ్వబడును.

# ఓటో లీల సెంటు




ఈ సెంటు మిక్కిలి వాసనగలది. దీనిని మీ యొక్క చేతిరుమాలులో లేక చొక్కామీద వేయించికొనిన 2 రోజులయినను వాసన మానవు. ఇందులో ఆల్కహాలు, సారాయం మొదలగు నవేమియు కలుపలేదు. ఈ సెంటు బహురమ్యమైన చిన్నపెట్టెలో చిన్న అద్దము మూతితోటి సొగసైన బుడ్డిలో ప్యాకుచేసియుండుట వల్ల క్రిందపడినను విరిగిపోవుటకున్ను వీలుపడదు. ట్రావిలింగు చేయునప్పుడు సదా జేబులోనే వుంచుకొనవచ్చును.

ఒక డ్రాం ధర 1-0-0. అర డ్రాం 0-10-0.

## శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే రచియింపబడిన గ్రంథములు.

| | రూ. | అ. |
|---|---|---|
| "జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృతము" మూడవకూర్పు, 1,276-పుటలును, 48-పటములును గలది. (కాలికోబయిండు) ... ... ... | 4 | 4 |
| "జీవ బ్రహ్మైక్యసార మంజరీద్విపద" 100-పుటలును, 2-పటములునుగలది. ... | 0 | 4 |
| గూఢార్థసంగ్రహసహిత శ్రీ భగవద్గీతాశాస్త్రము ఇది, 672-పుటలును, 8-పటములునుగలది. ... ... ... ... ... | 2 | 4 |
| శరీరదేవాలయ రహస్యార్థ పారిజాతము ... ... ... ... | 0 | 6 |
| శ్రీ కబీరుదాసుచరిత్రము ... ... ... ... ... | 2 | 4 |
| మన్మథశాస్త్రము ... ... ... ... ... | 0 | 12 |

# రతీమన్మధులవలె మీరుకూడ యేల

# సుఖముగ జీవింపరాదు?

## శాస్త్రానుకూలమగు సంసార జీవనము

**యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన ఆవశ్యకత** యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీనకామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్ర స్త్రీలు కామశాస్త్రమును క్షున్నముగ పఠించుచుండెడివారు. అట్లే రాచయువకులుకూడ కామకళ నెరిగియుండెడివారు. అందువలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యాగృహవర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడివారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు. వారీశాస్త్రవ్యాప్తమునకు పాటుపడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుగాని కానవచ్చుటలేదు. నాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమూల రాజస్థానములందో చిక్కువడియున్నది, జనుల అందుబాటులో లేవు,

కాన యిటీవలనే మేముకొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జతచేయవలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువదిమూడు విపులప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారు వారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుపబడియున్నవి. నాయికా నాయకులు వారి వారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి స్త్రీ పురుష వగనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయగలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించుటెట్లు బంధనలయొక్క యవసరము మున్నగువిషయములన్నియు యీ గ్రంథమందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీ పతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొలుకురీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొనితీరవలయును.

గ్రంథము వెల 1 కి రూ. 2. పోస్టుకర్చు అ. 7.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

రెండు గ్రంథములు ఒకేమారు కొనినచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.


## ఆపదనుండి రక్షించునది!

## అందరిని యాదరించునది!!

సుప్రసిద్ధ ద్రవిడ గ్రంధకర్త యగు కాశీరాజగోపాలు నాయనిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 25 పేజీలుగలది. 13 చిత్రపటములతో ... నది. తెల్లని కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండు చేయబడినది.

వెల రు. 1-4-0. ఆనందబోధిని చందాదారులకు రు. 1-0-0.

పోస్టుఖర్చు ప్రత్యేకము.

# మోసవంచన దీపిక.

ముఖ్యముగా గమనించ వలసిన విషయములు.

ధర్మదేవతయు, సత్యదేవతయు తలవిరబోసి నాట్యము చేసిన పుణ్యభూమియగు మన భరతఖండమున, కలిప్రవేశమునుండియు ప్రజలు ప్రకృతికి లోనై సర్వచింతనుండి తప్పి యధర్మ చింతకు వశులై యల్లలాడుచున్నారు, దాని ఫలితముగ దేశమున ఖామాదేవతయు, ప్రజలకు సోమరితనమును తాండవమాడుచున్నది, ఇట్టిస్థితికి దేశము పాల్పడుట వలన, వంచన, అబద్ధము, పంచమహాపాతకములు, కనివిని యెఱుంగని విధములగు మోసములు, దినదినమే క్రొత్త మాదిరిలుగ పరిణమించు వ్యాపారమున మోసము, వ్యవసాయమున మోసము, వేడుకలలోను మోసము, వైద్య మాంత్రికమున వంచన, జ్యోతిషమునను మోసము, హోటళ్ళలోను మోసము, రైలులలోను మోసము, స్త్రీపురుషులలోను మోసము, నీతిసభలలోను మోసము, దేశసేవలోను మోసము, దేవాలయములలోను మోసము తక్కిన స్థలములలో మోసము, ఇటుల ప్రజలు ప్రవేశించు చోటెల్ల మోసములుగనే కనబడుచున్నది. ప్రపంచమంతయు నిటులే మోసమయముగ నుండుటచే, సర్వజనులగువారు నట్టి మోసముల జిక్కి పరితపించుచున్నారు కాన నామోసములకు వశులు కాకుండుట కీగ్రంధములో 121 మోసములు మిక్కిలి సాధనభూతముగ నుండునటుల వ్రాయుచు మోసకార్యములెటుల జరుగుచున్నదనియు దాని యాంతర్య రహస్యములు వీగ్రంథమున వివరముగ వ్రాయబడియున్నది. దీనిని చదువుట వలన వంచకుల మాయాజాలములనుండి తప్పి యున్నిటను జాగ్రతగలిగి యుందురనుట నిశ్చయము. మోసములకు జిక్కి చేతిద్రవ్యమును దొరబోసికొనక సమర్థులై యుండుటకిది మార్గము తప్పక జూపును. ఇదంగాక ద్రవిడభాషలో నప్పటికే మూడు ముద్రణలు అయిపోయి నాలుగవ ముద్రణ జరుగుచున్నవి.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

ఆంధ్రమా చదువు ఆంధ్రసోదరుడా!

# నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొన నిచ్ఛగలదా?

అటులైన నేడే ప్రారంభింపుము.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది, అట్టియవసరమున అందరును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును, చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రమునే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్లభాషను నేర్చుకొనుట కవకాశము కల్పింప బడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై గొప్పలమైయున్న,

# ఆనంద ఆంగ్ల భాషా బోధిని.




వెంటనే తెప్పించి చదువుకొనవలయును, ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషు భాషను నేర్చుకొని యెక్కువ లాభము సంపాదించుచున్నారు. ఈ గ్రంథమందు అక్షరములు, వాటిఉచ్చారణ, పదములు, వాటిధ్వని, వాక్యములు, వాటి రూపము, వాక్యము నెట్లు సునాయాసముగ వ్రాయుట, ప్రయోగించుట మున్నగు విషయములన్నియు ఆంధ్రమునను, వాటి ముందు ఆంగ్లమునను వ్రాయబడి యున్నవి, ఉపాధ్యాయుడు లేకుండ, ఆ కొరతపాఠకునకు లేకుండ చేయగల దిదియొక్కటియె గ్రంథము.

ఈ గ్రంథసహాయమున ఆంగ్లమును చదువుట, వ్రాయను, సంభాషించుట కొలదిమాసములలోన నేఅల వాటుపడవచ్చును. పదివత్సరముల కాలములో నేర్చుకొను ఇంగ్లీషుభాష ఆరుమాసములలో నేర్చుకొనవచ్చును. ఈ ఉత్తమగ్రంథమునందు ఆంగ కథలు 16 నిండు పేజీలచిత్రములును గలవు. 728 పేజీల యీ బ్రహ్మగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి ఆంధ్రుడును చదువవలయును.

పుస్తకము వెల 2 రూపాయిలు. పోస్టేజి 8 అణాలు.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

ఈ పుస్తకము ద్రావిడభాషలో కూడ నున్నది. వెల రు. 2.

అత్యద్భుతములు! అపూర్వములు!! నీతిబోధకములు!!!

# కుటుంబ వినోద కథలు.

దీని వెల] ఈ పుస్తకమునందు అణిగియుండెడి 13 అద్భుతకథల సూచిక. [రూ. 1-8-0

1. పతిభక్తి ధర్మము, 2. ధనము వచ్చినటులే పోవును, తల్లి చేసిన మేలు, 4. పైకము పంక్తియందు కులము పెంట యందు, 5. పాత్రమెఱింగి బిచ్చము పెట్టుము, 6. గోత్రమెఱింగి కన్యకనిమ్ము, 7. ప్రేమగల భార్యయుఁ దెలివిలేని భర్తయు, 8. భర్తకు సన్యసింపజేసిన భార్య, 9. భర్తనుజంపిన భార్య, 10. భార్యనుజంపిన భర్త, 11. నవనాగరికత, బాలాంబ చేసిన బహుమోసము, 13. చిత్తమున గిలంగిన చిత్రాంగి లేక కంట్లోగప్పెడి కామము.

మిత్రులారా! మన దేశమునందు ప్రతికుటుంబమునందును సోదరుల మూలముననో, జ్ఞాతుల మూలముననో, తల్లి దండ్రుల మూలముననో. పుత్రుల మూలముననో, పుత్రికల మూలముననో, అత్తమామల మూలముననో, అల్లుని మూలముననో, కోడలిమూలముననో, అవ్వమూలముననో, తాతమూలముననో, బంధువులమూలముననో, స్నేహితుల మూల ముననో, నౌకరులమూలముననో, మఱి యితరుల మూలముననో, ఎట్టులో ఒకవిధమున మనస్తాపము లేర్పడి కలహములు క్రమక్రమముగా బెరిగి కోర్టులకెక్కుటయు, లేర్పడుటయును, కొట్లుదెబ్బలు, హత్యలు మున్నగు నవమానకరములగు సంభవము లేర్పడుటయు నీకాలమున సర్వసాధారణమైయున్నది. అట్టి ఘోరములగు విపత్తులకు లోనైనకుటుంబము లీ "కుటుంబ వినోదకథలు" అను పుస్తకమునుగొని తమ కుటుంబములోనివారి కిచ్చినచో, వారిందలి నీతిబోధకములగు కథలను బఠించి సన్మార్గములనెఱింగి పైగనిన ఘోరవిపత్తులకు బాల్పడక దమజీవితమును నడపుకొన గలుగుదురనుటకు సందియము లేదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సకలసర్వగుణ అదృష్టదీపిక 1 భాగం | 0-10-0 | మహామంత్రరహస్యము | 2- 8-0 | రామగురుబోధామృతసారతత్వ విచారము | 0-12-0 |
| ,, ,, 2-వ భాగం | 0-14-0 | అగస్త్య పంచపక్షుల శాస్త్రము | 1- 8-0 | | |
| పులిప్పాణి వైద్యరహస్యము | 1- 8-0 | పంచపాండవ అజ్ఞాతవాసము | 1- 8-0 | సత్యహరిశ్చంద్ర | 0-12-0 |
| వ్రణచికిత్స | 0- 8-0 | కాశీరామేశ్వర యాత్రాదర్పణము | 0-12-0 | సరస్వతి కళ్యాణపాటలు | 0- 8-0 |

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

## మిత్రద్రోహము.

ఇదివఱకిట్టి నవల వెలువడలేదు? ఇది అపరాధాన్వేషకనవల? తిన్నయింటికి వాసాలెంచు దుష్టునివలె నొకడు స్నేహితునివఱాలమున బాగుపడి స్నేహితుడు చెల్లుబడిగల వాడుకాగా తనకౌభాగ్యము లభింపకపోయెగదాయని వగచి తాను ఒకతెనుచంపి ఆనేరము నితనిపై మోపుట మొదలగునవి చాలయద్భుతముగను శోకరసపూరితముగా నుండును. సిగరెట్టు మూలమున నిజము బయలుపడుట.

గ్లేజు కాగితం ప్రతి 1-కి 0 8 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు రు. 0-6-0 మాత్రమే.

## లీలా లేక సురేంద్ర నగరమణి.

భారతీయులందఱును రాజభక్తిగలవారనుట కరతలామలకమువంటిది. అట్టి రాజభక్తి యీగ్రంథమున ననేకచోటులఁ గథారూపంబునఁ జూపఁబడియున్నది. "తిన్నయింటి వాసాలెంచుట" యను నార్యోక్తి యీకథలో వచ్చు అంకిరెడ్డి వృత్తాంతమును జక్కగా వివరింపఁ బడియున్నది. తనకు మేలు చేసినవారికిఁ గీడుచేయ దలంపుగొని యంగలార్చుయీయింటికి రెడ్డిపన్నినకుట్రలు చదువఁజదువ నింపై భయావహంబై యుండును. తనకు ముందు వెనఁకలు దెలియని లీలా మదనమంజరులకు యోగిన చేసిన మహోపకారము అంకిరెడ్డితల దన్నినట్లులుండును. "రాజా నాడు వేధించిన దేవుడునిలిచి వేధించునను" నీతినిదెలుపు వృత్తాంతముచదివి యెఱుంగదగినదేగాని నోటజెప్ప సాధ్యంబుగానిది. "బెదరినవానికి లోకమంతయు పిశాచమగు" నన్నట్లు మైత్రీతిగా సహాయముచేయవచ్చిన ధరణీరాజును గ దొంగయని భావించి యవమానకర కార్యంబు లీలాచేయుట కరుణాశోకరసంబుల కాస్పదంబు. సకలసౌభాగ్యంబుల కాస్పదంబైన వైవనంబు చూచుటకై లీలా ధరణీరాజులు, మదనమంజరీ మనమోహనులు అంకిరెడ్డి దర్పకరుఁడు చేసినప్రయత్నములు చదువఁజదువ నానందప్రాయమై యుండును. బాలురకు మాతృపితృభక్తియు, స్త్రీలకు పతియందలి ప్రేమయు పురుషులకు రాజవిశ్వాసమును వర్ధిల్లును.

గ్లేజు కాగితం ప్రతి 1-కి 1 0 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

## యశోధర.

రాజాంతఃపురమునకు వెనుకప్రక్కననుండు తోటలో నొక ముదుసలి యాడుదయు నొకపడుచు నొక పొదరింటఁ గూర్చునియున్నారు. వారుండు చోటికే రాజప్రియురాలు వచ్చుచున్నవారు, ముదుసలిది నిజముగా నాడుదికాదు. ఆడవేషముఁ దాల్చిన యొక్క ముసలిజోస్యుఁడు రాజునకు ప్రియుఁడు, అంతఃపురమునసుండు వారియొద్దనే రాజమర్మంబుల గెలింగి జోస్యము చెప్పుచుండెడివాడు, పలుదినములదొంగ యొకనాటికిఁజిక్కునని నేటికి వీఁడు రాజునొద్దఁజిక్కును. మిగులసారవంతము చదివినగాని యిందలిరుచి తెలియదు. చక్రవర్తికడను నొకసందేశముగొని యశోధరవచ్చుచుండ ధీరభిల్లుండను నొక దొంగ ఆమెనెత్తికొనిపోబడెను. దీనిచదివినవారికెల్ల నన్నియుఁ జక్కగాఁదేటపడును.

గ్లేజు కాగితం ప్రతి 1-కి 0-12-0.

ఆనందబోధిని చందాదారులకు 0-10-0 మాత్రమే.

## శ్రీ నానాజీవ వాదకట్టళై

శ్రీ నానాజీవ వాదకట్టళై అను శ్రీ నానాజీవ వాద ఏర్పాటు గ్రంథము శ్రీ శేషాద్రి శివులచే వ్రాయబడి శ్రీ చిన్మయానంద స్వాములవారిచే ఆంధ్రీకరింపబడి చిన్నసైజున ముద్రింపబడినవి. ఇందు ప్రకృతిస్వరూపము, జీవుల నిరూపణములు, కర్మేంద్రియముల స్వభావములు, తత్వముల త్రయలవిధము మున్నగు విషయములయందు పొందుపరుపబడినవి. చిత్రపటములతో కూడిన ఈగ్రంథమును ఆధ్యాత్మిక చింతనముగల ప్రతియాంధ్రుడును చదువవలయును.

వెల 8 అణాలు.

# మాయా రాక్షసుని జయించిన మనోరమ.

ఇందొక పడతి తనపతిని గానక యతని కట్టి విపత్తు మూడినదోయని యెంచి, పురుష వేషంబుధరించి వెదుక బోవుటయు, నాయా దేశంబుల ప్రజలకుంగల కష్టంబుల నివర్తింపఁజేయుచు, నచటచట వివాహంబులాడుచు నాకన్నెలకుఁ దగుబుద్ధులంజెప్పి వారిని దనకు సహాయులుగా జేసికొనుచు దనమగని నుంచియుండిన రాక్షసునింజంపి తావివాహం బాడిన కన్యలఁ దనమగనికి బెండ్లిచేయుట మొదలగు మనోహరంబులగు కథలతో నిండి చెప్పలకింపయి చదువఁ దెంపయియున్నది. పురుషులే గాక స్త్రీలును దీనింకొని చదివిన భర్తలయెడ తమకుండవలసిన భయభక్తులు వలపులు మొదలగునవి యెఱుంగనగును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# సహోదర ప్రేమ

ఇది దొరతనమువారి వలన పాఠశాలలకు అంగీకరింపబడి యున్నది.

ఈ పై పేరుగల క్రొత్తనవలవంటిదాని పేరు కొన్నదాను జదివినను వినియునుండరు ఇందొకడు తనతమ్ముని యాత్మహత్యనుండి తప్పింప నానేరంబు నన్నయే చేసినటుల నిందమోపుట మిగుల పరితాపకరంబుగను నాశ్చర్య జనకంబుగా నుండును తల్లియది సత్యమనినమ్మి పుత్రుని ద్వేషించుట యాధిక పరితాపము నిచ్చును. తమ్ముడుచేసిన నేరంబును నానుజేసినటుల నొప్పుకొనుట కరుణాభరంబై యుండును. అదియుదియను లెందుకు, ఈకథయందు పితృమాతృభక్తి పుత్రవాత్సల్యము సోదరసౌహార్దము మొదలగు నీతులనుదెలుపుచు రసంబులకాకరమై చదువువారికి వినువారికి నింపును సొంపును గలిగించుచుండును, చదివి యానందించినవారికి నీనవలాంగందలి స్వారస్యము తేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# జగదేకరంభ.

జగదేకరంభయన నీమదియే జగదేకరంభ రంభయన దేహసౌందర్యముచే తెలుగంటివారిని మెప్పించు నది యని యనుకొనకుడు. ఈ పతివ్రతామతల్లి కొకథను జదివిచూడుడు, సౌందర్య మొకటియేగాక కులవిద్యాతారుణ్య సౌజన్య శ్రీబలదాన శౌర్యకరుణా శోభితయై లోకుల నెటుల మెప్పించినదికందురు. అశ్లీల వాక్యంబులచేనిండిన పుస్తకముల మీసోదరీమణులకును భార్యలకిచ్చి యేల మొగము ముడువఁ జేసెదరు? ఇందు నెట్టయాశ్లీల భయములుండదు కథానాయకి పంచముఖ రాక్షసుని మహోపాయము చేసి జంపుట చదువ చాల మనోహరము. మనోరమ కథవలెనే యిందు నాకకథకు నాటగా జెప్ప నుపకరలనేకములగలవు ప్రతికథయందును ఆనందమయ్యాధన చుండును చిగావు నారలకేగాని ఇతరలకు పట్టిడుము పట్టుపడనిదగుటచేత గ్రంథమునుకొని చదివి యానందింపుడు.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# అతల యార్భాటమున కోర్వని కోదండ్రుడి ప్రలాపము

ఈ పుస్తకమును నత్తలగువారలు అర్భాటంబులవాని తమకోడండ్రను కూతుండ్రవలె భావించి వారికి వలయునవి సమకూర్తురను తలంపుతో వెలియిడనుంకించితిమి. దీనియందు అత్తలైనవారలు తమ కోడండ్రను యేరీతిని చేపుకొనితింతురో యాపత్తుద్ధ అన్నయు వెనినుది గోడిండ్ర సంవాదములలో నుగింపబడియున్నది. ఈ పుస్తకము మాత్రము కోరువారు వాటిద్ధరతోటి అరణాబిళ్ళ పంపవలయును. వెల అ. 2.

# ఐరోపాఖండ యుద్ధ చరిత్రము.

గతించిన 8 సం॥ ఐరోపాఖండమున జరిగిన ఘోరయుద్ధమును గుఱించిన చరిత్రమంతయు నొకటి యువదలక ఆరంభము మొదలు ముగియునంత వఱకును గొప్పపుస్తకరూపముగ వ్రాసి యెన్నటికి నుపయోగించునటులఁ బ్రకటించియున్నాము. ఈ మహాసంగ్రామములకు కారణములు, గతించిన 100 యేండ్లనుండి బహువిధంబుల నేర్పడుచుండినవి. ఐరోపియా చరిత్రముల నుండియు, ఐరోపియా పత్త్రికలనుండియు నాకారణంబుల గైకొని విస్తరించి వ్రాసి యుద్ధముచేయు విధాయకంబులను యుద్ధమునందు నడచుకొనదగిన ప్రవర్తనలను వివరించి "ఐరోపాఖండ యుద్ధచరిత్రము" అనుపేర వెలియిడియున్నాము ఐరోపా ఖండమునందలి రాజాంగవిషయంబుల సులభముగ నెఱింగికొనుటకు ఈగ్రంథము పెద్దచరిత్రముగను, ముఖ్యాధారముగను పనికివచ్చునటుల తేటతెనుగున వ్రాయబడియున్నది. యుద్ధమున వాడుకొను ఆయుధములును, వాని నిర్మాణములును అనేక చిత్రపటములచేఁ జక్కగాఁ దెలియునటులఁ జూపబడియున్నది. చిత్రపటములనగా ఫోటోయెత్తి దానినుండి సిద్ధపఱుపఁబడిన ఆఫ్టోన్ పటములు. ఈ యుద్ధచరిత్రమునకనియే మేలైనవిగా దాదాపు 100 పటములు గలవు.

**గ్లేసుకాగితములలో ముద్రించినది 1, 2 భాగములు రూ. 1-0-0. తపాలఖర్చులు వేరు.**

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# సహదేవశాస్త్రము.

వెల 2 అణాలు.

గొడ్లకు చికిత్సచేయు గ్రంథము. పద్యమునకు తాత్పర్యము.

**ఈ** గ్రంథమున ఇదివరకు పద్యములు మాత్రముండునది. అవి తప్పుల తడకలై చదువుటకసాధ్యమై కండ్లకు తెలియని అక్షరములతో ముద్రించి యుండెను. ఆతప్పులుగల పద్యములును చదివి ఒక అర్థమునకు మరొక అర్థము జేయునట్లుండెను. అట్టిలోపములను నివారించి పద్యములను చక్కగ సవరించి వాటికి తగిన అర్థములతో తాత్పర్యము వ్రాయబడియున్నది. వీటిని చదివి పశువులకుగల రోగములను గుర్తెరిగి రోగమునకు తగినట్లు ఔషధముల నివ్వవచ్చును. ఔషధములు తయారుచేయు విధములున్నూ చక్కగా వ్రాయబడియున్నవి.

# హస్త రేఖా శాస్త్రము



విశదముగా తెలియగల 300 చిత్రములతోగూడి స్త్రీ, బాలురు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంథముచేత ఆయుస్సు, వివాహలాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము, సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేకవిషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంక ను. విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గుసాధనంబులన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్పసాహసింతురనుట కెంతయు సందియంబులేదు.

దీని వెల 2-0-0.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అహల్య | 1 | 0 | 0 | శ్రీకృష్ణమిశ్రీయ దశాభుక్తి నిర్ణయము | 1 | 8 | 0 |
| పంచపాండవుల వనవాసము | 0 | 8 | 0 | నవనీతారిష్టము | 0 | 8 | 0 |
| దాంపత్య రహస్యములు | 1 | 0 | 0 | సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి | | | |
| శ్రీరామ అశ్వమేధయాగము | | | | 2-వ భాగము | 2 | 0 | 0 |
| కాలికోబయిండు | 2 | 8 | 0 | సుజ్ఞానరత్నావళి | 0 | 8 | 0 |

| | |
|---|---|
| జ్ఞానప్రదీపిక అను మలయాళప్రశ్నలు. | 1-8-0 |
| ,, గ్లేసు కాలికో | 2-0-0 |
| పడకటింటి రహస్యాలు | 1-0-0 |
| ,, గ్లేసు. | 1-8-0 |
| ,, లండన్ రాయల్ ఎడిషన్ | 2-0-0 |
| సమ్మోహనశాస్త్రము అందు అదృష్టరాజము (ప్రాక్టికల్ మెస్మరిసమ్ అండు హిప్నాటిసమ్) గ్లేసు | 1-8-0 |
| ఇందుకు అభ్యాసనాచక్రము | 0-4-0 |
| శ్రీ సీతారామాంజనేయ సంవాదము | |
| టీకాతాత్పర్య విశేషార్థ సహితము | 3-3-9 |
| ,, కాలికో | 3-0-0 |
| ,, గ్లేసు కాలికో | 8-8-0 |
| రసయోగ రత్నాకరము, తాత్పర్య సహితం | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| ,, గ్లేసు కాలికోబయింండు | 1-4-0 |
| వైద్యవిధానము గ్లేసు | 0-8-0 |
| ,, కాలికో బైండు | 0-12-0 |
| షర్బతు పాక రత్నావళి గ్లేసు | 0-6-0 |
| సుశ్రుత శారీరస్థానము పటములతో చిన్న సైజు గ్లేసు కాలికోబయిండు | 2-8-0 |
| నాడీ నిదానము | 0-3-0 |
| అనుపమానమంజరి గ్లేసు | 0-8-0 |
| సర్పశాస్త్రము గ్లేసు | 0-8-0 |
| బృహజ్జాతకము క్రొత్త కూర్పు | 1-8-0 |
| ,, గ్లేసు చక్కని కాలికో బయిండు | 2-0-0 |
| సుశీల మైనావతి అను పతివ్రతా శిరోమణి యొక్క కథ. | 0-8-0 |
| శ్రీబాలవైద్యసుధాబ్ధి | 2-8-0 |
| పుట్టుమచ్చలఫలము | 0-2-0 |
| శాలగుణాదర్శనము అను శ్రీతిరుపతి వేంకటేశ్వర శతకము | 0-2-0 |
| కన్యకాంబా తారావళి ఇందు భక్తిరసమైన పద్యములు గలవు. | 0-2-0 |
| ఆంగ్లేయ ఔషధయోగములు | 0-12-0 |
| మనోవశ్యతత్త్వశాస్త్రము (హిప్నాటిసమ్) | 0-5-0 |
| శివస్తోత్రామృతము | 0-4-0 |
| వికటకథా నీతి ప్రహసనము | 0-6-0 |

| | |
|---|---|
| కపట వేశ్యానాటకము-యక్షగానము | 0-10-0 |
| బాణాసుర యుద్ధము, పదము | 0-12-0 |
| జగత్ప్రసిద్ధమగు కల్కిపురాణము | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| అష్టోత్తరశత సహస్రనామకదంబము | 1-0-0 |
| తెనాలి రామలింగని వినోద కథలు | 0-4-0 |
| నేనేదొంగను 170 పేజీలు గ్లేసు | 0-8-0 |
| శమంతసేన | 0-4-0 |
| మరకతవల్లి, నవల చిన్నసైజు గ్లేసు | 0-10-0 |
| ,, కాలికోబయిండు | 0-14-0 |
| స్త్రీపురుష ప్రేమ రహస్యములు | 1-0-0 |
| భజనకీర్తనలు | 0-6-0 |
| గ్రహస్థాశ్రమ రహస్యములు | 1-8-0 |
| నాగడి కూతురు | 0-2-0 |
| రామాబాయి (బొంబాయిలో జరిగినకథ) | 0-6-0 |
| బట్టి విక్రమాదిత్యుని కథ | 2-0-0 |
| శ్రీభక్త విజయము | 0-8-0 |
| వినోద కథా కల్పవల్లి గ్లేసు కాలికో | 4-0-0 |
| సకల సర్వగుణ అదృష్ట దీపిక | 0-8-0 |
| పెద్దచ్చు వేమన పద్యములు | 2-0-0 |
| ,, గ్లేసు | 2-8-0 |
| సిద్ధమూలికా రహస్యము | 1-0-0 |
| నాబండ బ్రతుకు | 0-2-0 |
| మజిలీ కథలు | 1-0-0 |
| మొగముండ | 0-2-0 |
| హస్తశాస్త్రము 800 చిత్రములతో | 2-0-0 |
| పులిప్పాణి వయిద్య రహస్యము | 1-8-0 |
| శుష్కవేదాంతతమో భాస్కరము | 1-4-0 |
| మరణవేదన | 0-8-0 |
| మంత్రసాని శాస్త్రము | 1-0-0 |
| జన్మశాసనము సంతాన నిరోధము | 2-0-0 |
| చోర శోధకుడు (నవల) | 1-4-0 |
| సువర్ణకేసరి కృష్ణ సేన (నవల) | 1-0-0 |
| ప్రియ దర్శిని (నవల) | 1-4-0 |
| రత్నాబాయి ,, | 0-8-0 |
| కలియుగ దర్పణము (నాటకము) | 1-0-0 |
| మనోరమా విజయము ,, | 1-0-0 |
| ఆంధ్రవిజయము ,, | 1-0-0 |

# ఆనందబోధిని

# ప్రథమ సంపుటము.

500 పేజీల కథలు, వ్యాసములు, పద్యములు, చిత్రములు,
హాస్యము గల సంపుటము.

కాలికో బైండు చేసినది గృహములకు గ్రంథాలయములకు అలంకారము.

ప్రతి 1-కి రూ. 1-8-0 మాత్రమే.

కొలది కాపీలుమాత్రమే కలవు. (అంచెకూలి ప్రత్యేకము)

మేనేజర్:
ఆనందబోధిని కార్యాలయము,
పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

---

# ఏజంట్లు కావలెను.

మంచిలాభము తక్షణమే వ్రాయుడు.

మా ఆనందబోధిని పత్రిక తరపున పనిచేయుటకు యీ దిగువ నగరములందు చురుకుగ పనిచేయగల యేజంట్లు కావలయును. ఏజంట్లుగా పనిచేయువారికి మంచి లాభముకలదు.

ఏజంట్లు కావలసిన స్థలములు.

| | |
|---|---|
| నెల్లూరు | కాకినాడ |
| గుంటూరు | అనకాపల్లి |
| తెనాలి | విశాఖపట్నము |
| బెజవాడ | రంగూన్ |
| రాజమహేంద్రవరము | విజయనగరము |
| అమలాపురము | బరహంపురము |

వివరములకు వ్రాయుడు.

మేనేజర్:
ఆనందబోధిని కార్యాలయము,
పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

## అనుకొనినంతనే అరవసోదరులకు
## అన్నామలై విశ్వవిద్యాలయము అమరినది.

కొన్నియేండ్లు తల్లక్రిందులు తపస్సుచేసిననేగాని

## ఆంధ్రులకు విశ్వకళాపరిషత్తు దొరుకలేదు.

---

అటులనే అరవదేశములో

వ్యవసాయసౌకర్యములు

ప్రాథమిక పాఠశాలలు

వ్యాపారములు

యెక్కువగనున్నవి.

---

ఈ భేదమునకు కారణము?

## అరవసోదరులకు పత్రికాదరణ మెక్కువ
## పత్రికలు యెక్కువ
## పత్రికాప్రచార మెక్కువ

పత్రిక బయలుదేరినదనగనే వేలకొలది చందాదారులు

---

## మీకేల యీ యుదాసీనత?

# ఆనందబోధిని.

ఆనందబోధినికి 2-వ వత్సరము ముగియనున్నది. 3-వ వత్సరమున వేలకొలదిగ చందాదారులు కండు. సం॥ చందా 1 రూపాయి మాత్రమే.

## పోస్టుబాక్సు నెం. 167, మదరాసు.

PRINTED & PUBLISHED BY N. MUNISAWMI MUDALIAR,
AT THE "ANANDA BODHINI" POWER PRESS,
No. 6, LAWYER CHINNATHAMBI MUDALI STREET, SOWCARPET, MADRAS.